ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
27-10-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 269 పేజీలు: 10+4 వెల: 8.00

మహారాష్ట్రలో పోటీకి 'ఆప్' దూరం

చట్టబద్ధతలేని భారతీయులను వెనక్కి పంపిన అమెరికా

5లో

## పెరిగిన ఉల్లి దిగుబడి



### గతేడాదికంటే మరింత అధికం

### సాంకేతిక సమస్యను త్వరగా పరిష్కరించాలి

### మార్కెటింగ్ అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష

**సచివాలయం. అక్టోబరు 26. ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలలో క్రయవిక్రయాలు జరుగు ఈ నామ్ నందు గత వారం రోజులుగా సాంకేతిక సమస్య కారణంగా టెండరు జరుపుటకు ఇబ్బంది పరిస్థితుల దృష్ట్యా మార్కెటింగ్ శాఖ ఉన్నతాధి కారులతో రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు సమీక్షించి టెండరు విధానములో నెలకొన్న సాంకేతికసమస్యను పరిష్క రించి రైతులకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కర్నూలు జిల్లాలో ఉల్లి గడ్డల పంట గత సంవత్సరం కంటే అధిక ఎకరాల్లో సాగు చేసి ఉన్నారని, ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడంతో పంట దిగుబడి కూడా అధికంగా ఉందన్నారు. గత పది రోజులనుండి వర్షవిరామ పరిస్థితుల ప్రభావం వల్ల ఉల్లి పంటను ఎకకాలంలో పంట దిగుబడు లను కర్నూలు మార్కెట్ మార్డుకు అమ్ముకోటానికి అధిక సంఖ్యలో పంటను తీసుకు వచ్చారు. అయితే సాంకేతికసమస్య తలెత్త >>2

# టిడిపి ఓ రాజకీయ వర్సిటీ

### రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదును ప్రారంభించిన సిఎం చంద్రబాబు

### రూ. లక్ష చెల్లిస్తే పార్టీలో శాశ్వత సభ్యత్వం

### సభ్యులకు బీమా 2 నుంచి 5 లక్షలకు పెంపు

### కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాలు



శనివారం టిడిపి సభ్యత్వ నమోదు చేసుకున్న చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ రాజకీయ విశ్వవిద్యాలయం వంటిదని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి నివాళులర్పించి తన సభ్యత్వాన్ని సిఎం చంద్రబాబు పునరుద్ధరించుకున్నారు. రూ.లక్షకట్టిన వారికి శాశ్వత సభ్యత్వం అందించనున్నారు. రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి గతంలో రూ.రెండు లక్షలుగా ఉన్న ప్రమాద బీమాను రూ.5లక్షలకు పెంచారు. సభ్యత్వ కార్డు కలిగిన వ్యక్తి చనిపోయిన రోజే అంత్య క్రియలకు రూ.10వేలు అందించనున్నారు. కార్యకర్తల కుటుంబాలకు విద్య,వైద్యం,ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తోంది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ అనేక మంది నాయకులను రూపొందించిన తెలుగుదేశం పార్టీ అన్నారు. తెలుగు రాజకీయ నాయకుల మూలాలు తెలుగుదేశం పార్టీలోనే ఉన్నాయన్నారు. రాజకీయ కార్యకర్తల కోసం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామ న్నారు. కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దేందుకు అనునిత్యం పరి చేస్తున్నామన్నారు. వారి సంక్షేమం కోసం ముందుకువెళ్తామన్నారు. రాజకీయ కక్షలకు బలైన సంఘటనలు చాలా చూసా >>2

### వివిధ గ్రామ పంచాయతీలు, పట్టణాల్లో

# వీధి దీపాలకు రూ. 150 కోట్లు

### సమర్థ ఇంధన వినియోగంపై సిఎం చంద్రబాబు సమీక్ష

### 55వేల అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ స్టౌల వినియోగానికి నిర్ణయం



శనివారం ఎనర్జీ ఎఫిషియన్సీ కార్యక్రమాలపై సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎనర్జీ ఎఫిషియన్సీ కార్యక్రమాలపై ఆ సంస్థ ప్రతినిధులు, అధికారులతో సిఎం చంద్ర బాబు నాయుడు సచివాలయంలో సమీక్ష చేశారు. రాష్ట్రంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో వీధి దీపాల నిర్వహణకు రూ.100 కోట్లు పట్టణ ప్రాంతాలకు రూ.50 కోట్ల ను విడుదల చేయాలని సిఎం ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. ఇంధన వాడకాన్ని తగ్గించేందుకు నూరు శాతం ఎల్ఇడి దీపాలను వినియోగించేలా చర్యలు తీసుకో వాలని అన్నారు. గత ప్రభుత్వం గ్రామ పంచాయ తీలను పూర్తిగా నిర్వీర్యం చేయడంతో పాటు వీధి దీపాలు నిర్వహణకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించలేదన్నారు. సాంకేతికతను వినియోగించి వీధి దీపాల నిర్వహణను మానిటరింగ్ చేసి విద్యుత్ ఆదాకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్ఇడీ దీపాలు వినియోగించడం ద్వారా విద్యుత్ మిగులను 30 నుండి 60 శాతం వరకూ పెంచ వచ్చని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. గత తెలుగు దేశం హయాంలో చేపట్టిన బెస్ట్ పాలసీ లను మళ్లీ అమల్లోకి తెచ్చి ఇంధన సామర్థ్యంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో ఉంచాలన్నారు. రాష్ట్రంలోని 55వేల అంగన్వాడి కేంద్రాల్లో వంట గ్యాస్ వినియోగాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ ఇండక్షన్ స్టౌలు వినియోగించాలని అందుకోసం ఎనర్జీ ఎఫిసియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచిం చారు. వీధి దీపాల నిర్వహణతో పాటు సమర్థ విద్యుత్ వినియోగానికి సంబంధించి నివేదిక ఇచ్చేందుకు ఆర్థికశాఖ, ఇంధన శాఖతో పాటు ఇఇఎస్ఎల్ ప్రతినిధులతో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంతకు ముందు ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ సిఇఒ విశాల్ కపూర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎనర్జీ ఎఫిషియెన్సీ అంశాలకు సంబంధించి వివిధ అంశాలను సిఎంకు వివరిం చారు. ఇఇఎస్ఎల్‌తో ప్రభుత్వం అవగాహనా ఒప్పందం రాష్ట్రంలో 1.5 లక్షల గృహాలకు ఎనర్జీ ఎఫిషియెంట్ ఉపకరణాలతో విద్యుత్ అందించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం ఇఇఎస్ఎల్ సంస్థతో అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ >>2

# 'చెత్త సమస్య'కు త్వరలో పరిష్కారం

### పన్నువేసి చెత్త తొలగించని గత ప్రభుత్వం: సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అతిపెద్ద సమస్యగా ఉన్న చెత్త తొలగింపు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చెయ్యాలని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేసి చెత్త తొలగించని కారణంగా 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త మిగిలిందని దీన్ని వచ్చే జూన్ నాటికి పూర్తిగా తొలగించాలని సిఎం ఆదేశించారు. వేస్ట్ టు ఎనర్జీ చెత్తనుంచి సంపద కేంద్రాలను పూర్తిస్థాయిలో అందు బాటులోకి తెచ్చి చెత్త సమస్యకు పరిష్కారం చూపాలని సిఎం అధికారులను ఆదేశించారు. సాలిడ్ వేస్ట్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రక్రియ పక్కాగా జరగాలని ఆ మార్పు రాష్ట్రంలో ప్రతి చోటా కనిపించాలని సిఎం అధికారులను ఆదేశించారు. వచ్చే గాంధీ జయంతి నాటికి సాలిడ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ గాడిలో పడాలని ఆదేశించారు. రాష్ట్రంలో టిడిఆర్ బాండ్లలో జరిగిన అక్రమాలపై సమగ్ర సమాచారం సేకరించాలని ఆదేశించారు. ఇప్పటికే వెలుగు చూసిన ఘటనపై మరింత సమాచారం సేకరించడంతో పాటు ఇతర కార్పొరేషన్‌లలో జరిగిన అక్రమాలను సైతం బయటకు తీయాలని ఆదేశించారు. అర్బన్ లోకల్ బాడీలలో మొత్తం 50 లక్షల గృహాలు ఉండగా ఇప్పటి వరకు 30 లక్షల ఇళ్లకు నీటి కుళాయి సౌకర్యం ఉందని మరో 7.5 లక్షల ఇళ్లకు అమృత్ పథకం కింద కుళాయి ద్వారా నీరు ఇచ్చేందుకు పనులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. అయితే అమృత్ పథకం ద్వారా మరో 7.5 >>2

### 'అనంత' జిల్లాలో ఘోర ప్రమాదం

# కారును ఢీకొన్న లారీ

### అక్కడికక్కడే మరణించిన ఆరుగురు



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన వాహనాలు

### మృతులంతా అనంతపురం ఇస్కాన్ టెంపుల్ పూజారులు

### శింగనమల మండలంలో దుర్ఘటన

**శింగనమల, అక్టోబరు 26 ప్రభాతవార్త :** అనంతపురం జిల్లా శింగనమల మండల పరిధిలోని నాయినపల్లి క్రాసింగ్ సమీపంలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అనంతపురం నుంచి తాడిపత్రికి వెళ్తున్న లారీ, తాడిపత్రి నుంచి అనంతపురంకు వస్తున్న కారును ఢీ కొన్న సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే సిఐ కౌలుట్లయ్య, ఎస్ఐ శరత్ చంద్ర ప్రమాద స్థలానికి చేరుకుని ప్రజల సహకారంతో కారులో ఇరుక్కున్న మృతదేహాలను బయటికితీశారు. అయితే కారు డ్రైవర్ బలంగా ఇరుక్కుపో వడంతో ఆయనను తీయడానికి ప్రజలకు సాధ్యం కాకపోవడంతో పోలీసులు జేసిబి సహాయంతో బయటకు తీశారు. అనంతరం మృతదేహాలను పరిశీలించి వారందరూ జిల్లా కేంద్రంలోని ఇస్కాన్ టెంపుల్‌కు చెందిన వారిగా గుర్తించారు. తాడిపత్రిలో ఇస్కాన్‌నగర్‌కు సంకీర్తనకు వెళ్లి తిరిగి అనంతపురం వస్తుండగా ఈ రోడ్డు ప్రమాదంకు గురైనట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారు సంతోష్, షణ్ముక్, వెంకన్న, శ్రీరామ్, ప్రసన్న, వెంకిలు ఉన్నారు. రోడ్డు ప్రమాద సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటన స్థలానికి ఎఎస్‌పి రమణమూర్తి, రూరల్ డిఎస్పీ వెంకటేషులు విచ్చేసి పరిశీలించారు. అనంతరం వారి మృతదేహాలను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గత రెండు రోజుల క్రితం అదే ప్రాంతంలో సోదనపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటనను మరువకనే ఈ సంఘటన జరగడంతో ప్రజలందరూ ఆరు లైన్ల విస్తీర్ణ పనుల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని చేయాలని పేర్కొంటున్నారు.



## 'సరస్వతి పవర్' భూములపై సర్వే

### డి.సిఎం పవన్ ఆదేశం

### జగన్-షర్మిల ఆస్తుల వివాదంతో తెరపైకి వచ్చిన సరస్వతి పవర్

**విజయవాడ అక్టోబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ - షర్మిల ఆస్తుల పంపకం వ్యవహారంలో సరస్వతి పవర్ సంస్థ పేరు తెరపైకి వచ్చింది. పల్నాడు జిల్లా దాచేపల్లి వద్ద ఈ సంస్థకు చెందిన 1515 ఎకరాల భూముల్లో అటవీ భూములు కూడా ఉన్నాయని కథనాలు వచ్చాయి. దీనిపై రాష్ట్ర డిప్యూటీ సిఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పందించి, సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో ఎంతమేర అటవీ భూములు ఉన్నాయో పూర్తి వివరాలు ఇవ్వాలని అధికారు లను ఆదేశించారు. పవన్ అదేశాల నేపథ్యంలో, నేడు అధికార యంత్రాంగం రంగంలోకి దిగింది. పల్నాడు జిల్లా దాచేపల్లి మాచవరం మండలాల్లోని సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో అధికారులు సర్వే చేపట్టారు. దాచేపల్లి డీఆర్వో ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బంది ఈ సర్వేలో పాల్గొన్నారు. సర్వే అనంతరం అటవీశాక అధికారులు సమగ్ర నివేదిక రూపొందించి మంత్రి పవన్ కల్యాణ్‌కు సమర్పించనున్నారు.

### శ్రీవారి దర్శనంలో

# కొత్త సంస్కరణలు!

### సర్వదర్శన టైమ్‌స్లాట్‌తోనే

### సామాన్యభక్తులకు త్వరిత దర్శనం

### ఆ దిశగా టిటిడి అడుగులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటే శ్వరస్వామి క్షణకాలదర్శనానికి దేశం నలుమూలలనుండి తరలివస్తున్న సామాన్య భక్తులకు మరింత త్వరితగతిన స్వామివారి దర్శనం చేయించాలనే దిశగా టిటిడి అధికారులు కార్యాచరణ రూపొందిం చేందుకు ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే రోజువారీగా జారీచే స్తున్న సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లను కూడా కొంతమేరకు పెంచి సామాన్యభక్తులు సమ యానికి తిరుమలకు చేరుకుంటే సకాలంలో దేవుని దర్శనం చేసుకునేలా చూడను న్నారు. ఇందుకు అనుగుణంగా టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఎప్పటికప్పుడు తిరుమలలోని క్యూకాంప్లెక్స్‌ల క్యూలైన్లు, ఆలయం వెలుపల క్యూలైన్లను తనిఖీ చేయడం, భక్తులకు సౌకర్యాలపై ఆరా తీయడం చేస్తున్నారు. నిరం తరం పర్యవేక్షణద్వారానే భక్తులకు మెరుగైన సేవలందించగలమనే ఉద్దేశ్యంతో అధికారులు పనితీరు సాగిస్తున్నారు. ఇప్పటికే తిరుమలేశుని భక్తులకు సంతృప్తికరంగా, సకాలంలో స్వామివారి దర్శనం చేయించాలనేది శ్రీవారి పట్ల అత్యంత భక్తివిశ్వాసాలున్న సిఎం చంద్రబాబునాయుడి ఆలోచన. తిరుమల పవిత్రతను కాపాడుతూ భక్తులు గోవింద నామస్మరణ తప్ప మరె లాంటి నామాన్ని ఉచ్చరించరాదనే ఆదేశాలు ఇచ్చారు. టిటిడి అధికారులు కూడా అందుకనుగుణంగానే పనితీరు సాగిస్తున్నారు. ఇప్పటికే రోజువారీగా 80వేలమందికి పైగా భక్తులకు స్వామివారి దర్శనం చేయిస్తున్నారు. గత వారంరోజులు తిరుమలకు చేరుకుని ఏడుకొండల వెంకన్నను దర్శించుకున్న భక్తుల సంఖ్యను గమనిస్తే శనివారం సాయంత్రం వరకు 49వేలమంది భక్తులకు మహాలఘులో స్వామిరి దర్శనం చేయించారు. శుక్రవారం 25వతేదీ 56,510మంది భక్తులు, గురువారం 24న 61,004మంది, బుధ వారం 23న 64,447మంది, 22న మంగళవారం 64,359మంది, 21న సోమవారం 64, 894 మంది, 20న ఆదివారం 73,926 >>2



### ఎపిడిపిఎంఎస్ పోర్టలు సేవలు

## వచ్చే 4 నుంచి నిలిపివేత

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో భవన నిర్మాణాలు, లేఅవుట్లు ఆన్‌లైన్ అనుమతుల పోర్టల్ (ఎపిడిపిఎంఎస్)లో సాంకేతికపరంగా మార్పులు చోటు చేసుకుం టున్నాయి.

దీంతో సర్వర్, డేటా బదిలీ భాగంగా కొన్ని రోజుల పాటు పోర్టల్ సేవలు నిలిచి పోనున్నాయి. వచ్చే నెల 4వరకు ఎపిడిపిఎంఎస్ పోర్టల్ సేవలు అందుబాటులో ఉండవని పట్టణ ప్రణాళిక విభాగం డైరెక్టర్ వెల్లడించారు. ఆమెజాన్ వెబ్ సర్వీసెస్‌లో ఉన్న డేటాను స్టేట్ డేటా సెంటర్‌కు బదిలీ చేస్తున్నందునే పోర్టల్ సేవలు నిలిపివేయనున్నట్లు చెప్పారు.

వెబ్‌సైట్ అందుబాటులోకి వచ్చాక భవనాలు, లేఅవుట్లుకు సంబంధించి తిరిగి ఆన్‌లైన్‌లోని అనుమతులు మంజూరు చేసే ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. ప్రజలు, బిల్డర్లు, ఇంజినీర్లు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

### జగన్ ధోరణి అంతా

# ఆస్తులపైనే

### తల్లి, చెల్లిపై ప్రేమ లేదు: షర్మిల ఆరోపణ

**విజయవాడ.అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ సీఎం జగన్‌కు తల్లి,చెల్లి పట్ల ఎటువంటి ప్రేమలేదని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. ఆయన ఆలోచన ధోరణి అంతా ఆస్తులపై ఉందన్నారు. కుటుంబ సభ్యులను అందునా చెల్లిని, జన్మనిచ్చిన తల్లిని లా ట్రైబ్యు నల్‌కు ఈడ్చే వాడా అని ప్రశ్నించారు. శనివారం ఆమె విజయవాడ పిసిసి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తమ తండ్రి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి బ్రతికుండగానే నా బిడ్డలపై ప్రమాణం చేసి చెబుతున్నా ఇది నిజం కాదని, మా బాబాయి, జగన్ సమర్ధిస్తున్న వైవి సుబ్బారెడ్డి. తన అన్నత కలిసి ప్రమాణం చేస్తారా? అని ప్రశ్నించారు. నేను నా బిడ్డలపై ప్రమాణం చేస్తా. ఈ విషయంలో మా బాబాయి, అన్న ప్రమాణం చేస్తారా అని ప్రశ్నించారు. నాకు రావాల్సిన ఆస్తిలో వాటా ఇవ్వకుండా ఏవో చెబితే ఎలా? నా మేలు కోరతానని వైఎస్ జగన్ మాట ఇచ్చారు. మీడియాలోను, భారతీ సిమెంట్స్‌లో వాటాలు మావని జగన్ ఎలా చెబుతారు. జగన్ కోసం తాను, అమ్మ ఎంతో కష్టపడ్డాం, ఐదేళ్లుగా ఎంఒయూ నా దగ్గ ఉన్నప్పటికి మీడియా హౌస్‌కు వెళ్లలేదు. అన్న కోసం పాదయాత్రలు, ఓదార్పు యాత్రలు చేసా. నా చెల్లి కోసం ఇది చేసానని జగన్‌ను చెప్పమని ప్రశ్నించారు. జగన్‌కు బెయిల్ రద్దవుతుంది కాబట్టి కోర్టులో కేసు వేసామన్నారు. ఇది చోద్యంగా ఉందన్నారు. వైఎస్సార్సీపీ కార్య కర్తలకు తాను వాస్తవాలపై లేఖ రాసానన్నారు. దీనిపై వైఎస్సాఆర్ అభిమానులు నిజాలు గ్రహించాలనన్నారు.



శనివారం రాయ్‌పూర్‌లోని జగన్నాథ ఆలయాన్ని సందర్శించిన రాష్ట్రపతి ముర్ము

# ఓ రాజకీయ వర్సిటీ

>> మన్నారు. వారి సంక్షేమం కోసం ముందుకు వెళ్తున్నాం, రాజకీయ కక్షలకు బలైన సంఘటనలు చాలా చూసామన్నారు. తెలుగుదేశం పార్టీ పనైపో యిందన్న వాళ్ల పనైపోయిందన్నారు. పార్టీయే శాశ్వతం, తెలుగుదేశం పార్టీ ముందు ఆ తరువాత అన్నట్లుగా తెలుగుజాతికి గుర్తింపు వచ్చిందన్నారు. కార్యకర్తలకు మనోభావాలు గౌరవించే పార్టీ టిడిపి సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ప్రమాద బీమా పెట్టిన పార్టీ ఇదన్నారు. జాతీయ స్థాయిలో తెలుగుదేశం పార్టీ పోషించిన కీలక పాత్రలు మరే పార్టీకి సాధ్యం కాలేదన్నారు.

నేను 1995 సిఎంనే కానీ, 2014 సిఎంను కాదు, ఈ సారి కచ్చితంగా రాజకీయ పరిపాలనే చేస్తా, రాజకీయ ముసుగులోన తప్పు చేసిన వారిని ఉపే క్షించేది లేదన్నారు. క్యాడర్ నుంచి వస్తున్న నుంచి వస్తున్న విమర్శలను అర్థం చేసుకోగలను, రాష్ట్రంలో ఎక్కడ ఇసుక దందా జరిగినా తిరుగుబాటు చేయండి, నేను అండగా ఉంటానన్నారు. జగన్ విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెడుతు న్నామన్నారు.

# పెరిగిన ఉల్లి దిగుబడి

>> డంతో టెండరు ప్రక్రియలో జాప్యం జరిగింది. ఫలితంగా కాటాలు వేయుటకు మరియు లోడింగ్ చేయుటకు సమయం ఎక్కువ పడుతుంది. దీంతో వ్యవసాయ మంత్రి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా సంయుక్త కలెక్టర్ ఆధ్వర్యంలో మార్కెటింగ్ శాఖ, ఉద్యాన శాఖ, వ్యాపారుస్తులు, కమీషన్ ఏజెంట్లు మరియు లారీరవాణా సంఘంతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రైతుల యొక్క పంట దిగుబడులకు ఎటు వంటి సమస్య కలగకుండా పంట దిగుబడులు మరియు సమయం సరళీకృతం చేయడంతో పాటు లారీ రవాణా సంఘం త్వరగా అధిక సంఖ్యలో లోడింగ్ చేయుటకు వాహనము లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఇతర మార్కెట్ కమిటీల నుండి సిబ్బందిని కర్నూలు మార్కెట్ కమిటీ నందు పనిచేయుటకు చర్యలు తీసుకున్నా రని మార్కెటింగ్ శాఖ అధికారులు తెలిపారు.



శనివారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సైనీ

# వీధి దీపాలకు రూ. 150 కోట్లు

>> రాష్ట్రంలో ఎనర్జీ ఎఫిషియెన్స్ పెంచేందుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీ ఎఫిషియన్సీ కార్పొరేషన్ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఇఇఎస్ఎల్, హౌసింగ్ కార్పొరేషన్‌తో సమన్వయంతో అదనంగా మరో 9 లక్షల ఇళ్లకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

ఈ సమావేశంలో రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర మున్సిపల్ శాఖమంత్రి పి.నారాయణ, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ పిఆర్ అండ్ ఆర్డి ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్ ఆర్థికశాఖ కార్యదర్శి జానకి, సిఎం కార్యదర్శి ప్రద్యుమ్న, ఎండి జెన్కో చక్రధర్ బాబు, ఎపి ఎనీర్జ ఎఫిషియెన్సీ సర్వీస్ లిమిటెడ్ సిఇఒ విశాల్ కపూర్ ఇతర ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మొదలైన చలి

## పలుచోట్ల పగటిపూట 30 డిగ్రీలకు తక్కువగా ఉష్ణోగ్రతలు, రాత్రి వేళ 20 నుంచి 22 డిగ్రీలుగా నమోదు

## రాబోయే రోజుల్లో మరింత తగ్గే వీలుందంటున్న అధికారులు

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో చలి కాలం మొదల య్యింది. మూడు రోజుల క్రితం వరకు ఉత్తరాది రాష్ట్రాల నుంచి వీచిన వేడి గాలులతో పాటు వాతావరణ మార్పుల కారణంగా రాష్ట్రంలో పగటి పూట ఎండ వేడిమి 33 డిగ్రీలను మించడం తెలిసిందే. కొన్నిచోట్ల ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల వరకు కూడా నమోదయ్యాయి. ఇదే సమయంలో ఉక్కపోత ఎక్కువగా వుండడంతో ప్రజలు వేడి వాతావరణంలో అల్లాడి పోయారు. ఒక రకంగా చెప్పాలంటే చలి కాలంలో వేసవి వాతావరణంలా వుండేది. అయితే ఈ ఏడాది చలికాలం కాస్త ఆలస్యంగా ప్రవేశించిందని చెప్పాలి. సాధారణంగా దసరా పండగ తరువాత అంటే అక్టోబర్ మొదటి వారంలోనే రాష్ట్రంలో చలికాలం మొదలవడం జరుగుతుంది. అయితే ఈసారి కాస్త ఆలస్యంగా నాలుగవ వారంలో చలికాలం వచ్చింది.

చలికాలం ప్రభావం వల్ల రాష్ట్రంలో వేడి గాలుల ప్రభావం దాదాపు తగ్గింది. రాత్రి వేళలో, తెల్లవారుజామున చలిగాలుల కారణంగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో అన్నిచోట్ల అహ్లాదకర పరిస్థితులు నెలకొన్నాయి. శనివారం నాడు హైదరాబాద్‌లో పగటిపూట 30 డిగ్రీల ఉష్ణోగ్రత వుండగా రాత్రి వేళ 22 డిగీలుగా వుంది.

నిన్నమొన్నటి వరకు పగటి పూట ఎండ వేడి 35 డిగ్రీల వరకు వుండగా రాత్రి వేళ 25 డిగ్రీల వరకు వుండేది. రాబోయే రోజుల్లో చలి ప్రభావం వల్ల వాతావరణం మరింత చల్లబడే వీలుందని అధికారులు తెలిపారు. ఈ ఏడాది తెలంగాణలో చలి ప్రభావం ఎక్కువగా వుండే వీలుందని వారంటున్నారు. కాగా గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది చలి ప్రభావం ఎక్కువగా వుండే వీలుంటుందని అధికారులు చెబుతు న్నారు. గతంలో తెలంగాణలో అనేకచోట్ల పది డిగ్రీలకు తక్కువగానే నమోదైన ఉదంతా లున్నాయి.

ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలో చలి ప్రభావం బాగా కనిపించింది. హైదరాబాద్‌లోనూ పది డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదైన సందర్భాలు వున్నాయి. కాగా తెలంగాణలో ఉష్ణోగ్రతలు బాగా తగ్గడానికి ఉత్తరాది నుంచి వస్తున్న శీతల గాలులకు తోడు రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనం పెరగడంతో పాటు నీటి వనరులు పుష్కలంగా వుండడం ఒక కారణంగా నిపుణులు చెబుతున్నారు. నగరం లోని ఓయుతో పాటు సెంట్రల్ వర్సిటీ, రాజేంద్రనగర్, మొయినాబాద్, వికారాబాద్‌లలో చలి ప్రభావం కాస్త ఎక్కువగా వుందని చెప్పాలి. ఇక్కడ పచ్చదనం మరింతగా వుండడం చలి పెరగడానికి కారణంగా చెబుతున్నారు.

మరోవైపు రాష్ట్రంలో చలికాలం మొదల వడంతో విద్యుత్ వినియోగం బాగా పడిపోయింది. గురువారం వరకు విద్యుత్ వినియోగం బాగా వుండగా శుక్రవారం నుంచి ఇది బాగా తగ్గిందని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. ఎసిల వినియోగం దాదాపు తగ్గిందని, ఫ్యాన్ల వినియోగం కూడా తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు.

# 'చెత్త సమస్య'కు త్వరలో పరిష్కారం

>> లక్షల ఇళ్లకు కూడా కుళాయి కనెక్షన్ ఇచ్చేలా పనులు పూర్తి చేయ్యాలని సిఎం సూచించారు. తిరుపతి, రాజమండ్రి, కాకినాడ, నెల్లూరులో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్స్ టెండర్లు ఇతర ప్రక్రియ వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సిఎం ఆదేశించారు. అదే విధంగా టిడ్కో ఇళ్ల ప్రాజెక్టు స్థితిగతులపైనా అధికారులు సిఎంకు వివరించారు. ఈ ప్రాజెక్టును సక్రమంగా పూర్తి చేసేందుకు అవసరమై నిధుల కేటాయింపునకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని దీనిపై ప్రత్యేకంగా సమీక్ష చేసి నిర్ణయాలు తీసుకుందామని సీఎం అన్నారు. పట్టణ ప్రాంతంలో ఇంకా ఇళ్ల నిర్మాణం ఏ మేర చేపట్టాలి లబ్దిదారుల ఎందరు ఉంటారు అనే విషయంలో నివేదిక రూపొందించాలని సీఎం అన్నారు.

వేస్ట్ మేనేజ్మెంట్ అర్బన్ ప్లానింగ్ వంటి విభాగాల్లో డ్రోన్లను సమర్ధవంతంగా ఉపయోగించుకుని ఫలితాలు రాబట్టాలని సీఎం సూచించారు. పిపిపి పద్దతిలో పార్కులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపట్టాలని సిఎం సూచించారు.

# తెలంగాణలో ఐఎఎస్ అధికారిపై ఫిర్యాదులు

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలో గతంలో పనిచేసి ప్రస్తుతం పశు సంవర్ధక శాఖలో వున్న ఐఎఎస్ అధికారి అమోయ్ కుమార్‌పై ఫిర్యాదు చేసేందుకు బాధితులు బషీర్‌బాగ్ లోని ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ కార్యాలయానికి క్యూ కడుతున్నారు. శనివారం నాడు పది మందికి పైగా బాధితులతో పాటు వారి వెంట మరికొందరు వచ్చి ఈడీ అధికారులకు తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశారు. అమోయ్ కుమార్ కలెక్టర్‌గా వున్న సమయంలో వట్టినాగులపల్లిలోని శంకర్ హిల్స్ ప్లాట్‌లో జరిగిన గోల్‌మాల్ వ్యవహాంపై ఇక్కడి ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం నాడు ఈడీ అధికారులకు సవివరంగా ఫిర్యాదు చేశారు. అప్పట్లో ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని తమకు అంతకు ముందే కేటాయించిన ప్లాట్లను తిరిగి ఎకరాలుగా మార్చి అడ్డగోలుగా రిజిస్ట్రేషన్ చేశారని, ఈ క్రమంలో రాత్రికిరాత్రి తప్పుడుపత్రాలు సృష్టించారని బాధి తులు వాపోయారు. తాము 40 ఏళ్లుగా పోజి షన్‌లో వుంటే పోలీసులతో వెళ్లగొ ట్టే ప్రయత్నం చేశారని వారు ఆరోపించారు. సర్వే నంబర్ 111 నుంచి 179 వరకు 460 ఎకరాల భూమి వుందని వీటిపై 3300 మంది ప్లాట్ యజమానులు వుంటున్నారని, దాదాపు 30 వేల కో ట్ల రూపాయల విలువైన ఈ భూము లను అన్యాయంగా ఇతరులకు ధారాదత్తం చేశారని వారు వా పోయారు.

# తెలంగాణలో బెటాలియన్ కానిస్టేబుళ్ల ప్రత్యక్ష ఆందోళన

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ స్పెషల్ పోలీసు బెటాలియన్లలో వారం రోజులకు పైగా కానిస్టేబుళ్లు ఇతర సిబ్బంది చేస్తున్న ఆందోళన మరింత ఉధృత మయ్యింది. ఇప్పటి వరకు కానిస్టేబుళ్లు, ఇతర సిబ్బంది కుటుంబీకులు ఆందోళన చేయగా శనివారం నాడు వరంగల్ జిల్లా మామనూర్ నాలుగవ బెటాలియన్ వద్ద కానిస్టేబుళ్లు యూనిఫాం ధరించి నిరసనకు దిగారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న తమ కుటుంబీకులు, ఆడపడుచులతో నల్లగొండ జిల్లా అన్నెపర్తి వద్ద ఒక సివిల్ ఎస్ఐ అమర్యాదగా మాట్లాడడంపై వారు ఆందోళనకు దిగడంతో కొద్దిసేపు ఉద్రిక్తతలు నెలకొన్నాయి. స్థానిక కమాండంట్ కార్యాలయం వద్ద కానిస్టేబుళ్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బైటాయించారు. తమ డిమాండ్ల సాధనకు శాంతియుతంగానే తాము ఆందోళన చేస్తున్నామని, ఈ విషయంలో ఎవరి ఒత్తిడి లే దని, తమ వెనుక ఎలాంటి రాజకీయ శక్తులు లేవని ఆందోళన చేబట్టిన సిబ్బంది తెలిపారు. కాగా ఆందోళన చేసిన వారితో కమాండంట్ సహా ఇతర అధికారులు మా ట్లాడి వారి సమస్యలను వినడంతో పాటు వీటిని ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఉన్నతాధికారుల హామీ మేరకు జవాన్లు తమ ఆందోళనను విరమించారు. కాగా మామనూర్‌తో పాటు అన్నెపర్తి బెటాలియన్ వద్ద కూడా కొందరు ఆందోళన చేబట్టారు. ఇక్కడ బందోబస్తు కోసం వచ్చిన సివిల్ ఎస్ఐ ఒకరు ఆందోళన చేసిన మ హిళల పట్ల అమర్యాదకరంగా వ్యాఖ్యలు చేయడం, దురుసుగా ప్రవర్తించిన ఉదంతంపై ఆందోళనకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏక్ స్టేట్ ఏక్ పోలీసు విధానా న్ని అమలు చేయాలని కానిస్టేబుళ్లతో పాటు ఇతర హోదాలో పనిచేస్తున్న తమ వారికి నిబంధనల మేరకు సెలవులు మంజూరు చేయాలని, అధికారుల ఇళ్లలో పాచీ పనులు చేయించరాదని, వెట్టిచాకిరి నుంచి, ఆర్డర్లీ వ్యవస్థ నుంచి తమ వారికి విముక్తి కల్పించాలని వారు కోరారు. దీంతో పాటు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం వద్ద గల ఆక్టోపస్ బెటాలియన్ వద్ద కూడా శనివారం నాడు జవాన్ల కుటుంబీకులు ఆందోళన చేబట్టారు. ఈ సందర్భంగా ఆందోళన విరమింప చేసేందుకు మహేశ్వరం పో లీసులు నానా కష్టాలు పడాల్సి వచ్చింది. సిరిసిల్లాలోని 17వ బెటాలియన్ , మంచిర్యాల జిల్లా వద్ద గల బెటాలియన్ వద్ద కూడా జవాన్ల కుటుంబీకులు నిరసనకు దిగారు.

# తెలంగాణలో పెరగనున్న విద్యుత్ ఛార్జీలు

## విద్యుత్ భారం వెయ్యికోట్ల పైనే!

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణలో త్వరలో కరెంట్ చార్జీలు మోత మోగనున్నాయి. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు సవరించాలని పంపిణీ సంస్థలు ప్రతిపాదించాయి. ఇందువల్ల వివిధ కేటగిరీలకు చెందిన వినియోగదారులపై దాదాపు 1,000 కోట్ల రూపాయల మేర భారం పడనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గృహోపయోగ కనెక్షన్లకు నెలకు 300 యూనిట్లు దాటి ఎక్కువ యూనిట్లు కరెంటు వాడితే స్థిర ఛార్జిని 10 రూపాయల నుండి 50 రూపాయలకు పెంచాలని నిర్ణయించాయి. ఇందువల్ల అదనంగా సుమారు 328 కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తుందని అంచనా వేశాయి. అలాగూ హైటెన్షన్ వినియోగదారులకు 11 కెవీ కనెక్షన్ స్థాయిలోనే 33 కెవీ, 132 కెవీ కనెక్షన్లకు విద్యుత్ చార్జీలను పెంచి వసూలు చేయనున్నట్లు తెలిపాయి.

ఈ ప్రతిపాదలనపై ఇప్పటికే తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ విచారణను కూడా పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాలతో కరెంటు చార్జీలను పోలుస్తూ విద్యుత్ పంపిణీ సంస్థలు తాజాగా మరో నివేదికను అంద చేశాయి. ఇక్కడి కంటే మహారాష్ట్ర, కర్నాటక, ఉత్తరప్రదేశ్, తమిళనాడులో స్థిర చార్జీలు అధికంగా వసూలు చేస్తున్నాయని తెలిపాయి. ఇక లోటెన్షన్ వాణిజ్య కేటగిరీ కనెక్షన్లకు తెలంగాణలో ప్రస్తుతం 70 రూపాయలు వసూలు చేస్తుండగా, దాన్ని 150 రూపాయలు పెంచి ప్రతిపాదించాయి. ఇక హెచ్‌టి పరిశ్రమల కనెక్షన్లకు సంబంధించి రాష్ట్రంలోని ఈ సర్వీసులకు 11 కెవీకి యూనిట్‌కు 7.65 రూపాయలు, 33 కెవీకి 7.15 రూపాయలు, 132 కెవీకి 6.65 రూపాయలు చొప్పున విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రస్తుతం వసూలు చేస్తున్నాయి. ఇకపై ఈ మూడు కేటగిరీలకు యూనిట్ కరెంటుకు 7.65 రూపాయలకు పెంచనున్నట్లు పేర్కొన్నాయి. హెచ్‌టి వాణిజ్య కనెక్షన్ల స్థిర ఛార్జి విషయంలో రాష్ట్రంలో ప్రస్తుతం 475 రూపాయలు వసూలు చేస్తుండగా, దాన్ని 500 రూపాయలకు పెంచనుంది. ఇలా హెచ్‌టి చార్జీల పెంపుతో 700 కోట్ల రూపాయల మేర అదనంగా ఆదాయం వస్తుందని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ అంచనా వేశాయి.

# శ్రీవారి దర్శనంలో కొత్త సంస్కరణలు!

>> మంది భక్తులు దేవుని దర్శనం చేసుకున్నారు. ఈ గణనీయమైన భక్తుల సంఖ్యను పరిశీలిస్తే భారీ వర్షాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు కొనసాగుతున్నాయి. దీంతో కొండకు చేరుకునే భక్తుల సంఖ్యకూడా కొంత ఎక్కువగానే ఉన్నారు. అయితే తిరుమలలో 60వేలమంది కంటే తక్కువ భక్తులు ఉంటే లఘుదర్శనం అమలుచేసే వెసలుబాటు ఉంటుంది. కానీ టిటిడి ఆలయ అధికారులు పాతపద్ధతిలో సులభంగా క్యూలైన్లు మార్చడం తలనొప్పిగా భావిస్తూ భక్తులు నామ మాత్రంగా ఉన్నా మహాలఘునే అమలుచేసేస్తు న్నారు. దీనివల్ల సామాన్యభక్తులు ఏదో క్షణకాలం పాటు ఇష్టదైవాన్ని, వడ్డీకాసులవాడిని దర్శనం చేసుకున్నామనే సంతృప్తి మిగుల్చుకుంటున్నారు. రోజువారీగా తిరుపతిలోని ఆఫ్‌లైన్ కౌంటర్లలో 25వేల వరకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తున్నారు. కాలినడక భక్తులకు 15వేల దివ్యదర్శనం టోకెన్లు పొందుతున్నారు. అయినా భక్తులు సంఖ్య టోకెన్ల కోసం ఎక్కడా తగ్గడంలేదు. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య పెరిగిందని టిటిడి అధికారుల గణాంకాలు. రోజువారీగా 80వేలమంది వరకు వస్తున్న భక్తుల రద్దీకి తగ్గట్లు మరింత వేగంగా, సౌకర్యవంతంగా స్వామివారి దర్శనం చేయించేందుకు చూడను న్నారు. సమయనిర్దేశిత సర్వదర్శనం టోకెన్లు, కాలినడక భక్తులకు సౌలభ్యంగా దివ్యదర్శనం టోకెన్ల ద్వారానే సకాలంలో త్వరితగతిన శ్రీవారి దర్శనం చేయించే వెసలుబాటు ఉంటుందని భావిస్తున్నారు.

దీనివల్ల తిరుమలకు చేరుకుని గదులు పొందే భక్తుల సంఖ్య కూడా తక్కువగానే ఉంటారు. సాధారణరోజుల్లోనే భక్తుల సంఖ్య మోస్తరుగా ఉంటే వారాంతం, ప్రత్యేక పర్వదినాల్లో లక్షవరకు చేరుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-10-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
ఏకాదశి పూర్తి
మఖ మ.12.23
వర్జ్యం : రా.9.23-11.11
దు.సా.4.10-4.56
శుభసమయం : ఉ.7.30-8.30,
(2)5.50-6.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సేవకార్యక్రమాలపై ఆసక్తి చూపుతారు.

**వృషభం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. గృహం, వాహనాలు కొనుగోలు యత్నాలు కలిసి వస్తాయి.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన చికాకులు కొంతవరకు తొలగుతాయి. ఉద్యోగులు ఉన్నతహోదాలు పొందుతారు.

**కర్కాటకం :** రాజకీయ, కళారంగాల వారికి యోగదాయకం. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**సింహం:** కాంట్రాక్టులు దక్కించు కొంటారు. సంతానానికి నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**కన్య :** సోదరులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కోర్టుకేసుల నుండి బయటపడతారు. ఆకస్మిక ప్రయాణాలు.

**తుల :** తండ్రి ద్వారా ఆస్తిలాభం పొందుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. పలుకుబడి పెరుగుతుంది.

**వృశ్చికం:** సంఘంలో గౌరవం పొందుతారు. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు.

**ధనుస్సు:** స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**కుంభం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం కొంత ఊరట చెందుతారు. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**మీనం :** మీ ప్రతిభా పాటవాలు వెలుగు లోకి వస్తాయి. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 442780
2nd Prize Rs.7000/- 89917
3rd Prize Rs.3500/-
33909 42857 51498 54892 56644
61693 68413 72129 89594 93295
4th Prize Rs.200/-
0207 1428 1842 2449 3145
5766 7240 8912 9380 9540
5th Prize Rs.100/-
0473 0563 1044 1938 2666
3498 5182 7660 9394 9645
6th Prize Rs.50/-
0411 1275 3550 4877 7035 8853
0488 1377 3637 4931 7156 8982
0540 1447 3652 4961 7306 9032
0577 1502 3735 4966 7752 9165
0643 1751 3799 5306 7762 9205
0722 1863 3885 5544 7766 9239
0833 1951 3899 5571 7893 9278
0843 1982 3979 5614 7896 9320
0910 2124 4004 5678 8218 9328
0954 2601 4033 5977 8347 9432
1176 2675 4058 6008 8391 9513
1190 2745 4094 6028 8425 9607
1197 2772 4201 6165 8449 9692
1219 3185 4592 6243 8521 9742
1223 3242 4765 6834 8616 9817
1268 3453 4818 6860 8739
1269 3541 4829 7017 8833

SINGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 698051
2nd Prize Rs.7000/- 58357
3rd Prize Rs.3500/-
04803 08668 19544 26975 32392
44090 47605 63307 80704 86805
4th Prize Rs.200/-
0040 2112 3645 6102 6520
6866 8285 8426 8715 9787
5th Prize Rs.100/-
0548 0582 1231 1444 3470
4195 4654 4680 6673 7999
6th Prize Rs.50/-
0049 2002 3494 5619 7057 8507
0170 2058 3551 5736 7252 8906
0178 2065 3635 5898 7414 9128
0211 2083 3844 6106 7445 9246
0249 2109 3975 6113 7497 9302
0590 2247 4170 6260 7498 9400
0615 2285 4209 6290 7535 9419
0834 2405 4502 6392 7548 9451
0937 2496 4697 6413 7851 9472
1177 2558 4844 6490 7868 9480
1198 2630 4912 6527 7875 9641
1391 2743 4998 6665 7899 9689
1576 2769 5106 6789 8034 9741
1619 3020 5141 6820 8085 9768
1773 3119 5168 6838 8305 9827
1834 3243 5176 6977 8333
1980 3378 5260 7025 8392

KUIL SERIES Dr No:17
1st Prize Rs.100000/- 275588
2nd Prize Rs.7000/- 10227
3rd Prize Rs.3500/-
04568 06528 11511 21124 25714
25998 69360 75194 83570 84374
4th Prize Rs.200/-
0070 1926 3806 4101 5418
5595 6524 7231 7912 9234
5th Prize Rs.100/-
0015 0449 1520 2161 2420
4846 5324 6719 7068 8384
6th Prize Rs.50/-
0074 1910 3729 5242 7738 8873
0139 2002 3812 5244 7760 8874
0173 2043 3827 5292 7809 9126
0192 2116 3915 5321 7944 9130
0334 2572 4018 5422 7949 9131
0339 2629 4282 5473 8093 9229
0506 2686 4290 5856 8143 9308
0512 2950 4478 5879 8164 9335
0675 2993 4674 6037 8168 9423
0735 3036 4678 6139 8281 9472
0880 3167 4764 6205 8533 9526
0900 3196 4774 6616 8593 9592
1211 3238 5086 6720 8596 9660
1334 3360 5100 7190 8694 9714
1471 3579 5143 7276 8726 9762
1731 3598 5202 7315 8767
1743 3682 5240 7621 8855

ROSA SERIES Dr No:17
1st Prize Rs.100000/- 492401
2nd Prize Rs.7000/- 65926
3rd Prize Rs.3500/-
14448 49928 53693 59772 74390
82444 82662 83904 85715 97763
4th Prize Rs.200/-
0248 0446 1531 2387 2441
2965 4602 4761 7238 8771
5th Prize Rs.100/-
0366 2163 3021 3476 3616
5055 5069 5819 5920 6444
6th Prize Rs.50/-
0023 2008 3545 5327 7229 8874
0241 2112 3848 5390 7246 8922
0337 2187 3906 5494 7376 9042
0645 2356 4005 5514 7670 9110
0715 2374 4143 5532 7751 9245
0805 2521 4151 5669 7838 9353
0885 2555 4304 5834 7946 9380
0921 2605 4324 5846 8087 9436
0982 2613 4383 6187 8129 9768
1156 2630 4531 6220 8325 9795
1326 2853 4702 6348 8357 9813
1352 3000 4822 6522 8650 9837
1372 3115 4893 6556 8653 9914
1394 3135 5006 6600 8708 9915
1423 3269 5086 6982 8716 9987
1458 3437 5104 7066 8803
1497 3483 5148 7176 8854

KUMARAN SERIES Dr No:17
1st Prize Rs.100000/- 524596
2nd Prize Rs.7000/- 43425
3rd Prize Rs.3500/-
44945 47902 54657 57145 68145
77035 80117 84959 89827 98887
4th Prize Rs.200/-
0515 1307 1355 1624 2527
3829 4160 6797 8979 9357
5th Prize Rs.100/-
1544 1867 3528 3917 6364
7318 8264 9135 9450 9558
6th Prize Rs.50/-
0011 1781 3697 5716 7274 9065
0110 1935 3723 5983 7548 9110
0312 1982 3754 6012 7710 9113
0447 2192 3791 6017 7734 9152
0550 2241 3900 6024 7809 9207
0725 2348 4023 6129 7854 9340
0743 2583 4233 6183 7909 9378
0819 2625 4461 6215 7968 9419
1060 2740 4538 6267 8250 9438
1211 2793 4895 6427 8428 9621
1268 2978 5045 6495 8482 9630
1372 3094 5055 6501 8530 9661
1390 3272 5152 6513 8578 9700
1506 3500 5464 6633 8587 9794
1740 3547 5637 6784 8641 9962
1751 3584 5654 6796 8689
1764 3646 5665 7269 8698

VISHNU SERIES Dr No:17
1st Prize Rs.100000/- 473194
2nd Prize Rs.7000/- 85232
3rd Prize Rs.3500/-
01145 08143 17841 21321 37578
51522 67194 89130 95461 97842
4th Prize Rs.200/-
0087 1671 1777 3923 5845
7499 8378 9869 9925 9982
5th Prize Rs.100/-
1196 1655 2646 4358 4709
4814 7745 8568 8856 9997
6th Prize Rs.50/-
0028 1553 3163 4976 6572 7982
0231 1592 3324 4995 6678 8127
0256 1696 3329 5065 6682 8178
0349 1701 3343 5191 6733 8504
0468 1758 3488 5320 6815 8592
0506 1831 3495 5403 6999 8626
0602 1861 3519 5488 7146 8788
0705 1943 3807 5565 7217 8792
0717 2103 3852 5761 7364 9039
0745 2149 4030 5829 7424 9257
0830 2371 4083 5866 7516 9263
1050 2386 4239 5880 7749 9313
1180 2593 4278 6057 7757 9346
1229 2664 4333 6110 7818 9928
1303 2665 4463 6190 7821 9963
1339 2926 4696 6210 7931
1537 3013 4936 6370 7970

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/10/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:17
1st Prize Rs.100000/- 518589
2nd Prize Rs.7000/- 45546
3rd Prize Rs.3500/-
04212 42927 72387 78846 81224
87236 87620 92228 95866 97307
4th Prize Rs.200/-
0611 3367 3768 5350 6296
6582 7493 7784 8252 9621
5th Prize Rs.100/-
0215 0236 2173 2592 2626
2670 5192 6835 7009 9685
6th Prize Rs.50/-
0026 2039 3848 5147 6847 8214
0235 2382 3901 5164 6973 8450
0309 2392 3979 5240 7036 8461
0594 2404 3985 5334 7176 8752
0635 2573 4233 5381 7282 8898
0796 2720 4300 5454 7315 9007
1289 2842 4358 5466 7421 9070
1290 3084 4516 5629 7563 9111
1443 3097 4584 5676 7592 9133
1481 3183 4621 5724 7760 9172
1505 3249 4800 5987 7771 9324
1558 3261 4892 6015 7785 9698
1618 3298 4893 6100 7874 9705
1639 3487 4898 6239 7889 9739
1807 3629 4915 6375 7938 9906
1833 3696 5109 6803 8192
1970 3797 5110 6834 8196

THANGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 631224
2nd Prize Rs.7000/- 51076
3rd Prize Rs.3500/-
09865 21847 37821 54161 62098
84783 87883 88138 92438 99273
4th Prize Rs.200/-
0330 1643 2592 2717 3153
3647 6376 6417 6719 6990
5th Prize Rs.100/-
0783 2963 4586 4652 5694
6694 6716 7947 8738 9888
6th Prize Rs.50/-
0002 1266 2833 4541 6152 8342
0043 1324 2840 4553 6464 8352
0217 1389 3066 4611 6493 8504
0244 1419 3100 4824 6507 8567
0266 1536 3152 4964 6556 8576
0520 1594 3223 5213 6796 8716
0529 1608 3224 5302 6802 8765
0608 1737 3251 5315 6824 8827
0708 1771 3402 5333 6994 8973
0806 1888 3476 5387 7046 8986
0833 2094 3505 5434 7175 9169
1001 2121 3812 5546 7350 9646
1008 2160 4102 5708 7626 9648
1026 2401 4252 5828 7634 9781
1044 2549 4318 5946 7693 9903
1066 2565 4330 6097 7709
1156 2599 4486 6120 8298

ABBLE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 947916
2nd Prize Rs.7000/- 77616
3rd Prize Rs.3500/-
09657 30372 36906 43215 55915
57500 62451 68107 77645 88699
4th Prize Rs.200/-
0108 1456 2172 3629 5821
5865 6630 7322 8600 8857
5th Prize Rs.100/-
2340 3019 3152 3653 6680
6945 7895 7934 8372 9207
6th Prize Rs.50/-
0094 2419 4332 5578 6771 8078
0178 2463 4363 5861 6871 8081
0279 2607 4400 5896 6938 8240
0379 2656 4519 6003 7052 8263
0390 2676 4592 6024 7263 8750
0501 2886 4597 6167 7328 8773
0588 2925 4636 6271 7355 8811
1133 3143 4668 6318 7435 8841
1145 3224 4875 6324 7455 9111
1182 3227 4954 6421 7530 9130
1194 3236 4966 6441 7606 9293
1198 3465 5064 6498 7689 9463
1510 3536 5093 6505 7744 9512
1541 3958 5149 6573 7752 9524
1574 4026 5203 6609 7833 9566
1941 4075 5298 6633 7947
2384 4301 5365 6641 8035

NALLANERAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 781638
2nd Prize Rs.7000/- 95547
3rd Prize Rs.3500/-
00527 07474 18983 25528 29468
52369 55426 67545 87466 99015
4th Prize Rs.200/-
0148 0253 2322 3690 4433
4527 6416 7927 8788 8850
5th Prize Rs.100/-
1060 1189 4373 4765 5290
6614 7219 7996 8441 8567
6th Prize Rs.50/-
0309 1507 3162 5144 6804 8056
0395 1633 3491 5251 7071 8107
0461 1754 3508 5314 7123 8254
0491 1799 3629 5343 7246 8372
0523 1818 3711 5420 7284 8411
0551 2172 3717 5729 7317 8560
0707 2179 3733 5863 7352 8832
0754 2353 3786 5973 7477 8889
0790 2483 3846 6012 7482 9118
0856 2507 4045 6076 7551 9409
0873 2703 4051 6153 7606 9596
1079 2707 4234 6179 7700 9627
1172 2716 4542 6429 7776 9700
1244 2784 4680 6458 7779 9830
1344 2876 4854 6490 7847 9925
1421 2914 5051 6596 7886
1495 3012 5101 6710 8001

SWARNALAXMI SERIES Dr No:17
1st Prize Rs.100000/- 532318
2nd Prize Rs.7000/- 87419
3rd Prize Rs.3500/-
19458 19889 21797 32783 43179
54582 65246 65812 76738 98708
4th Prize Rs.200/-
0647 1580 1975 2001 2103
2176 2824 5006 8151 8923
5th Prize Rs.100/-
0366 0421 0635 1372 1844
3826 3854 6256 7493 7603
6th Prize Rs.50/-
0143 1584 3287 5160 6954 8735
0192 1731 3361 5278 6991 8737
0222 1823 3522 5284 7209 8738
0357 1983 3540 5638 7301 8759
0451 2016 3962 5664 7380 8767
0697 2322 4101 5687 7686 8877
0885 2478 4132 5845 7713 8929
0980 2532 4155 5962 7770 9190
0995 2573 4283 6174 7943 9455
1020 2607 4499 6367 8076 9490
1073 2670 4537 6402 8116 9626
1094 2773 4617 6648 8226 9640
1114 2944 4735 6795 8396 9679
1150 2987 4826 6799 8523 9925
1277 3055 4835 6863 8625 9964
1356 3078 4836 6879 8656
1454 3273 5104 6942 8701

LION SERIES Dr No:17
1st Prize Rs.100000/- 218199
2nd Prize Rs.7000/- 42773
3rd Prize Rs.3500/-
18956 29453 42148 53314 53603
64386 75569 86626 97204 97480
4th Prize Rs.200/-
1031 4743 5069 5145 5361
5706 6031 6363 8012 8757
5th Prize Rs.100/-
0017 0464 2202 3391 4829
5080 6818 7245 7247 8575
6th Prize Rs.50/-
0220 1721 3283 4945 6504 8574
0354 1816 3295 4994 6566 8674
0484 1820 3339 5208 6707 8933
0594 1903 3496 5244 6811 8952
0649 2020 3508 5351 6863 8964
0693 2129 3696 5499 7294 8965
0803 2151 3775 5638 7374 9069
0820 2164 3808 5671 7375 9099
0824 2177 4003 5690 7543 9214
0862 2423 4219 5831 7590 9384
1026 2565 4220 6202 7681 9520
1125 2788 4308 6206 7720 9648
1127 2817 4339 6254 7766 9720
1290 2945 4719 6261 7856 9770
1338 2970 4790 6369 8061 9947
1394 3105 4937 6380 8228
1586 3204 4939 6384 8413



## టెంకాయతోపు సమీపంలో ఘోర ప్రమాదం

# రెండు లారీలు ఢీ

### - డ్రైవర్ సజీవ దహనం

**పెళ్లకూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం టెంకాయతోపు సమీపంలోని జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కొరియర్‌తో వెళుతున్న లారీ మరో లారీని ఢీకొన్న ఈ ప్రమాదంలో లారీడ్రైవర్ సజీవన దహనమయ్యాడు. వివరాలిలా ఉన్నాయి. కర్ణాటకలోని హోసూర్ నుంచి కోల్‌కతాకు వెళుతున్న కొరియర్ లారీ పూతలపట్టు నుంచి రాజమండ్రికి కూల్‌డ్రింక్స్ తో వెళుతున్న మరో లారీని వెనుకవైపు ఢీకొంది. ఈ ప్రమాదంలో కొరియర్ లారీలో మంటలు చెలరేగాయి. దీంతో కొరియర్ లారీ డ్రైవర్ ఫిరోజ్ (27) సజీవ దహనమయ్యాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పెళ్లకూరు ఎస్ఐ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే లారీడ్రైవర్ ఫిరోజ్ మంటల్లో చిక్కుకొని మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో 78,905 మంది ఓటర్లు




దక్షిణ మధ్య రైల్వే చిత్రపటం

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 26,ప్రభాతవార్త** రానున్న డిసెంబరులో జరుగనున్న రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 78,905మంది రైల్వే సిబ్బంది(ఓటర్లు) తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. డిసెంబరు 4,5,6వ తేదీల్లో జరుగనున్న రైల్వే రాహస్య బ్యాలట్ ఎన్నికలు-03లో జోన్ పరిధిలోని సికింద్రాబాద్ డివిజన్‌లో 21,178మంది ఓటర్లు ఉండగా,విజయవాడ డివిజన్‌లో 17,583మంది,గుంతకల్లు డివిజన్‌లో 14,453మంది,హైదరాబాద్ డివిజన్‌లో 6,814మంది,నాందేడ్ డివిజన్‌లో 5,252మంది,గుంటూరు డివిజన్‌లో 4,502మంది,జోనల్ ప్రధాన కేంద్రమైన రైల్ నిలయంలో 2,950మంది,లాలాగూడ వర్క్‌షాపులో 2,829మంది,గుంటుపల్లి వర్క్‌షాప్‌లో 1,998మంది,తిరుపతి సిఆర్ఎస్ వర్క్‌షాప్‌లో 1,346మంది చొప్పున మొత్తం డివిజన్‌లు,వర్క్‌షాపులలో కలిపి 78,905మంది రైల్వే సిబ్బంది(ఓటర్లు) తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## ఐఎఎస్ అధికారి అమోయ్‌కుమార్‌పై కొనసాగుతున్న ఫిర్యాదులు

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలో గతంలో పనిచేసి ప్రస్తుతం పశు సంవర్ధక శాఖలో వున్న ఐఎఎస్ అధికారి అమోయ్ కుమార్‌పై ఫిర్యాదు చేసేందుకు బాధితులు బషీర్‌బాగ్ లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ కార్యాలయానికి క్యూ కడుతున్నారు. శనివారం నాడు పది మందికి పైగా బాధితులతో పాటు వారి వెంట మరికొందరు వచ్చి ఈడీ అధికారులకు తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశారు. అమోయ్ కుమార్ కలెక్టర్‌గా వున్న సమయంలో వట్టినాగులపల్లిలోని శం కర్ హిల్స్ ప్లాట్‌లో జరిగిన గోల్‌మాల్ వ్యవహాంపై ఇక్కడి ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం నాడు ఈడీ అధికారులకు సవివరంగా ఫిర్యాదు చేశారు. అప్పట్లో ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని అమోయ్ కుమార్ అనేక అక్రమాలకు పాల్పడ్డారని, 200 ఎకరాలను రియల్టర్లకు అక్రమ రిజిస్ట్రేషన్ చేశారని వారు తమ ఫిర్యాదులో తె లిపారు. తమకు అంతకు ముందే కేటాయించిన ప్లాట్లను తిరిగి ఎకరాలుగా మార్చి అడ్డగోలుగా రిజిస్ట్రేషన్ చేశారని, ఈ క్రమంలో రాత్రికి రాత్రి తప్పుడు పత్రాలు సృష్టించారని బాధితులు వాపోయారు. తాము 40 ఏళ్లుగా పొజిషన్‌లో వుంటే పోలీసులతో వెళ్లగొ ట్టే ప్రయత్నం చేశారని వారు ఆరోపించారు. సర్వే నంబర్ 111 నుంచి 179 వరకు 460 ఎకరాల భూమి వుందని వీటిపై 3300 మంది ప్లాట్ యజమానులు వుంటున్నారని, దాదాపు 30 వేల కో ట్ల రూపాయల విలువైన ఈ భూము లను అన్యాయంగా ఇతరులకు ధారాదత్తం చేశారని వారు వా పోయారు. ఈ గోల్‌మాల్‌లో ఒక్క అమోయ్ కుమార్ మాత్రమే నిందితుడు కాదని ఆయన వెంట మరి కొందరు పెద్దల పాత్ర వుందని, వానిపైనా విచారణ చేయాలని బాధితులు ఈడీ అధికారులకు ఫిర్యాదు చేశారు.

## నాడు టిడిపిని ఓడించడానికి ప్రయత్నించారు.. నేడు ఆన్‌లైన్లో సభ్యత్వానికి దరఖాస్తులు చేస్తున్నారు




సభ్యత్వ నమోదు ప్రచారంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి రాష్ట్రంలోనే నంబర్ వన్ కావాలి!**
**ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి**

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 26 ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఓడించటానికి వ్యూహాలు పన్నిన వారు, శత విధాలా ప్రయత్నించిన వారు నేడు ఆన్‌లైన్లో తెలుగుదేశం సభ్యత్వం కోసం దరఖాస్తులు చేసుకోవటం గమనించదగ్గ విషయం అని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు శనివారం ఆయన పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న పార్టీ తెలుగుదేశం అన్నారు. రాష్ట్రంలోనే సభ్యత్వ నమోదులో శ్రీకాళహస్తి మొదటి స్థానంలో ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు. ప్రతి ఇంటిపై తెలుగుదేశం జెండా ఎగరాలని పిలుపు నిచ్చారు. పార్టీ సభ్యత్వం రూ.100 చెల్లించి చేరితో అలాంటి వారికి ఆపద సమయంలో రూ.5లక్షల ఆర్థిక వెసులుబాటు కల్గుతుందని వివ రించారు. నేడు ప్రతి ఒక్కరికి వైద్య సదు పాయాలు అవ సర మౌతు న్నాయని తెలిపారు. కాబట్టి ప్రమాద భీమా ద్వారా తెలుగుదేశం పార్టీ ఆదుకుంటుందని సుధీర్‌రెడ్డి వివరించారు.

**సభ్యత్వం కోసం వైకాపా శ్రేణులు ఉత్సాహం:** శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల నాడిని చూసిన వైకాపా నాయకులు తెలుగుదేశం సభ్యత్వం కోసం ప్రాకులాడుతున్నారని ఉత్సా హం చూపుతున్నారని వివరించారు. నియోజక వర్గంలో ఐదేళ్ళ పాటు అత్యుత్సా హంతో తెలుగుదేశం నాయకుల మీద అక్రమ కేసులు నమోదు చేసారు. నేడు ఆన్‌లైన్లో తెలుగుదేశం సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. సామాజిక మాద్యమాల్లో ప్రచారం చేసుకుంటూ తాము అధికార పార్టీ అనుయాయులమని అధికారులను, ప్రజల్ని మభ్య పెట్టెందుకు ప్రయత్నిస్తున్నారని అలాంటి ప్రమాదకర పరిస్థితిని పార్టీ గుర్తిస్తుందన్నారు. సభ్యత్వ నమోదులో పార్టీ అధిష్టానం జాగ్రత్తగా వ్యవహారిస్తుందని సుధీర్‌రెడ్డి అన్నారు. వైకాపా నాటకాలాడుతూ తాము అధికార పార్టీ అని చెప్పుకుంటూ ఇసుక అక్రమ రవాణా, మద్యం, భూకుంభకోణాల కేసుల నుంచి తప్పించు కొనుటకు ప్రయత్నిస్తూ తెలుగుదేశం పార్టీకి అవినీతి మరకలు అంటిస్తున్నారని ఈ ప్రమాదాలను గుర్తించాలని సుధీర్‌రెడ్డి కోరారు. కార్యక్రమాల్లో పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయ కుమార్ నాయుడు, చెంచయ్య నాయుడు, చలపతి నాయుడు, జయచంద్రనాయుడు, కంఠారమేష్ పాల్గొన్నారు.

## కర్నూలు కార్యాలయంలో రాష్ట్ర విద్యుత్ ప్రణాళికపై చర్చ

### లక్ష్యాలను కమిటీకి వివరించిన ప్రధాన కార్యదర్శి విజయానంద్

**విజయవాడ అక్టోబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విద్యుత్ సమన్వయ ఫోరమ్ సమావేశం విద్యుత్ నియంత్రణ మండలి-కర్నూలు కార్యాలయంలోని సమావేశ మందిరంలో చైర్మన్ జస్టిస్ సి వి నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆర్థిక సంవత్సరం 2024-25 నుండి 2028-29 వరకు అమలు చెయ్యబడే రాష్ట్ర విద్యుత్ ప్రణాళికపై చర్చ జరిగింది. విజయానంద్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఇంధన శాఖ మరియు సి ఎం డి/ ఏ పి ట్రాన్స్కో రాష్ట్ర విద్యుత్ ప్రణాళిక యొక్క ముఖ్య ఉద్దేశ్యాలను లక్ష్యాలను కమిటీ కి వివరించారు. ఈ రాష్ట్ర విద్యుత్ ప్రణాళికను ప్రభుత్వం ఇప్పుడు ఇవ్వబోయే ప్రతిష్టాత్మకమైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ లోని ముఖ్య అంశాలను కూడా పరిగణలోకి తీసుకుని కావలసిన మార్పులు చేయాలని రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ జస్టిస్ నాగార్జున రెడ్డి సూచించారు. రాష్ట్ర విద్యుత్ ప్రణాళికపై ఈ కొత్త సమీకృత స్వచ్ఛ ఇంధన పాలసీ యొక్క ప్రభావం చాలా ఉండగలదని దానివల్ల ప్రస్తుత ప్రణాళికను పున:సమీక్షించాల్సిన అవసరం ఎంతైనా వుంది అని చైర్మన్ చెప్పారు. రాష్ట్రము లోని విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతి సంవత్సరం డిసెంబర్ నెల చివరికల్లా తదుపరి ఆర్థిక సంవత్సరానికి అమలు అయ్యే కాస్ట్ డేటా కు నియంత్రణ మండలి యొక్క అనుమతి, నిబంధనల ప్రకారం తీసుకోవాలసి వుందని తెలిపారు. పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో విద్యుత్ పరికరాల అంచనా వ్యయాలు ఎక్కువగా ఉన్నాయని వాటిని అదుపు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ ఆదేశించారు. ప్రతి విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో విద్యుత్ నియంత్రణ మండలి తరపున ఒక ప్రత్యేక అధికారి నియమించాలని వారు సంస్థ పరిధిలో లైన్లు, ఉప కేంద్రాలు తనిఖీ చేసి , భద్రతా చర్యల నిమిత్తం తగు సూచనలు సలహాలు చేస్తారని వాటిని కమిషన్ ఆదేశాలు గా భావించి పంపిణీ సంస్థలు అమలు చెయ్యాల్సి వుంటుందని చైర్మన్ వెల్లడించారు. పంపిణీ సంస్థలు వినియోగదారుల సేవయే పరమావధిగా భావించి పూర్తి అంకిత భావంతో పని చెయ్యాలని నియంత్రణ మండలి ఎప్పుడూ పంపిణీ సంస్థలను మెరుగైన వినియోగదారుల సేవలు అందించే విషయంలో బలోపేతం చేస్తుంటుందని చైర్మన్ తెలిపారు. విద్యుత్ నియంత్రణ మండలి నుంచి ఠాకూర్ రామ సింగ్ మెంబర్ టెక్నికల్ పి వెంకట రామ రెడ్డి మెంబెర్ ఫైనాన్స్ , చక్రధర్ బాబు ఎం డి జెన్కో పంపిణీ సంస్థల సీఎండీ లు పట్టం షెట్టి రవి , సంతోష్ రావు, జేఎండీ ఏ పి ట్రాన్స్కో కీర్తి చేకూరి , కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఎన్ టి సి, సెకి ప్రతినిదులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## రైల్వేలో ముగిసిన కార్మిక సంఘాల నామినేషన్ల గడువు

### - నామినేషన్లు దాఖలు చేసిన ఆరు కార్మిక సమాఖ్యల అనుబంధ సంఘాలు
### - ధరావత్తు రూపంలో రైల్వేకు రూ.3లక్షల ఆదాయం

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 26,ప్రభాతవార్త** దేశవ్యాప్తంగా రానున్న డిసెంబరు 4,5,6వ తేదీల్లో జరుగనున్న రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో నామినేషన్ల గడువు ముగిసేనాటికి దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం ఆరు కార్మిక సంఘాలకుగాను ఆరు నామినేషన్లు దాఖలు అయ్యాయి. దీంతో డిపాజిట్లు రూపేన మొత్తం రూ.3లక్షలు రైల్వే ఖజానాకు రాబడి వచ్చింది. అఖిల భారత రైల్వే కార్మిక సమాఖ్య అనుబంధ సంస్థ దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ఒకటి,నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేమెన్ కార్మిక అనుబంధ సంస్థ దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఒకటి,భారతీయ రైల్ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంస్థ దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘ్ ఒకటి,ఎంఐఆర్‌యుటి అనుబంధ సంస్థ ఇండియన్ రైల్వే ట్రాక్ మెయింటైనర్ యూనియన్ ఒకటి, ఐఆర్‌ఎంయు తరుపున రైల్వే మజ్దూర్ యూనియన్ ఒకటి, హెచ్ఎంకెపి తరుపున ఆర్‌యుఎం ఒకటి చొప్పున మొత్తం ఆరు కార్మిక సంఘాల నుంచి ఆరు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఒక్కో నామినేషన్ దాఖలుకు ధరావత్తుగా రూ.50వేలు చొప్పున ఆరు నామినేషన్లకు రూ.3లక్షలు ఎన్నికల్లో పోటీ చేసే కార్మిక సంఘాల అభ్యర్థులు ధరావత్తును చెల్లించారు.

## నేటి నుంచి ముత్యాలమ్మ జాతర

**గురజాల, అక్టోబరు 26 ప్రభాతవార్త:** గురజాల నగర పంచాయతీలో కొలువైన గ్రామ దేవత శ్రీముత్యాలమ్మ తల్లి కొలుపుల జాతర మహోత్సవం ఆదివారం నుంచి గురువారం వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు శనివారం తెలిపారు. ఆదివారం బియ్యం కొలతతో ఉత్సవాలను ప్రారంభించ నున్నట్లు చెప్పారు. గురువారం శిడిమానుతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ప్రజలు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కమిటి సభ్యులు కోరారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లా సాగునీటిపై ఐక్య పోరాటాలు

### - సిఎం చంద్రబాబుకు సమస్యలు నివేదించాలని నిర్ణయం
### - మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు
### - సాగునీటిపై సిపిఎం చర్చా వేదికలో తీర్మానాలు

**అనంతపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో జిల్లా సాగునీటి వనరుల అభివృద్ధి కోసం జిల్లా మేధావులు, మీడియా ప్రతి నిధులతో స్థానిక ఎన్జీఓ హోంలో శనివారం సిపిఎం చర్చా వేదిక నిర్వహించింది. సాగుఈనటి సమస్యల సాధన కోసం రాజకీయాలకు అతీతంగా కలిసివచ్చే పార్టీలు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, ఇతర వర్గాలతో కలిసి పాలక ప్రభుత్వపంఐ ఒత్తిడి తెచ్చే విధంగా ఐక్య పోరాటాలు నిర్వహఙంచాలని సమావేశం నిర్వహించింది. సాగునీటి సమస్యలపై జిల్లా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలను కలిసి వివరించాలని సమావేశంలో వ్యక్తులు అభిప్రాయపడ్డారు. సిపిఎం నేతలు రాంభూపాల్, నల్లప్ప అధ్యక్షతన జరిగిన ఈ చర్చా వేదికలో ఈ క్రింది తీర్మాణాలు ఆమోదించారు. తీర్మాణాలు ఇలా ఉన్నాయి.. హెచ్‌ఎల్‌సీ ఆధునీకరణ పనులు సంవత్సరంలోపు పూర్తి చేయాలి, తుంగభద్ర డ్యాంకు కొత్తగేట్లను అమర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరపాలి, 6,300 క్యూసెక్కుల సామర్థ్యంతో హంద్రీనీవా కాలువ వెడల్పు చేయాలి, పంట కాల్వలు నిర్మాణం చేపట్టాలి, బైరవానితిప్ప ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు ఇవ్వాలి, యాడికి కాల్వ పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలి, సుబ్బరాయసాగర్ రిజర్వాయర్‌కు నీరు విడుదల చేయాలి, పిఎబిఆర్‌కుడికాలువ ద్వారా చెరువులు నింపాలి, చెరువులు కుంటల పరిరక్షణ సంవత్సరం ప్రణాళిక రూపొందించి నిధులు కేటాయించాలి. చర్చ వేదికలో భవిష్యత్ కార్యచరణ ఇలా తీర్మానించారు. వాటి వివరాలు ఉన్నాయి. ఈ నెల చివరిలోపు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిని కలిసి బడ్జెట్ ప్రతిపాదనల్లో జిల్లా సాగునీటి పనుల కోసం నిధులు కేటాయించానలి కోరడం, వచ్చే నెల మొదటి వారంలో జిల్లాలోని ఎంఎల్‌ఏ, ఎంపిలను కలిసి వినతిపత్రం ఇవ్వడం, వచ్చే నెల మొదటి వారంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని జిల్లా మేధ్యావులు, మీడియా ప్రతినిధుల బృందం కలవడం, రైతులతో ప్రాజెక్టు వారీగా కమిటీలు వేయడం చర్చ వేదికలో రాజకీయ పార్టీలు, ప్రజా రైతు సంఘాలు, మేధావులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. చర్చ వేదికలో పాల్గొన్న వారిలో వి.రాంభూపాల్, డాక్టర్ గేయానంద్, ఎస్ఎం.బాషా, మానవ హక్కుల వేదిక చంద్రశేఖర్, సత్యబోస్, భానుజా, వికె.రంగారెడ్డి, లాయర్ అబ్దుల్ రసూల్, తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, గోవిందరాజులు, శ్రీనివాసరావు, భోగేశ్వర్‌రెడ్డి, రాహుల్, తిరుపాల్, ప్రభాకర్ ఫర్టిలైజర్ ప్రభాకర్‌రెడ్డి, ఓ.నల్లప్ప, బాలరంగయ్య, నాగేంద్ర, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణమూర్తి, రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు, నాగమణి, చంద్రిక, రాయుడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నేత రాంభూపాల్

## నిర్మాణాలు లే అవుట్లు ఆన్ లైన్ అనుమతుల పోర్టర్‌లో మార్పులు

**విజయవాడ అక్టోబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** నిర్మాణాలు లే అవుట్లు ఆన్ లైన్ అనుమతుల పోర్టర్‌లో మార్పులు చేస్తున్న ప్రభుత్వం. సర్వర్ డేటా బదలాయింపులో భాగంగా పలు రోజుల పాటు సేవలు నిలిపివేత. వచ్చే నెల 4వ తేదీ వరకూ అందుబాటులో ఉండని ఎపిడిపిఎంఎస్ పోర్టల్ సేవలు. ప్రస్తుతం అమెజాన్ వెబ్ సర్వీసెస్ లో ఉన్న డేటాను స్టేట్ డేటా సెంటర్ కు బదలాయిస్తున్నాం. మైగ్రేషన్ లో భాగంగానే వెబ్ సైట్ నిలిపివేత. తిరిగి వెబ్ సైటన అందుబాటులోకి వచ్చిన తర్వాత భవన లే అవుటక్లకు యధావిధిగా ఆన్‌లైన్‌లో అనుమతులు జారీ చేస్తాం.

ప్రజలు, బిల్డర్లు, డైవల పర్స్, ఇంజినీర్లు గమనించాలని కోరుతున్నాం.

# తిరుమల సమాచారం

## పనులు వేగవంతం చేయండి

### -ఎస్వీమ్యూజియం సందర్శనలో అదనపు ఇఒ చౌదరి

**తిరుమల,అక్టోబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆలయం తరహాలో భక్తులు ఎస్వీమ్యూజియం సందర్శించి అనుభూతిపొందేలా తీర్చిదిద్దుతున్న పనులను త్వరగా పూర్తిచేయాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్నారు. శనివారం ఎస్వీమ్యూజియం సందర్శించి పనులను, ఇక్కడ విగ్రహాలు, పురాతన వస్తువులు భక్తుల సందర్శనార్థం ఏర్పాటుచేస్తున్న వాటిని పరిశీలించారు. అంతా బావుందని, ఈ పనులు త్వరగా పూర్తిచేసి భక్తులకు అందుబాటులో తీసుకురావాలన్నారు. ఈ తనిఖీల్లో టిటిడి మ్యూజియం అధికారిణి విజయలక్ష్మి, డిప్యూటీ ఇఒ ఆశాజ్యోతి, ఇఇ 1 సుబ్రమణ్యం, పిఆర్ఒ నీలిమ పాల్గొన్నారు.



## ప్రజలందరిపై వెంకన్న ఆశీస్సులుండాలి శ్రీవారి సేవలో ప్రముఖులు

**తిరుమల,అక్టోబర్ 26ప్రభాత వార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ప్రముఖులు తెలిపారు. శనివారం కేంద్రమంత్రి శోభకరందలాజీ, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, సినీనటి ఐశ్వర్యరాజేశ్ ఉదయం తిరుమలకు చేరుకుని ఆలయంలోనికి వచ్చారు. విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలుఅందుకున్నారు.



## తిరుపతిలో మరో స్టార్‌హోటల్‌కు బాంబు బెదరింపు

### - నిశితంగా తనిఖీలు చేసిన బిడిటీమ్

**తిరుపతి,అక్టోబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ యాత్రాస్థలంతిరుపతిలో మరోసారి ఓ స్టార్ హోటల్‌కు బాంబు బెదిరింపు ఈ మెయిల్ రావడంతో యాజమాన్యం హడలిపోయారు. ఉన్నపళంగా శనివారం ఉదయం ఈ సంఘటన చోటుచేసుకోవడంతో తిరుపతిజిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాలతో తిరుపతి అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి, తిరుపతి డిఎస్పీ జొన్నలగడ్డ వెంకటనారాయణ, సిఐలు రామ్‌కిశోర్, శ్రీనివాసులు తమతమ సిబ్బందితోబాటు బాంబుడిస్పోజల్ టీమ్‌లతో లీలామహల్‌కూడలి సమీపంలోని ఆ హోటల్‌లోపల,వెలుపల నిశితంగా తనిఖీ చేశారు. ఎక్కడా కూడా బాంబులు లేవని తేల్చారు. తిరుపతిలో భద్రత విభాగం మరింత అప్రమత్తమైంది. అయితే ఇదే సమయంలో హోటళ్ళకు బాంబు బెదిరింపు ఈమెయిల్స్ వస్తుండటంతో హోంశాఖ మరింత తీవ్రస్థాయిలో తిరుపతి,తిరుమలలో భద్రతను పెంచేందుకు చూడాలని పలువురు యాత్రికులు కోరుతున్నారు. ఇప్పటికే రెండురోజుల క్రిందట తిరుపతిలోని ఐదు హోటళ్ళకు బాంబుబెదిరింపు ఈ మెయిల్స్ వచ్చిన విషయం విదితమే. హోటళ్ళకు, లాడ్జీలకు వస్తున్న యాత్రికులపై మరింతగా నిఘా ఉంచాలని, సిసికెమెరాలు నిశితంగా పర్యవేక్షిస్తూ ఉండాలని ఎస్పీ సుబ్బరాయుడు అధికారులను ఆదేశించారు.



## సొంతంగా నెయ్యితయారీకి సిద్ధమవ్వాలి

### - ఎస్వీగోశాల తనిఖీల్లో టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,అక్టోబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అవసరమైన స్వచ్ఛమైన నెయ్యిని సొంతంగా సమకూర్చుకునే దిశగా సిద్ధంకావాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని టిటిడి ఇఒ శ్యామలరావు అధికారులకు ఆదేశించారు. టిటిడి ఎస్వీగోశాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఇక్కడ పుష్పాలతో అగరబత్తీల తయారీ, నెయ్యిప్లాంట్ పనులు, ఫీడ్‌మిక్సింగ్ యూనిట్‌ను పరిశీలించారు. అగరబత్తీలకు మంచి డిమాండ్ ఉండటంతో మరింత నాణ్యతతో ఉండాలని సూచించారు. ఈ తనిఖీల్లో జెఇఒ గౌతమి, సిఇ సత్యనారాయణ, ఎస్ఇలు జగదీశ్వర్‌రెడ్డి, మనోహారం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## భక్తులను సురక్షితంగా గమ్యస్థానాలకు..

### - రవాణా విభాగంలో ఆయుధపూజలు

**తిరుమల,అక్టోబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** భక్తులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో టిటిడి రవాణావిభాగం సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అభినందించారు. ప్రతి ఏడాది విజయదశమి తరువాత టిటిడి రవాణావిభాగంలో వాహనాలకు పూజలు చేసి ఆయుధపూజ జరిపించడం ఆనవాయితీ. శనివారం తిరుమలలోని రవాణా విభాగంలో, స్థానిక వర్క్‌షాపులో వాహనాలను పుష్పగుచ్చాలు,అరటితోరణాలతో అలంకరించారు. సురక్షితంగా వాహనాలు నడిపి భక్తులకు సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రవాణావిభాగం జిఎం శేషారెడ్డి ,డిఐ భాస్కర్, విఎస్ఒ సురేంద్ర, అధికారులు, సిబ్బంది పాల్గోన్నారు.

తిరుపతిలోని రవాణా విభాగంలో టిటిడి ఇఒ శ్యామలరావు, జెఇఒ గౌతమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాహనాలను సుందరంగా అలంకరించారు.



## బొగ్గు గనుల సంప్రదింపుల సంఘం సభ్యుడిగా ఎంపి రవిచంద్ర

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** కేంద్ర బొగ్గు, గనుల శాఖ సంప్రదిం పుల సంఘం సభ్యునిగా తెలంగాణ ఎంపి వి రవిచంద్ర నియమితులయ్యారు. ఈ సంప్రదింపుల సంఘానికి ఛైర్మన్‌గా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి వ్యవహరిస్తారు.

**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**
**e-PROCUREMENT - Tender Notice**

| Sl. No | Tender Notice No | 118/2024-25/ to 131/2024-25 /NCAP/ General Funds/SE/EE |
|---|---|---|
| 1. | Scope of work | S&D VT Pump, Induction Motor, Llaying of CC Roads & Drains, S&D of LED Lights Engaging Security Guards, S&D of Lime & Providing of Display Screen etc., |
| 2 | No. of Works | 14 Nos. (Short Tender - 8 Nos, 14 Days- 6 Nos |
| 3. | Estimate Cost Ranging | Rs. 1.75 to 200.00 Lakhs |

Note : The details of tender may be seen on e - procurement market Place available @ https://tender.apeprocurement.gov.in

sd/- Commissioner, Municipal Corporation, Anantapuramu

రాష్ట్రంలో ధాన్యం అమ్ముకునేందుకు రైతులకు ఆదిలోనే కష్టాలు ప్రారంభమయ్యాయి. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం, గోనెసంచులు, కాంటాలు,తేమకొలిచే యంత్రాలు, సన్నరకాల గుర్తింపునకు అవసరమైన పరికరాలు, రవాణా,హమాలీలు తదితర సమస్యలు రైతులను వెంటాడుతున్నాయి.దీనికి తగినట్లుగా వాతావరణంలోమార్పు చోటు చేసుకోవడంతో రైతులు తమ ధన్యాన్ని కల్లాల్లోనే తక్కువ ధరలకు తెగనమ్ముకుంటున్నారు. వరి చేలు కోసి 20 రోజులు దాటినా ఇంతవరకూ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించ లేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చెందుతున్నారు.అక్కడక్కడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా వాటి వద్దఇంకా పూర్తి స్థాయిలో గన్నీ బ్యాగ్‌లు, తేమ కొలిచే యంత్రాలు వంటివాటిని ఏర్పాటు చేయకపోవడంతో ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగడంలేదు. దీంతో వడ్లను కల్లాలు, వ్యవసాయ మార్కెట్ యార్డులు, రోడ్లపై ఆరబోసుకుని వాటికి కావలికాస్తున్నారు. వర్షంపడితే ఎక్కడ ధాన్యం తడిసిపోతుందోనన్న ఆందోళనలతో దళారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా దళారులు, వ్యాపారులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో దళారులు నేరుగా కల్లాలో ధాన్యం కొనుగోలుకు దిగుతున్నారు. ధాన్యానికి 5కిలోల వరకూ కద్తా తీస్తుండడంతో రైతులు నష్టపోతున్నారు. దీంతోపాటు రవాణా, కూలీ రేట్లను కలుపుకొని ధాన్యం కొనుగోలు చేసే సమయంలో క్వింటాలుకు సుమారు 400 రూపాయల నుండి వెయ్యి రూపాయల వరకూ రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి తప్పడంలేదు. ఈ విధంగా ఈ నెల మొదటివారం నుండి నిజామాబాద్, ఖమ్మం, ఆదిలాబాద్, జనగామ, సిద్దిపేట్, వరంగల్ తదితర జిల్లాల్లో దళారులు జోరుగా ధాన్యం కొనుగోలు చేస్తున్నారు.వివిధ కారణాలు చెప్పి క్వింటాలుకు 4 నుండి 5 కిలోల వరకూ తరుగు తీస్తున్నారు.

# ధాన్యం కొనుగోలు కష్టాలు

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణలో ధాన్యం కొనుగోళ్ల సమస్యలు నానాటికీ పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు, వరదలు, తెగుళ్లను తట్టుకుని బయటపడ్డా, పండిన పంటను విక్రయించడం అన్నదాతలకు విషమ పరీక్షగా మారింది. ప్రస్తుతం మబ్బులు, వర్షాలు భయపెడుతుండటంతో రైతులు వరి మాసూళ్లను చేసి కొనుగోళ్ల కోసం పడికాపులు కాస్తున్నారు. వానాకాలం మార్కెటింగ్ సీజను ప్రారంభమై దాదాపు నెల రోజులు అవుతున్నా సరిపడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతాంగానికి ఆదిలోనే ఆటంకాలు ఎదురవుతున్నాయి. మరోపక్క కొనుగోలు చేసిన కేంద్రాల్లో ధాన్యం అమ్ముకునేందుకు సౌకర్యాలు, యాంత్రాలు, పరికరాలు లేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇదే సమయంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని దించుకునేందుకు మిల్లర్లతో పౌర సరఫరాల సంస్థ ఒప్పందం చేసుకోవాలి. కానీ ఇంత వరకూ ఎటువంటి ఒప్పందం లేదు. దీంతో కోతలు కోసిన ధాన్యాన్ని కల్లాలు, రోడ్ల మీదే రాశులుగా పోసి ఎదురుచూపులు చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వానాకాలం సీజనులో 60.8 లక్షల ఎకరాల్లో వరిసాగు చేశారు. ఆసిఫాబాద్ జిల్లాలో 45వేల ఎకరాల్లో పూర్తిస్థాయిలో సన్నరకం ధాన్యాన్ని సాగుచేశారు.అలాగే రాష్ట్రంలోని మంచిర్యాల, మహబూబాబాద్,సూర్యాపేట్, నల్లగొండ, జగిత్యాల, కామారెడ్డి,నిజామాబాద్, పెద్దపల్లి తదితర జిల్లాల్లో వరిసన్నరకాలను అత్యధికంగా సాగు చేశారు.మొత్తంగా 60.8లక్షల ఎకరాల్లో సాగైన వరికి 146.70లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా. ఇందులో 91 లక్షల టన్నుల మేర కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా. ఇక ఈ ధాన్యంలో 50లక్షల టన్నుల మేర సన్నరకం ఉంటుందని భావిస్తోంది. ఇక మహబూబ్‌నగర్, ఖమ్మం, కామారెడ్డి, నల్లగొండ, భువనగిరి, సూర్యాపేట్, కరీంనగర్, నిజామాబాద్ వంటి జిల్లాల్లో ముందస్తుగా వరి సాగు చేయడంతో ఇప్పటికే 75 శాతం కోతలు పూర్తయ్యాయి. ఈ మార్కెటింగ్ సీజన్‌లో రాష్ట్రంలో 7,250 ధాన్యం కొనుగోలు కేంద్రాలు అవసరం అవుతాయని అంచనా. ఇందుకు గోనె సంచులు, తేమ కొలిచే పరికరాలు, తూకం తూసే యంత్రాలు తదితర వాటిని సమకూర్చాల్సి ఉంటుంది. అయితే ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2,600 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ 25 రోజుల్లో కొనుగోలు చేసింది దాదాపు 30 వేల టన్నులు మాత్రమే. ధాన్యం కొనుగోలు నిమిత్తం ముందుగానే అందుకు అవసరమైన వస్తువులను సమకూర్చాల్సి ఉండగా, ఇప్పటికీ అవి అందుబాటులోరాకి రాలేదు. కొనుగోలుకు అవసరమైన వస్తువుల కోసం మార్కెటింగ్‌శాఖ ద్వారా ఇప్పుడు టెండర్లు పిలవడం అధికారుల పనితీరుకు అద్దం



పడుతోంది. హాకా సంస్థ సుమారు 90 వేల టార్పాలిన్ల కొనుగోలుకు ఈ నెల 22న టెండర్లు పిలిచింది. ఇక ప్యాడీక్లీనర్లు, టార్పాలిన్లు, వేయింగ్ మిషన్లు, తేమ కొలిచేయంత్రాలు, సన్న గింజనలు కొలిచే కాలిపర్స్ పరికాల కొనుగోలుకు ఆగ్రోస్‌సంస్థ ఈనెల 10న టెండర్లు పిలిచింది. ఈ టెండరు ప్రక్రియ నవంబరు నెలలో కాని పూర్తయ్యే పరిస్థితులు లేవు. ధాన్యం కొనుగోళ్లకు ముఖ్యంగా గోనె సంచులకు సివిల్ సప్లై సంస్థ 5న 7 కోట్ల పాత గన్నీ సంచులకు టెండర్లు పిలిచింది. ఇప్పటి వరకూ ఇది పూర్తి కాలేదు. అవి ఎప్పుడు వస్తాయి, కొనుగోలు కేంద్రాలకు ఎప్పుడు చేరతాయనేది అధికారులకే తెలియాలి. ఈ సీజనులో దాదాపు 22 కోట్ల గన్నీ సంచులు అవసరం అవుతాయని అంచనా. అయితే ఇందులో 7 కోట్లు పాత గన్నీ సంచుల కాగా, మిగిలినవి కొత్తవి కావాల్సి ఉంది. కానీ పాత గన్నీ సంచులకే టెండర్లు పిలిచారు. మరోపక్క గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు స్థలసమస్య వేధిస్తోంది. అరకొరకగా ఉన్న స్థలంలో ధాన్యం ఆరబోసేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మార్కెటింగ్ అధికారులు సరఫరా చేయకపోవడంతో ధాన్యం తడిసి పోకుండా టార్పాలిన్లను కొనుగోలు కేంద్రాల నిర్వహాకులు రైతులకు అందించడం లేదు. దీనికి తగినట్లుగా గోనె సంచులు, లారీల సమస్య ఏటా వేధిస్తోంది. ధాన్యం కొనుగోళ్లకు సంచుల కొరత లేదంటూనే క్షేత్ర స్థాయిలో మాత్రం రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు సంచులే లేవనే నెపంతో వారంలో ఓ రోజు కొనుగోళ్లు నిలిపివేస్తున్నారు. లారీల కొతర కారణంగా కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను తరలించకపోవడంతో వర్షాలకు తడుస్తున్నాయి. మరోపక్క నల్లగొండ, ఆదిలాబాద్, ఖమ్మం, సిద్దిపేట్, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలను సరిపడా ప్రారంభించకపోవడంతో రైతులు దళారులు, మిల్లుల బాట పడుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకున్న కొన్ని మిల్లుల వద్ద అప్పుడే దోపిడీ మొదలైంది. కేంద్రం నిర్ణయించిన ధాన్యం మద్దతు ధర గ్రేడ్ ఎ రకాలకు క్వింటాలు రూ.2,320, సాధారణ రకాలకు రూ.2,300 గా ఉంది. సన్నాలకు ప్రభుత్వం రూ.500 బోనస్ నిర్ణయిచడంతో ఈ రకాలకు క్వింటాలుకు రూ.2,800 చెల్లించాల్సి ఉంటుంది. అయితే తేమ శాతం ఎక్కువగా ఉందంటూ పలు మిల్లులల్లో కనీస మద్దతు ధర చెల్లించకుండా దోపిడీ చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల సమస్యలతో రైతులు మిల్లర్లు, దళారులను ఆశ్రయిస్తుంటే వారు మాత్రం తేమ శాతం పేరుతో క్వింటాకు 1,700వేల రూపాయల నుండి 1,900 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. అలాగే ప్రభుత్వ కేంద్రాల్లో సన్న ధాన్యం కొనుగోళ్ల ప్రారంభం కాకపోవడంతో అప్పుల బాధలు తట్టుకోలేక పలువురు రైతులుసన్న ధాన్యం కూడా బోనస్ లేకుండానే అమ్ముకుంటున్నారు. ఫలితంగా రైతులు క్వింటాలుకు దాదాపు 400 రూపాయ నుండి వెయ్యి రూపాయల వరకూ నష్టపోతున్నారు. ఇదే సమయంలో మెదక్, గజ్వేలు సిద్దిపేట, చేర్యాల, నంగునూరు, దుబ్బాక తదితర ప్రాంతాల్లో ధాన్యం కొనుగోళ్ల వ్యవహారం గందరగోళంగా తయారైంది. కేంద్రాలు తెరిచినా ఇంకా మిల్లుల ఎంపికపై స్పష్టత రాకపోవడంతో కొనుగోళ్లు ముందుకు సాగడం లేదు. పంట చేతికొచ్చినా ప్రభుత్వ కేంద్రాల్లో కొనుగోళ్లు లేకపోవడంతో రైతులు దళారుల బారిన పడుతున్నారు. వర్షాలు గుబులు పుట్టిస్తుండటంతో ఆరబెట్టిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు నానా యాతనలు పడుతున్నారు. మెదక్ జిల్లా గజ్వేల్ మార్కెట్ యార్డులో ఈ నెల 3వ తేదీన కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినా ఇక్కడ ఇప్పటివరకూ ఒక సంచైనా కొనలేదు. మెదక్ జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని పంపించేందుకు జిల్లాలో సుమారు 140 మిల్లుల వరకూ సీఎంఆర్ కోసం ఎంపిక చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ధర తక్కువైనా వ్యాపారులకు విక్రయించుకుంటున్నారు. తేమ, సంచులు, హమాలీల పేరుతో కోతలు వేస్తూ వారు కొంటున్నారు. నిర్మల్ జిల్లాలో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం తరలించేందుకు ముందుగానే రవాణా వాహనాల టెండర్లను ఖరారు చేయాల్సి ఉండగా, దాన్ని జాప్యం చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఆలస్యంగా టెండర్ల ప్రక్రియను చేపట్టడంతో అందులో వివాదాలు రావడంతో ఈ వ్యవహారం కోర్టుకు చేరింది. ఇలా ధాన్యం అమ్ముకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. ●

---

కేరళ

మొత్తానికి ఎన్నికల బరిలోకి దిగారు ప్రియాంకగాంధీ. కాంగ్రెస్ శ్రేణులు నిజానికి చాలా కాలం నుంచే ఆమె రాకకోసం ఎదురుచూస్తున్నాయి. ఏ ఎన్నికలు జరిగినా ఆమె పోటీ చేస్తారనే ప్రచారం కూడా విస్తృతంగా జరుగుతోంది.కానీ చివరికి ప్రచారానికే పరిమితమై ఎన్నికల రాజకీయాలకు దూరంగా ఉంటూవస్తున్నారు. నానమ్మ శ్రీమతి ఇందిరాగాంధీ పోలికలు ప్రియాంకలో ఎక్కువగా ఉన్నాయనీ, బరిలోకి దిగితే విజయావకాశాలు అధికంగా ఉంటాయనీ కాంగ్రెస్ సీనియర్ నేతలు సైతం ఆమెకు హితబోధ చేస్తూనే వచ్చారు. ముఖ్యంగా గత లోక్‌సభ ఎన్నికల్లో ఆమె కచ్చితంగా పోటీ చేయవచ్చనే అంతా భావించారు.అయితే చివరికి రాహుల్ ఒక్కరే రెండు స్థానాల నుంచి పోటీ చేశారు. ఆ రెండింటిలో ఒకటి వదులుకోవలసి రావడంతో, ఆయన వదిలిన వయనాడ్ నుంచి ఇప్పుడు ప్రియాంక పోటీ చేస్తున్నారు.సోదరుడైన రాహుల్‌గాంధీ వయనాడ్ నుంచి రెండుసార్లు అత్యధిక మెజారిటీతో విజయం సాధించడంతో అదే నియోజకవర్గం ఉప ఎన్నికకు పోటీచేస్తున్న ప్రియాంకకు కూడా విజయం నల్లేరుపై నడకలాసాగిపోవచ్చు.మళ్లీ అత్యధిక మెజారిటీతోనే ఆమెకూడా విజయం సాధించవచ్చు. కానీ ఆమె విజయం కాంగ్రెస్‌కు ఎంత వరకు ఉపకరిస్తుందనే అంశంపైనే తరువాతి పరిణామాలు ఆధారపడి ఉంటాయి.ఏప్రిల్‌లోజరిగిన లోక్‌సభ ఎన్నికలముందు రాహుల్ రెండు దఫాలుగా జరిపిన సుదీర్ఘ భారత్ జోడోయాత్ర వల్ల కాంగ్రెస్ కొన్నిసీట్లయితే పెరిగాయిగాని, కూటమి కట్టినా అధికారానికి అల్లంత దూరంలోనే ఆగిపోవలసి వచ్చింది. రాహుల్‌ని ప్రధానిగా చూడాలని శ్రీమతి సోనియాగాంధీ ఇంతవరకు అనేక ప్రయత్నాలు చేసినా అవి నెరవేరనే లేదు. ఇప్పుడు ప్రియాంక బరిలోకి దిగారుగనుక,ఆమెఇందిరమ్మ పోలికతో ఉన్నారనే ప్రచారం ఇప్పటికే బాగా జరిగింది కనుక అది కాంగ్రెస్ భవిష్యత్తుపైతప్పక తగినంత ప్రభావం చూపుతుందనే అనుకోవాలి. ఇంతకాలం కాంగ్రెస్ కోసం ఓట్లడిగాను, ఇప్పుడు నా కోసం ఓట్లడగడానికి వచ్చా'నంటూ నామినేషన్ సందర్భంగా జరిపిన అతిపెద్ద ర్యాలీలో ఆమె ప్రజలనుద్దేశించి అన్న మాటలు కూడా ఫలితాలపై ప్రభావం చూపుతాయనే అనిపిస్తుంది. '17

# ఇక 'తన' కోసం!

**ఎ.వి.వి ప్రసాద్**

యేళ్ల వయసులో తొలిసారి నా తండ్రి రాజీవ్ గాంధీ కోసం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాను. తర్వాత తల్లి, అన్న, ఇతర కాంగ్రెస్ నేతలకోసం 35యేళ్లుగా ప్రచారం చేస్తూనేఉన్నాను,నా కోసం నేను ప్రచారం చేయడం ఇదే మొదటిసారి.వయనాడ్ ప్రజలకు ప్రాతినిధ్యం లభించే అవకాశం రావడాన్ని ఓ వరంగా భావిస్తున్నా'నంటూ ఆమె చేస్తున్న ప్రచారం చూస్తుంటే ప్రజలలోఅది అమితమైన ప్రభావాన్ని చూపించగలదనేఅనిపిస్తుంది. రాహుల్‌గాంధీకి రాజకీయాలలో వెన్నంటి ఉంటూ ఆయనప్రధాని కావాలని ప్రియాంక కూడా చాలా కలలు కన్నారు. అయితే ఇక ఆయనకంటే ఆమెకే ప్రధాని అవకాశాలు మెరుగుపడ్డాయని కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నట్లుగా చెబుతున్నారు.



ప్రియాంక గాంధీ

గతంలో ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలి, అమేధి నియోజకవర్గాలు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలుగా ఉంటే, ఆ జాబితాలో ఇప్పుడు వయనాడ్ కూడా చేరిందని చెప్పవచ్చు.ఉత్తర భారతంలోరాహుల్, దక్షిణాది నుంచి ప్రియాంక ఎన్నికల రాజకీయాల్లో కొనసాగితే రెండు ప్రాంతాలలోను కాంగ్రెస్ మళ్లీ పుంజుకొనే అవకాశాలున్నాయి. 2019లో ప్రియాంక ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తర్వాత ఆమె రాయ్‌బరేలి నుంచి పోటీ చేస్తారని ఎక్కువగా అనుకొన్నారు. ఒక దశలో వారణాసి నుంచి ప్రధాని మోడీపై పోటీచేస్తారనే ప్రచారం కూడా జరిగింది.తర్వాత 2022లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తగినంత ప్రభావం చూపలేకపోయింది. అప్పుడే ఆమెప్రత్యక్ష రాజకీయాలలోకి రావాలంటూ దేశవ్యాప్తంగా పోస్టర్లు కూడా వెలిశాయి. చివరకు సవాళ్లు,ప్రతిసవాళ్ల మధ్య ఆమె ఇంత కాలానికి ఎన్నికల గోదాలోకి దిగి అదృష్టాన్ని పరీక్షించుకొంటున్నారు.కాంగ్రెస్ కంచుకోటఅమేధిలో రాహుల్ 2019లో ఓడిపోయినా, వయనాడ్ అఖండ విజయాన్ని అందించింది. గత ఏప్రిల్ ఎన్నికల్లోనూ ప్రజలు ఆయననే అక్కున చేర్చుకొన్నారు. ఇప్పుడు ఉప ఎన్నికలో ప్రియాంక బరిలోకి దిగడంతో వయనాడ్ తమకుఎంతోప్రత్యేకమని కాంగ్రెస్ చెబుతున్నట్లుగా అనిపిస్తుంది. అయితే ఈ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ నుంచి తప్పించడానికి ఇదే సమయమని బిజెపి కూడా భావిస్తోంది.అందుకే కావొచ్చు. స్థానికంగా మంచి పేరున్న, విద్యావంతురాలైన నవ్యాహరిదాస్‌ను బిజెపి రంగంలోకి దింపింది. తొలుత ప్రముఖ తమిళనటి ఖుష్బూను బరిలోకి దింపాలని కూడా బిజెపి భావించింది. ప్రియాంకకు ప్రజాదరణలో గట్టిపోటీఇవ్వగల అభ్యర్థిగా ఖుష్బూను నిలబెట్టాలనుకున్నారు. ప్ర ముఖనటిగా ఖుష్బూకు తమిళనాడులోనేగాక కేరళ, ఎపి, తెలంగాణలో ప్రజాదరణ ఉండడంతోఆమె ఎంపికఖాయమనే అంతా భావించారు.కానీచివరి క్షణంలో బిజెపి ఓ మాజీ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అయిన నవ్యను బరిలోకి దింపారు.అలాగే వయనాడ్‌లో వీరిద్దరికితోడు సిపిఐ సీనియర్‌నేత, మాజీ ఎమ్మెల్యే సత్యన్ మొకేరి ఎల్‌డిఎఫ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. అంటే ముక్కోణపుపోటీ జరుగుతోంది. ప్రత్యర్థులిద్దరు బలమైనవారే కావడంతో అన్న సీటుకదా! గెలుస్తామనే ధైర్యం ఒక్కటే ప్రియాంకకుచాలదని చెప్పాలి.నవంబర్ 13నజరిగే ఉపఎన్నికకుముగ్గురు అభ్యర్థులు సమానంగానే పోటీపడుతున్నా ప్రియాంకకు గలరాహుల్‌బలం,నవ్యకుగల మోడీ బలం, సత్యన్‌కు గల విజయన్ బలం ఎవరిని విజయపథంవైపు నడిపిస్తాయో చూడాలి.'ఇక నాకోసం ఓట్లువేయండి' అనే ప్రియాంక నినాదం మిగిలిన వారికంటె ఆమెను ఒక అడుగుముందు నిలబెడుతున్నదనే పరిశీలకులు భావిస్తున్నారు. గతబుధవారం (23,అక్టోబరు) నామినేషన్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ అత్యధిక సంఖ్యలో వచ్చిన మద్దతుదారులు, అభిమానులతో గొప్ప సంచలనం సృష్టించింది. మరో రెండు వారాలు అదే ఊపుకొనసాగుతుందో, లేదో చూడాలి. ●

---

ఇజ్రాయెల్

మధ్యప్రాచ్యంలో చెలరేగుతున్న ఉద్రిక్తతలు ఎటువైపు మళ్లుతాయోనన్న ఆందోళన ప్రపంచదేశాలను పట్టిపీడిస్తోంది. నిన్నమొన్నటివరకూ ఇజ్రాయెల్ అటు పాలస్తీనా, ఇటు లెబనాన్‌లపై దాడులు నిర్వహించింది. లెబనాన్ సరిహద్దుల నుంచి హెజ్‌బొల్లా తమపై దాడులకు దిగుతోందన్న నిర్దిష్టమైన సమాచారంతో దాడులకు తెగబడింది. మొత్తం మరుభూమిని తలపించేవిధంగా లెబనాన్ తయారైంది. అంతేకాదు ఇటు పాలస్తీనా గాజాస్ట్రిప్ కూడా అదే తీరులో తగలబడుతోంది. అక్కడితో ఆగలేదు హమాస్,హెజ్‌బొల్లాలను సమూలంగా నిర్మూలించేందుకుగాను సిరియాపై దాడులు చేసి రాజధాని డమాస్కస్‌ను నిర్మానుష్యప్రదేశంగా మార్చేసింది. లక్షలాదిమంది ప్రజలు ఈ మూడు దేశాలనుంచి పొరుగుదేశాలకు వలసలుపోతున్నారు. శరణార్థులుగా గత్యంతరం లేనిపరిస్థితుల్లో వెళ్లాల్సివస్తోంది. పరిస్థితులను చూస్తుంటే మధ్యప్రాచ్యంపై ఇజ్రాయెల్ తన పట్టును నిరూపించుకోవాలని చూస్తున్నట్లుగా ఉంది. ఆదేశాలన్నింటినీ తన అధీనంలోకి తెచ్చుకుని శాసనాధికారం చెలాయించాలన్న స్పష్టమైన లక్ష్యం కనిపిస్తోంది. ఇప్పుడు తాజాగా ఇజ్రాయెల్ ఇరాన్‌పై దాడులకు ఉపక్రమించింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్ నగరంలోపలుచోట్ల బాంబు శబ్దాలు వినిపించడంతో ఇరాన్ పౌరులు కకావికలమయ్యారు. ఇదంతా ఈనెల ఒకటవ తేదీ తమపై ప్రయోగించిన క్షిపణిదాడులకు ప్రతీకారంగానే చేసామని ఇజ్రాయెల్ సైన్యం ఐడిఎఫ్‌కూడా ప్రకటించుకుంది. ఈ మూడు దేశాలు ఇప్పుడు యుద్ధభూములుగా మారిపోతున్నా అగ్రరాజ్యాలు మాత్రం చోద్యం చేస్తున్నాయి. పైగా ఎక్కడికక్కడ ఇజ్రాయెల్‌ను ఎగదోసే విధంగానే ప్రకటనలు జారీచేస్తుండటం విచారకరం. ఇరాన్‌పై ఆత్మరక్షణార్థం ఇజ్రాయెల్ దాడులు చేయవచ్చని అమెరికా ఇచ్చిన సంకేతాల మరుక్షణమే ఇజ్రాయెల్ దాడులకుతెగబడింది. పైగా ఐక్యరాజ్యసమితి సూచనలు పెడచెవిన పెట్టింది. అంతర్జాతీయ న్యాయస్థానానికి కూడా వెళ్లే ప్రసక్తేలేదని చెపుతున్న ఇజ్రాయెల్‌కు అమెరికా ఇస్తున్న అండదండలే దీనికంతటికీ కారణం అని నిష్కర్షగా చెప్పవచ్చు. ఇరాన్‌పై దాడుల నేపథ్యంలో మిత్రదేశాలైన పాలస్తీనా, సిరియాలు కూడా అప్రమత్తం అయ్యాయి.

# మధ్యప్రాచ్యంపైనే ఫోకస్!

**గన్ని మోహన్**

తమతమ రక్షణ వ్యవస్థలను బలోపేతంచేస్తున్నాయి.ఇరాన్ రాజధాని టెహ్రాన్‌తోపాటు కరజ్ నగరంలో కూడా ఈపేలుళ్లు సంభవించినట్లు ఇరాన్ ప్రభుత్వ టీవీలే ప్రకటించాయి.అయితేఅమెరికాకు బద్ధశత్రువులుగా మారిన చైనా,రష్యావంటిదేశాలు ఈ ఆకస్మికపరిణామాల్లో జోక్యం చేసుకోకపోవడం విచిత్రంగా ఉంది.హెజ్‌బొల్లా, హమాస్‌లకు మద్దతుగానే ఇరాన్ ఇజ్రాయెల్‌పైకి దాడులకు దిగాల్సినపరిస్థితులు కల్పిస్తోందని ఇరాన్‌గతంలోనే హెచ్చరించింది. ఈ నెల మొదటిరోజునే 180కి పైగా క్షిపణులను ఇజ్రాయెల్‌పైకి పంపించింది. ఈ ఏడాది వరుసగా రెండోసారి ఇరాన్ దాడులుచేసింది. అలాగే గత ఏప్రిల్‌లో కూడా సుమారు వందకుపైగా క్షిపణులను ఇజ్రాయెల్‌పై ప్రయోగించింది. ఈ దాడులను అరికట్టేందుకు ఇజ్రాయెల్ తనవద్ద ఉన్న అన్ని రకాల క్షిపణి నిరోధకవ్యవస్థలను ప్రయోగించింది.ఇరాన్‌పై భూఉపరితలంపై చేసిన దాడులను ఇజ్రాయెల్ సమర్థించుకుంటూ ఐడిఎఫ్ ప్రకటనలిచ్చింది. ఇజ్రాయెల్ ప్రజలు, దేశం పరిరక్షణకు చేయాల్సినంతా చేస్తాం,ఎన్నిదాడులకైనా తెగబడతామని ఐడిఎఫ్ అధికారికంగానే ప్రకటించడాన్ని చూస్తే భవిష్యత్తులో మరిన్నిదాడులు తప్పవని నిరూపితం అవుతోంది. ఈ బాంబుదాడులను ఇజ్రాయెల్ తామేచేసినట్లు ప్రకటించుకున్నా ఏ లక్ష్యంకోసం చేసారన్నది నివేదితం కాలేదు. అలాగే ఎక్కడెక్కడ ఈ దాడులు జరిగాయన్నది కూడా స్పష్టంచేయడంలేదు.నిజానికి ఈ బాంబు దాడులు టెహ్రాన్ సమీపంలోని ఆయుధ స్థావరాలే లక్ష్యంగా కొనసాగినట్లు తెలుస్తోంది. చమురు క్షేత్రాలు, విమానాశ్రయాలపై కూడా దాడులుచేసే అవకాశం ఉందని ఇరాన్ తమ పౌరులను అప్రమత్తం చేసింది. అక్కడితో ఆగకుండా దాడులకు భారీమూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందనికూడా ఇజ్రాయెల్‌ను హెచ్చరించింది. ఇజ్రాయెల్‌కు ఉన్న పటిష్టమైన రక్షణవ్యవస్థ, సైనికవ్యవస్థలు అలాంటి వ్యూహాలే అనుసరిస్తాయి. మొస్సాద్ అయినా ఐడిఎఫ్ అయినా సరే లక్ష్యసాధనకు ప్రాణాలు సైతం పణంగాపెట్టి సాధించుకోవడం రివాజు. ఇటీవలి కాలంలో ఖాసింసులైమానీ నుంచి నస్రల్లా,డెయిస్,సైఫిద్దీన్ ఇలా ఎందరో హమాస్, హెజ్‌బొల్లా నేతలను మట్టుబెట్టడంలో ఇజ్రాయెల్ ప్రత్యేక సైనిక విభాగాలది అందెవేసిన చేయి.



బెంజమిన్ నెతన్యాహు

తాజాగా ఇరాన్‌పై జరుగుతున్న దాడులను పరిగణనలోనికి తీసుకుంటే ఈ దాడులు కేవలం ఈ రెండు దేశాలకు మాత్రమే పరిమితం కావన్నది నిర్ధారణ అవుతోంది. మధ్యప్రాచ్యం మొత్తం అలుముకునే ప్రమాదం ఉంది. అందువల్లనే అటు లెబనాన్, సిరియా,గాజాస్ట్రిప్ దగ్గర్నుంచి ఇప్పటికీ కొనసాగుతున్న రష్యా ఉక్రెయిన్ సైనిక చర్యలవరకూ చూస్తుంటే మరో ప్రపంచ యుద్ధం తప్పదన్న భావన సర్వత్రా వ్యక్తం అవుతోంది. ఈపరిస్థితులను నిరోధించేందుకు అగ్రరాజ్యాలు సైతం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయంటే పరోక్షంగా వాటి మద్దతు కూడా ఈ దేశాలకు ఉందని స్పష్టంఅవుతోంది. అటు నాటోకూటమి కానీ, జి20 దేశాల కూటమి కానీ ఈ దేశాల్లో జరుగుతున్న నరమేధంపై పల్లెత్తు మాటకూడా మాట్లాడకపోవడం చూస్తుంటే తమపట్ల అగ్రరాజ్యాల వివక్ష ఎక్కువేనన్న ఇరాన్, పాలస్తీనా, సిరియాల వాదనలకు బలం చేకూరుతోంది. వీటికితోడు ఈదేశాలపై రోజురోజుకూ పెరుగుతున్న ఆంక్షలుకూడా అగ్రరాజ్యాలపై వీటికి విద్వేష భావం పెరగడానికి కారణం అవుతోంది. దాడులు ప్రతిదాడులు ఇలా చేసుకుంటూపోతుంటే శాంతి, సుస్థిరత ఎక్కడ? అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. పరిస్థితులు చేయి దాటకముందే ఇజ్రా యెల్, ఇరాన్‌లతో సంప్రదింపులు వేగవంతం చేసి సుస్థిర శాంతి వాతావరణం నెలకొల్పాల్సిన బాధ్యత పెద్దన్నల్లాంటి దేశాలకే ఉందని చెప్పకతప్పదు. ●

---

# గంగా 'శుద్ధి'లో జాప్యమెందుకు?

**డా.సునీల్ కుమార్ పోతన**

జాతీయనది గంగా పరిరక్షణ, పునరుజ్జీవనం, కాలుష్యాన్ని సమర్థవంతంగా తగ్గించటం వంటి లక్ష్యాలను సాధించటానికి జూన్ 2014లో కేంద్ర ప్రభుత్వంఆమోదించిన సమీకృత పరిరక్షణమిషన్ 'నమామి గంగే'.ఇది జలశక్తి మంత్రిత్వ పరిధిలోని జలవనరుల, నదుల అభివృద్ధి, గంగా పునరుజ్జీవనం శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతోంది. మునుపటి, ప్రస్తుతం కొనసాగుతున్న కార్యక్రమాలను నది పరివాహక విధానంతో సమగ్ర పద్ధతిలో ఏకీకృతం చేసే లక్ష్యంతో "నమామిగంగే" పథకాన్ని 2015 లో ప్రారంభించారు. గంగా పరివాహకంలోని పట్టణ మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలు, ఘనవ్యర్థాల యాజమాన్యం మెరుగుదల వంటి వివిధ కాలుష్య వనరులను పరిష్కరించటానికి, కాలుష్య నివారణ చర్యల వంటి విభిన్న ప్రమేయాలను కలిగిన మిషన్ ఇది. పర్యావరణ ప్రవాహాలు, జీవవైవిధ్యపరిరక్షణ, అడవులపెంపకం, నదీతీరాల వద్ద సౌకర్యాలు, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచటం, సామర్థ్యం పెంపుదల, పరిశోధన, పర్యవేక్షణతో పాటు ప్రజలకు అవగాహన కలిగించాలి. సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్ 1860 ప్రకారం 2011 ఆగస్టు 12న గంగాశుద్ధి జాతీయ మిషన్ (నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగ -ఎన్ఎంసిజి)ను సొసైటీగా నమోదు చేసారు. ఇది పర్యావరణ (రక్షణ)నిబంధనల చట్టం ప్రకారం ఏర్పడిన నేషనల్ గంగారివర్ బేసిన్ అథారిటీ (ఎన్‌జిఆర్‌బిఏ) అమలు చేసే విభాగంగా పనిచేస్తోంది. ఎన్‌జిఆర్‌బిఏ చట్టం నుండి ఎన్ఎంసిజిని రద్దు చేసి 2016 అక్టోబర్ 7న గంగా నది పునరుజ్జీవనం, రక్షణ, నిర్వహణకు 'జాతీయ గంగా కౌన్సిల్‌'ని ఏర్పాటుచేశారు.గంగశుద్ధి జాతీయ మిషన్ కింద 2024 సెప్టెంబర్30వరకు 482 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. వీటిలో 302 ప్రాజెక్టులు పూర్తి అయ్యాయి. 137 ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయి. 43 ప్రాజెక్టులు టెండరింగ్ దశలో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ, హర్యానా, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్,రాజస్థాన్‌లలో ఉన్నాయి. తెలంగాణలోనూ ఒక ప్రాజెక్ట్ ఉంది. ఈ ప్రాజెక్టులకు నిధులను జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్‌ఏజెన్సీ, ప్రపంచబ్యాంకు, నమామి గంగా ప్రోగ్రాం-1, నమామి గంగా ప్రోగ్రాం-2, నాన్ ఎంఈపి, ఇతర సంస్థలు అందిస్తున్నాయి. రూ. 20,000 కోట్ల బడ్జెట్‌ను గంగా నది, దాని ఉపనదులను పునరుజ్జీవింపజేసేందుకు జూన్ 2014 నుండి 2021 నుండి మార్చి 31వరకు నమామి గంగే మిషన్‌కు కేటాయించారు. కార్యక్రమ ఆవశ్యకత వ్యాప్తిని పరిగణనలోకి తీసుకుని 2026 వరకు రూ.22,500 కోట్ల బడ్జెట్ వ్యయంతో నమామి గంగే మిషన్-2ని భారత ప్రభుత్వం ఆమోదించింది. ఈ మిషన్‌లోని ఐదు ప్రధాన విభాగాలు ఏమిటంటే నిర్మల్ గంగ, అవిరల్ గంగ, జన్ గంగ, జ్ఞాన గంగ, అర్థగంగ. గంగా పరివాహక ప్రాంతంలోరూ.31717 కోట్లు నిధులతో 6196 ఎంఎల్‌డి (ప్రతిరోజు మిలియన్ లీటర్లు) మురుగునీటి శుద్ధి సామర్థ్యం కలిగిన మొత్తం 201 మురుగునీటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులను మంజూరు చేసారు. 5282 కి.మీ. మురుగునీటి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసారు. వీటిలో 116మురుగునీటి ప్రాజెక్టులు (రూ.14652 కోట్లు) విజయవంతంగా పూర్తయ్యాయి. దీనిఫలితంగా 3110.55 ఎంఎల్‌డి మురుగునీటి శుద్ధిసామర్థ్యం, పునరుద్ధరణ సాధ్యమైంది. చర్మశుద్ధి, వస్త్రపరిశ్రమ, ఇతర రంగాలకు ఆర్థికంగా మద్దతు ఇవ్వటానికి, కాలుష్యం తగ్గింపును ప్రోత్సహించటానికి పారిశ్రామిక సమూహాలను గుర్తించింది. ఇప్పటివరకు ఐదు కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్‌ప్లాంట్స్ పారిశ్రామిక ప్రాజెక్టులను మంజూరు చేసింది. జజ్మౌలో (20 ఎంఎల్‌డి), బాంథర్‌లో (4.5 ఎంఎల్‌డి), ఉన్నావ్‌లో (2.65 ఎంఎల్‌డి), మథురలో (6.25 ఎంఎల్‌డి), గోరఖ్‌పూర్‌లో (7.5 ఎంఎల్‌డి) ఉన్నాయి. మథుర, జజ్మౌటానరీ క్లస్టర్‌లో నిర్మాణం పూర్తయింది. చేతితో అలాగే సెన్సార్ల ఆధారిత రియల్ టైమ్ సిస్టమ్‌ను ఉపయోగించి గంగా నది నీటి నాణ్యత పర్యవేక్షణను నిర్వహిస్తున్నారు. జాతీయ కాలుష్య నియంత్రణ మండలి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డుల ద్వారా 97ప్రదేశాలలో నీటి నాణ్యతను పర్యవేక్షిస్తుంది.



76స్టేషన్లలో రియల్ టైమ్ నీటినాణ్యత పర్యవేక్షణ వ్యవస్థలను ఉపయోగించి డేటాను క్రోడీకరిస్తున్నారు. గంగా నది పరివాహకంలోని గుర్తించిన ప్రాంతాలలో కనీస పర్యావరణ ప్రవాహాలను నిర్వహించాలని అక్టోబర్ 2018 కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. తాగునీరు, పారిశుద్ధ నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో ఐదు గంగా ప్రవాహ రాష్ట్రాలలో 4507 గ్రామాలను గుర్తించింది. ఈ గ్రామాలలో దాదాపు 14 లక్షల స్వతంత్ర గృహ మరుగుదొడ్ల నిర్మాణం కోసం రూ.829 కోట్లు విడుదల చేసింది. ఈ గ్రామాలన్నీ బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించబడ్డాయి. గంగా పరివాహక గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణను చేపట్టటానికి రూ.124 కోట్లను విడుదల చేసింది. గ్రామాల నుండి నదిలోకి ప్రవహించే కలుషిత నీటిసమస్యను పరిష్కరించటానికి గ్రామాలలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచింది. గంగా నది పరివాహక ప్రాంతాల్లో జీవవైవిధ్యం నెలకొల్పటం గంగా పునరుజ్జీవన జాతీయ మిషన్ దీర్ఘకాలికలక్ష్యం. నది పరివాహక ప్రాంతాల్లో ఎంపిక చేయబడిన స్థానిక,అంతరించిపోతున్న జీవవైవిధ్య ఆచరణీయ జనాభాను పునరుద్ధరించటం, తద్వారా పూర్తి చారిత్రక పరిధిని ఆక్రమించి, గంగా నది పర్యావరణ వ్యవస్థల సమగ్రతను కాపాడుకోవటంలో జీవజాలం తమ పాత్రను నిర్వర్తిస్తాయి. అటవీ పరిశోధనా సంస్థ/ఇండియన్ కౌన్సిల్ ఆఫ్‌ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సహాయంతో 2015-16లో గంగానది పొడవునా అడవుల పెంపకంకోసం శాస్త్రీయ ప్రణాళికను రూపొందించారు. డెహ్రాడూన్‌లోని ఫారెస్ట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎఫ్‌ఆర్‌ఐ) రూపొందించిన "ఫోర్స్ట్రి ఇంటర్వెన్షన్స్ ఫర్ గంగా" అనే ఈ సమగ్ర ప్రణాళిక నివేదిక ఆధారంగా పనులను చేపట్టారు. ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో మొత్తం 1.34 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో గంగా నది ఒడ్డున రూ.2.293.73 కోట్ల అంచనా వ్యయంతో అడవులను పెంచుతున్నారు. చిత్తడి నేల పరిరక్షణ కూడా 'నమామి గంగే'లో అంతర్భాగం. భారతదేశంలోని మొత్తం 75 రామ్‌సర్ (చిత్తడి నేలలు) సైట్‌లు ఉండగా గంగా పరివాహక ప్రాంతాల్లో 23ఉన్నాయి. నమామి గంగే కార్యక్రమం కింద చిత్తడి నేలల పరిరక్షణకు రూ.12.54 కోట్లతో నాలుగు ప్రాజెక్టులను మంజూరు చేసారు. వైవిధ్యభరితమైన పరిశోధన, శాస్త్రీయ మ్యాపింగ్,అధ్యయనాలు, సాక్ష్యం-ఆధారిత విధాన సూత్రీకరణకు నమామి గంగా జ్ఞాన్ గంగా కృషి చేస్తోంది. లైడార్ మ్యాపింగ్, జిఐఎస్, రిమోట్ సెన్సింగ్ తదితరఅంశాల్లో పరిశోధనలను ప్రోత్సహిస్తోంది. గంగా నాలెడ్జ్ సెంటర్ కింద వివిధ ప్రాజెక్టులున్నాయి.గంగా నది పరివాహకాలకు సంబంధించిన విభిన్న డేటా సెట్‌ల విశ్లేషణ, మోడలింగ్‌తో సహా జ్ఞానవనరులను సృష్టించటం, నిర్వహించటం, కొత్తఆలోచనల అవసరం, లక్ష్య పరిశోధనకు మద్దతు ఇవ్వటం ద్వారా పరిశోధన ఆవిష్కరణలను రూపొందించటం, ప్రోత్సహించటం,జాతీయ, అంతర్జాతీయ పేరున్న విశ్వవిద్యాలయాలు/సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు,ఎన్‌జిఓలతో పబ్లిక్ ప్రమేయ నిర్మాణ భాగస్వామ్యాల ద్వారా పరిశోధనలు చేయించటం గంగా జ్ఞాన కేంద్రాల ప్రధాన లక్ష్యాలు. సంప్రదాయ, స్థానిక జ్ఞానాన్ని నిరంతరం ప్రతిబింబిస్తూనే అత్యాధునికమైన శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉత్పత్తిచేసే సంస్థల్లో జికెసి ఒకటిగాఉంది. ప్రచురణలు, ఆన్‌లైన్,మల్టీమీడియా ఉత్పత్తులు, వర్చువల్ డేటా బేస్‌లు, ఈ-లైబ్రరీ నిర్వహణను ప్రోత్సహిస్తోంది. ఎంపిక చేసిన నగరాల్లో కుంట/చెరువుల పునరుజ్జీవన పనులు, ఘాట్‌లు, స్మశానవాటిక అభివృద్ధికి నదితీరప్రాంత అభివృద్ధి సంస్థ కృషిచేస్తోంది. ఈ ప్రాజెక్టుల కింద 238 ఘాట్‌లు, 63స్మశాన వాటికలు,తొమ్మిది కుంటలు/చెరువుల పునరుద్ధరణకు నిధులు మంజూరయ్యాయి.వాటిలో 208 ఘాట్‌లు, 53స్మశాన వాటికలు, తొమ్మిది కుంటలను నిర్మించారు.నది పునరుజ్జీవనాన్ని ప్రోత్సహించటానికి, వివిధ భౌగోళికాల ప్రాంతాల రక్షణకు వాటాదారులతో నిమగ్నమై ఎన్ ఎంసిజి పనిచేస్తోంది. ప్రకృతి-సమాజం మధ్య, ప్రజలు- నదుల అనుసంధానాన్ని బలోపేతం చేయటం లక్ష్యంగా అర్థ గంగా కార్యక్రమాన్ని 2019లో ప్రారంభించారు. నది ప్రాచీన వైభవాన్ని పునరుద్ధరించటంలో ఇది దోహదపడుతుంది. ●

# మహారాష్ట్ర ఎన్నికల్లో పోటీకి ఆప్ దూరం

## ఎంవిఎ అభ్యర్థులకు మద్దతుగా కేజ్రీవాల్ ప్రచారం



**న్యూఢిల్లీ,అక్టోబరు 26:** ఆమ్ ఆద్మీపార్టీ ఈసారి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయ కూడదని నిర్ణయించింది. అందుకుబదులుగా ఆమ్ ఆద్మీపార్టీ మహావికాస్ అఘాడి సంకీర్ణ కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేస్తుందని వెల్లడించింది. తమ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ స్వయంగా ప్రచారంచేస్తారని పార్టీ నేత ఎంపిసంజయ్‌సింగ్ శనివారం తెలిపారు. ఎంవిఎ కూటమిలో భాగంగా ఉద్ధవ్ శివసేన, శరద్‌పవార్ ఎన్‌సీపీ, కాంగ్రెస్ పార్టీలున్న సంగతి తెలిసిందే. తమ పార్టీనేషనల్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఎంవిఎ అభ్యర్థుల విజయంకోసం ప్రచారం చేస్తారని సంజయ్‌సింగ్ తెలిపారు. ఆప్ సమాచారమేరకు శివసేన యుబిటి, ఎన్‌సిపి ఎస్పీలు రెండూ కూడా అరవింద్ కేజ్రీవాల్ ప్రచారం కోసం సంప్రదించారని చెపుతున్నారు. కేజ్రీవాల్ అటు జార్ఖండ్‌లోని హేమంత్‌సోరెన్ అధికార పార్టీతరఫున ప్రచారం చేయనున్నట్లు సంజయ్ సింగ్ తెలిపారు. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్రలో పోలింగ్ నవంబరు 20వ తేదీజరుగుతుంది. జార్ఖండ్‌లోపోలింగ్ రెండు విడతలుగా జరుగుతుంది. నవంబరు 13,20 తేదీల్లో జరుగుతుంది. రెండురాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు నవంబరు 23వ తేదీనే జరు గుతుంది. అదేరోజు ఫలితాలు వెల్లడిస్తారు. ఆప్ ఎంవిఎ కూటమి పార్టీలు ఇండియాలో భాగస్వా ములుగా ఉన్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు బిజెపిని ఢీకొట్టేందుకు బలంగా ఏర్ప డ్డాయి. ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీ, గుజరాత్, హర్యా నాల్లో లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్‌తో పొత్తులు కుదుర్చుకుంది. పంజాబ్‌లో మాత్రం ఆప్ సొం తంగా పోటీచేసి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. హర్యానాలో కూడా స్వతంత్రంగానే పోటీచేసి ఒక్కసీటు కూడా సాధించలేక పో యింది. ఎంవి ఎలో కాంగ్రెస్ కూడా భాగస్వామి. అలాగే జార్ఖం డ్‌లో అధి కారంలో ఉన్న కూటమి లో కూడా భాగస్వామిగా ఉన్న సంగతి తెలిసిందే.

### జార్ఖండ్ ఎన్నికల ప్రచారకర్తగా ఎంఎస్‌ధోని



**రాంచి:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు బ్రాండ్ అంబాసిడర్‌గా భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ వ్యవహరించనున్నారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి రవికుమార్ ఈ సమాచారం వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమంలో తన ఫోటోను ఈసీ వినియోగించుకునేందుకు ధోని సమ్మతి తెలిపారు. ఇతర వివరాలపై త్వరలోనే ఆయనతో సంప్రదింపులు జరుపుతామని, ఓటర్లలో ఓటుహక్కుపై చైతన్యం కలిగించేందుకు ధోనీ కృషిచేస్తారని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. స్వీప్ అంటే సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్‌లో భాగంగా ఓటర్లలో అవగాహన పెంచేందుకు ధోనీ కృషిచేస్తారు. మొత్తం 81 స్థానాలకు నవంబరు 13,20న ఎన్నికలు జరుగుతాయి. నవంబరు 23న ఎన్నికల ఫలితాలు వెల్లడి అవుతాయి. శుక్రవారంతో నామినేషన్ల ప్రక్రియ కూడా పూర్తయింది.



# బంగ్లాదేశ్‌లో రోడ్లన్నీ జనసంద్రం

## హిందువుల భారీ ర్యాలీ

**ఢాకా, అక్టోబరు 26:** రాజకీయ అనిశ్చితి కొన సాగుతోన్న బంగ్లాదేశ్‌లో హిందువులు భారీ స్థాయిలో ర్యాలీ నిర్వహించారు. మైనారిటీల హక్కుల పరిరక్షణ కోసం వేలాదిమంది వీధుల్లోకి వచ్చారు. చట్టోగ్రామ్‌లో సనాతన జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. అలాగే మహ్మద్ యూనస్ సారథ్యంలోని తాత్కాలిక ప్రభుత్వం ముందు పలు డిమాండ్లు ఉంచారు. ఈ మేరకు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో తాత్కాలిక ప్రభుత్వం ముందు ఎనిమిది డిమాండ్లు ఉంచారు. వాటిని నెరవేర్చే వరకు వీధుల్లో తమ నిరసన కొనసాగుతుందని కొందరు హిందూ ఉద్యమకారులు పేర్కొన్నారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కొద్ది నెలల క్రితం బంగ్లాలో హింసాత్మక ఘర్షణలు జరిగాయి. దాంతో అప్పుడు షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ అధికారాన్ని కోల్పోయింది. హసీనా రాజీనామా చేసి, దేశాన్ని విడిచి భారత్‌కు ఆశ్రయం చాల్సి వచ్చింది.

ఎన్నికలు జరిగే వరకు యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం పాలన కొనసాగిస్తోంది.

# పోటీ కొత్త, పోరాటం కొత్తకాదు..

## వయనాడ్ ప్రజలనుద్దేశించి ప్రియాంకగాంధీ ఎమోషనల్ పోస్ట్

**తిరువనంతపురం, అక్టోబరు 26:** ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి అరంగేట్రం చేసిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వయనాడ్ ఉప ఎన్నిక పోరుకు సిద్ధమవుతున్నారు. ఇటీవలే ఆ లోక్‌సభ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా వయనాడ్ నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి ఓ భావోద్వేగ భరిత పోస్టుచేశారు. ఎన్నికల్లో పోటీ కొత్తేమో గానీ, ప్రజల తరఫున పోరాటం తనకు కొత్తేమీ కాదన్నారు. కొన్నినెల క్రితం, నేను మా సోదరుడు రాహుల్‌తో కలిసి ముండక్కై, చూరామల వెళ్లాను. కొండచరియలు విరిగిపడటంతో ప్రకృతి సృష్టించిన భీభత్సం కారణంగా మీరు ఎదుర్కొన్న నష్టాన్ని, సర్వంకోల్పోయిన మీ ఆవేదనను కళ్లారా చూశా. పిల్లలను కోల్పోయిన



తల్లులు, కుటుంబాన్ని కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారులను చూశా. ఆ చీకటి రోజుల నుంచి బయటపడి నవశక్తితో మీరు ముందుకు కదిలిన తీరు స్ఫూర్తిదాయకం. నిస్సహాయ స్థితిలోనూ తోటివారి కోసం మీరు పడిన ఆరాటం మానవత్వానికి నిలువెత్తు నిద ర్శనం. ఆ విపత్తి సమయంలో మీరు చూపించిన అచంచలమైన ధైర్యసాహసాలే ఈ రోజు నాలో స్ఫూర్తిని నింపాయి. మీ తరఫున పార్లమెంటులో ప్రాతినిథ్యం వహించే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా. నా సోదరుడికి మీరు ఎంతో ప్రేమను, అభిమానాన్ని పంచారు. అదే ప్రేమను నాపైనా కురిపిస్తారని ఆశిస్తున్నా. చట్టసభల్లో మీ గళాన్ని వినిపించే అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నా. చిన్నారుల భావి భవిష్యత్తు, మహిళల శ్రేయస్సు కోసం నా శక్తికి మించి కృషి చేస్తానని మాటిస్తున్నా. ప్రజాప్రతినిధిగా పోటీ చేసే ఈ ప్రయాణం నాకు కొత్త కావచ్చు. ఈ ప్రయాణంలో మీరంతా నాకు మార్గదర్శకంగా నిలుస్తారని ఆశిస్తున్నా అని ప్రియాంకగాంధీ రాసుకొచ్చారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసి రాహుల్‌గాంధీ, సిపిఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.6లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొం దారు. రాహుల్ రాజీనామాతో జరుగుతోన్న ఉప ఎన్నికలో ప్రియాంకగాంధీ కాంగ్రెస్ తరఫున పోటీకి దిగారు. కేరళలో పాలక్కాడ్, చెలక్కర అసెంబ్లీ స్థానాలతో పాటు వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల నవంబర్ 13న జరగనుంది. నవంబర్ 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# మాస్కో జైలులో రహస్య సొరంగం..

## సినిమా ఫక్కీలో ఖైదీలు పరార్



**మాస్కో, అక్టోబరు 26:** సినీ ఫక్కీలో కొందరు ఖైదీలు జైలు నుంచి పారిపోయారు. ఒక రహస్య టన్నెల్ నుంచి వారు తప్పించుకున్నారు. రష్యా రాజధాని మాస్కోకు 300 కి.మీ. దూరంలో ఉన్న లిపెట్స్క్ ప్రాంతంలో ఈ ఘటన వెలుగుచూసింది. సాధారణ తనిఖీల్లో భాగంగా అధికారులు జైలులో భూగర్భ సొరంగాన్ని గుర్తించారు. దాంతో వెంటనే ఆ జైలులో ఎంత మంది శిక్ష అనుభవిస్తున్నారో లెక్క తీశారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఆరుగురు ఖైదీలు పారిపోయినట్లు గుర్తించామని తెలిపారు. దాంతో పోలీసులు వారి కోసం గాలంపు తీవ్రం చేశారు. రష్యాలో నేరాలకు పాల్పడిన వారిపై త్వరితంగా విచారణ జరిపి జైళ్లకు పంపిస్తారు. అయితే రెండేళ్ల క్రితం ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలైన దగ్గరి నుంచి ఆ సంఖ్య తగ్గుతూ వస్తోంది. యుద్ధరంగంలో ఉక్రెయిన్‌తో పోరాడేందుకు రష్యా సైన్యం వారిని నియమించడమే అందుకు కారణం. ఇదిలా ఉంటే రష్యాలో జైళ్ల నుంచి ఖైదీలు తప్పించుకోవడం చాలా అరుదు. ఒకవేళ వారు పారిపోయినా రోజుల్లోనే పట్టుబడతారని తెలుస్తోంది.



# మూడువేల ఔషధాలకు నాణ్యతా పరీక్షలు

## 49 మందులు ప్రమాదకరమని తేల్చిన సిడిఎస్‌సిఒ

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** ఔషధ నాణ్యతాపరీక్షల్లో సెప్టెంబరునెల నివేదికలప్రకారంచూస్తే మొత్తం 49 ఔషధ ఉత్పత్తులు ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా లేవని కేంద్ర ఔషధనియంత్రణ సంస్థ ప్రకటించింది. మూడువేల ఔషధాలను పరీక్షిస్తే 49 ఔషధ ఉత్పత్తులు అవసైన ప్రమాణాలకు అనుగుణంగా లేవని వెల్లడించింది. నాణ్యతాపరీక్షలో విఫలమైన మందుల జాబితాలో లైఫ్ మ్యాక్స్ క్యాన్సర్ ల్యాబ్స్ తయారుచేసే కాల్షియం 500 ఎంజి, విటమిన్‌డి 250 ఐయు టాబ్లెట్స్‌తోపాటు ఇతర మందులున్నాయని తెలిపింది. హిందూస్థాన్‌యాంటి బయాటిక్స్ తయారుచేసే మెట్రోనిడాజోల్ ట్యాబ్లెట్స్ రెయిన్‌బో లైఫ్ సైన్సెస్ ఉత్పత్తి చేసే డోంపెరిడోన్ మాత్రలు, పుష్కర్‌ఫార్మా తయారుచేసే ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లుకూడా నాణ్యంగా లేవని సిడిఎస్‌సిఒ తెలిపింది. స్విస్ బయోటెక్ పేరెంటల్స్‌కు చెందిన మెట్‌ఫార్మిన్ ఆల్కెమ్ ల్యాబ్స్‌కు చెందిన పాన్ 40 కర్ణాటక యాంటి బయాటిక్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ ఉత్పత్తి చేసే పారాసిటమాల్ మాత్రలతోపాటు డైక్లోఫినాక్ సోడియం ట్యాబ్లెట్లలో కూడా నాణ్యత సమస్యలు ఉన్నాయని ప్రత్యేకించి ప్రస్తావించింది. నకిలీ కంపెనీలు తయారుచేసిన నాలుగు ఔషధాలు కలుషితమైనవని గుర్తించినట్లు సిడిఎస్‌సిఒ తెలిపింది ప్రామాణికంగా లేని మందులను బ్యాచ్‌లవారీగా రీకాల్ చేస్తామని,ప్రజల ఆరోగ్యభద్రకు భరోసా ఇచ్చేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు వివరించింది.పరీక్షించిన అన్ని ఔషధాల్లో కేవలం ఒకటి శాతం మాత్రమే నాణ్యతా ప్రమాణాలను అందుకోవడంలో విఫలం అయ్యాయని సిడిఎస్‌సిఒ చీఫ్ రాజీవ్‌సింగ్ రఘువంశీ తెలిపారు.కఠినమైన పర్యవేక్షణ చేస్తున్నామని నాణ్యతలేని ఔషధఉత్పత్తులను సమర్థవంతంగా నియంత్రిస్తున్నామని ఆయన చెప్పారు.

# ట్రిమ్మింగ్ కోసం బార్బర్‌షాపులో రాహుల్

**న్యూఢిల్లీ,అక్టోబరు 26:** లోక్‌సభలోప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒక సామాన్య బార్బర్ షాపునకు వెళ్లి ట్రిమ్మింగ్ చేయించుకున్నాడు. బార్బర్‌షాప్‌లోకి వెళ్లి గడ్డం ట్రిమ్మింగ్ చేయమంటూ సీటులో కూర్చున్నాడు. ఎప్పుడూ టివిలు ఇతర వార్తాపత్రికల్లో కనిపించే రాహుల్ ఊహించని విధంగా తన షాప్‌నకు రావడంతో ఈ బార్బర్ ఆశ్చర్యపోయాడు. విపరీతంగా టెన్షన్ పడ్డాడు. వణుకుతున్న చేతులతో ట్రిమ్మింగ్‌చేసాడు. పశ్చిమఢిల్లీలోని ఉత్తమ్‌నగర్ ఏరియాలో ఉన్న క్లాసిక్ హెయిర్‌సెలూన్‌కు వెళ్లాడు. బార్బర్ అజిత్‌తో మాట్లాడి ఆతడి సాదకబాధకాలు కలలు ఆశయాలగురించి తెలుసుకున్నారు. నెలకు రూ.14వేలునుంచి రూ.15 వేలమధ్య వస్తాయని, ఒక వ్యక్తి 15 వేలల్లో ఏం ఆదాచేస్తాడు ఏమీ మిగలదు కదా అని రాహుల్ అన్నాడు. ఇల్లు గడవడానికి, షాప్ రెంట్‌కే సరిపోతున్నాయని అజిత్ చెప్పాడు. ఇంటి అద్దె



ఎంతని రాహుల్‌ప్రశ్నించగా అద్దె రూ.2500 అని తాను దివ్యాంగుడిన ఇకావడంతో ప్రభుత్వం నుంచి వచ్చే రూ.2500ను అద్దెకు చెల్లిస్తున్నట్లు చెప్పాడు. షాప్ పెట్టినపుడు మాభవిష్యతు మెరుగవుతుందని ఆశించామని, ఎంతో కష్టపడి పని చేస్తున్నానని, కానీ మేం ఇంకా ఇక్కడే ఉన్నాం అని అజిత్ అన్నాడు. తన భార్య హార్ట్‌పేషెంట్ అని కూడా వాపోయాడు. నిరుపేదలైన మాకు అండగా నిలిచేందుకు కనీసం ఈ వ్యక్తి అయినా ఉన్నారు. లేదంటే ఈ ప్రపంచంలో మమ్మల్ని ఎవరు పట్టించుకుంటారు రాహుల్‌జీని కలవడం నాకు ఎంతో సంతోషంగా ఉందని అజిత్ అన్నాడు. కాగా ట్రిమ్మింగ్ పూర్తయిన అనంతరం షాప్‌నుంచి బయటకు వెళ్లేముందు బార్బర్ అజిత్‌ను రాహుల్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. దీనితో అజిత్ కళ్లు ఒక్కసారిగా చెమర్చాయి. రాహుల్‌తోపాటు బయటకువెళ్లి వీడ్కోలు చెప్పాడు. ఇక ట్రిమ్మింగ్ చేస్తున్న సమయంలో అజిత్ చేతులు టెన్షన్‌తో వణికాయి. దీనితో ఆతడి చేయిపట్టుకుని టెన్షన్ పడొద్దని, ఆందోళన వద్దు అని రాహుల్ అన్నారు. ఔను సార్ బాగా ఒత్తిడిగా ఉందని ఆతడు చెప్పాడు. బార్బర్ అజిత్ భాయ్ మాట్లాడిన నాలుగు మాటలు ఆతడి కన్నీళ్లు నేడు దేశంలో కష్టపడి పని చేసే ప్రతి పేద, మధ్యతరగతి వ్యక్తుల గాథలను చాటి చెపుతున్నాయని ఎక్స్‌వేదికగా రాహుల్ గాంధీ రాసుకొచ్చారు.

# పెళ్లికి ఒత్తిడిచేసిందని ప్రియురాలి హత్య



**న్యూఢిల్లీ,అక్టోబరు 26:** పెళ్లిచేసుకుంటానని నమ్మించి ఏడునెలల గర్భవతిని చేసిన ప్రియుడు ఆమెను దారుణంగా కడతేర్చాడు. 19 ఏళ్ల సోని అనే యువతి ఢిల్లీలోని నాంగ్లోయి ప్రాంతానికి చెందిన ఆమె సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. ఆరువేల మందికిపైగా ఆమెకు ఫాలోవర్లు ఉన్నారు. ఆమెకు సంబంధించిన అనేక ఫోటోలు, విడియోలు కూడా ఆమె పోస్టుచేసింది. ఆమె తనతోపాటు ఉన్న బాయ్‌ఫ్రెండ్ సంజు ఆకా సలీమ్‌తో ఉన్న ఫోటోలు కూడా పోస్టుచేసిందని పోలీసులు తెలిపారు. అలాగే ఆమె ప్రియుడు సలీమ్‌కూడా ఆమెతో ఉన్న ఫోటోలను ఇన్‌స్టాలో పోస్టుచేసాడు. సోని కుటుంబసభ్యులకు ఈ సమాచారం తెలిసి ఎవరని ప్రశ్నించినపుడల్లా ఒక భూతం అని సమాధానం ఇచ్చేదని పోలీసులు చెప్పారు. ఏడునెలల గర్భవతి అయిన సోనిని అబార్షన్ చేయించుకోవాలని సలీమ్ ఒత్తిడి తెస్తున్నాడు. ఇదే విషయమై ఇద్దరిమధ్య అనేక సార్లు వాగ్వాదాలు కూడా జరిగాయి. చివరకు గత సోమవారం సోని సలీమ్‌ను కలిసేందుకు తన ఇంటి నుండి కొన్ని వస్తువులు కూడా తీసుకుని బయలుదేరి వెళ్లింది. సలీమ్ మరో ఇద్దరు ఆతడి స్నేహితులు కలిసి సోనిని హర్యానాలోని రోహ్‌తక్‌కు తీసుకెళ్లారు.అక్కడే ఆమెను హత్య చేసి ఆమె మృతదేహాన్ని కూడా ఖననం చేసేసారు. ఈకేసులో సలీమ్‌తోపాటు ఆతడి స్నేహితుల్లో ఒకరిని అరెస్టు చేసారు. మరొకడు పరారీలో ఉన్నాడని, త్వరలోనే ఆతడిని కూడా అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు.


# చట్టబద్ధత లేని భారతీయులను వెనక్కి పంపిన అమెరికా



**వాషింగ్టన్, అక్టోబరు 26:** అమెరికాలో అక్రమ వలసదారులను నియంత్రించాలని యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ ప్రయత్నిస్తున్నది. ఇందులో భాగంగా తమ దేశంలో అక్రమంగా ఉంటున్న భారతీయులను వెనక్కి పంపించినట్లు డిహెచ్‌ఎస్ పేర్కొంది. అక్టోబర్ 22న ప్రత్యేక విమానంలో వీరిని భారత్‌కు పంపినట్లు తెలిపింది. భారత ప్రభుత్వ సహకారంతోనే ఈ చర్యలు చేపట్టినట్లు అమెరికా వెల్లడించింది. చట్టబద్ధత లేకుండా అమెరికాలు ఉంటున్న భారతీయ పౌరులను వెనక్కి పంపాలని నిర్ణయించుకున్నాం. వలస వచ్చిన ప్రజలు స్మగ్లర్ల చేతిలో బందీలు కాకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నాం అని డిహెచ్‌ఎస్ సీనియర్ అధికారి క్రిస్టీ ఎ.కనెగాల్లో పేర్కొన్నారు. గత జూన్ నెలలో ది బోర్డర్ ప్రెసిడెన్షియల్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం అమెరికా నైరుతి సరిహద్దుల్లో అనధికార వలసలు 55 శాతం తగ్గినట్లు డిహెచ్‌ఎస్ గుర్తించింది. ఈ క్రమంలోనే 2024 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 1,60,000 మంది అక్రమ వలసదారులను వెనక్కి పంపినట్లు తెలిపింది. 495కు పైగా ప్రత్యేక విమానాల్లో 145 దేశాలకు చెందిన వలసదారులను వెనక్కి పంపింది. వీరిలో భారత్‌తోపాటు కొలంబియా, ఈక్వెడార్, పెరూ, ఈజిప్ట్, మారిటానియా, సెనెగల్, ఉజ్బెకిస్థాన్, చైనా దేశాల పౌరలు ఉన్నారు. ఈ చర్యలు కఠినమైన సరిహద్దు సమస్యలను పరిష్కరించడం, అక్రమ వలసలను నియంత్రించడంతో పాటు చట్టబద్ధమైన వలసల మార్గాలను ప్రోత్సహించేందుకేనని అమెరికా వెల్లడించింది.

# జెఇఇకి సిద్ధం కాలేకపోతున్నానని యువతి ఆత్మహత్య

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** ఐఐటి జాయింట్ ఎంట్రన్స్ పరీక్షల్లో ప్రవేశం సాధించలేకపోయానన్న బాధతో ఢిల్లీలోని ఓఖ్లా ప్రాంతానికి చెందిన 17 ఏళ్ల యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఒక స్యూసైడ్‌నోట్‌ను కూడా ఆప్రాంతంలో వదిలిందని పోలీసులు చెప్పారు. ఐఐటి జెఇఇలో అనుకున్న లక్ష్యం సాధించలేకపోయానని ఆ లేఖలో ఉన్నట్లు తెలిపింది. పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఉదయం 11.25గంటలకు కాల్ వచ్చిందని, 17ఏళ్ల యువత ఓఖ్లా మెయిన్‌మార్కెట్‌లోని ఒక భవనం ఏడో అంతస్తునుంచి దూకి చనిపోయినట్లు తెలిపారన్నారు. జామియా నగర్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది వెంటనే ఆప్రాంతానికివెళ్లి పరిశీలనచేసారు. 12 తరగతి పాస్ అయిన ఆమె జెఇఇకి సిద్ధం అవుతున్నట్లు తెలిపారు.



చదువులో ఉన్న ఒత్తిడి వల్లనే తాను అనుకున్న అంచనాలకు వెళ్లలేకపోతున్నానని అందుకే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు వెల్లడించింది. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023 సెక్షన్ 194 ప్రకారం కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# టివికి లారెన్స్ ఇంటర్వ్యూ: పోలీసు అధికారులపై చర్యలు



**చండీగఢ్, అక్టోబరు 26:** బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌పై బెదిరింపులు, మహారాష్ట్ర రాజకీయ నేత బాబా సిద్ధిఖీ హత్య వంటి కారణాలతో దేశవ్యాప్తంగా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరు మారుమోగుతోంది. అయితే అతడికి సంబంధించిన వ్యవహారంలో ఇద్దరు డిఎస్పీలు సహా ఏడుగురు పోలీసులు సస్పెండ్ అయ్యారు. అతడు కస్టడీలో ఉన్న సమయంలో టివి ఇంటర్వ్యూకు అనుమతించినందుకు అక్కడి అధికారులపై పంజాబ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 2023 మార్చిలో ఒక టివి ఛానల్‌లో లారెన్స్‌కు సంబంధించిన రెండు ఇంటర్వ్యూలు ప్రసారం అయ్యాయి. ఈ వ్యవహారంపై పంజాబ్, హర్యానా కోర్టు సిట్‌ను ఏర్పాటు చేసింది. పంజాబ్‌లోని జైలు నుంచి వీడియో కాల్ ద్వారా ఒక ఇంటర్వ్యూ ఇచ్చాడని సిట్ గుర్తించింది. పంజాబ్ సింగర్ సిద్ధూ మూసేవాలా హత్య నేపథ్యంలో ఇది ప్రసారమైంది. దాంతో గ్యాంగ్‌స్టర్‌తో పోలీసులు చేతులు కలిపారంటూ అప్పట్లో మూసేవాలా తండ్రి ఆరోపించారు. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ కొన్నేళ్లుగా జైల్లోనే ఉంటున్నాడు. బ్యారక్‌ల్లోకి అక్రమంగా వచ్చే సెల్‌ఫోన్ల ద్వారా అనుచరులతో నిరంతరం టచ్‌లో ఉంటూ హత్యలకు ప్రణాళికలు రచిస్తున్నాడనే ఆరోపణలున్నాయి. సిద్ధూ మూసేవాలా, బాబా సిద్దిఖీపై దాడులు ఈ విధంగానే చేసినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య విషయం గురించి మాట్లాడుతూ కెనడియన్లకు సంబంధించిన సమాచారాన్ని భారత దౌత్యవేత్తలు సేకరించారని, వాటిని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు అందచేశారని ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే.

# ఎఐసిసి అధ్యక్షుడుగా రెండేళ్లు పూర్తిచేసుకున్న ఖర్గే

## రాహుల్, ప్రియాంక, కాంగ్రెస్ నేతల ప్రశంసలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడిగా మల్లిఖార్జున్‌ఖర్గే రెండేళ్లు విజయం తంగాపూర్తి చేసుకున్నందుకుగాను కాంగ్రెస్ శ్రేణులు అభినందనలు తెలిపాయి. లోక్‌సభలో ఇండియా కూటమి నాయకుడురాహుల్ గాంధీ ఖర్గే నివాసానికివెళ్లి అభినందనలు తెలిపారు. ఆయన తోపాటు సీనియర్ పార్టీనాయకులు అజయ్ మాకెన్, రాజీవ్‌శుక్లాలు కూడా ఖర్గేనివాసానికి వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ చీఫ్‌చేత ఒక కేక్‌ను కట్‌చేయించి ఈసందర్భంగా వేడుక నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడుగా ఖర్గే తనపదవీకాలంలోపార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేసారని నాయకులు ప్రశంసించారు. న్యాయయోధాగా ఆయన్ను కీర్తిం చారు. రాజ్యాంగ పరిరక్షణ లోను, ప్రజల శ్రేయ స్సు కోసం మల్లి ఖార్జున్ ఖర్గే నిరం తరం పనిచేసారని కాం గ్రెస్ ప్రధాన కార్యదర్శి వాయనాడు అభ్యర్థి ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. ప్రతికాంగ్రెస్ కార్యకర్తకు ఖర్గే దశాబ్దాల పార్టీ సేవలు స్ఫూర్తి దాయ కంగా నిలుస్తాయన్నారు. పార్టీ సంస్థా గత వ్యవహారాల కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఖర్గేను కలిసి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షునిగా రెండేళ్ల కాలం పూర్తిచేసుకున్న ఖర్గేజీ మాతరానికి స్ఫూర్తి నిచ్చే నాయకుడని అన్నారు. బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ భావజాలాన్ని ఎదు ర్కొనేందుకు ఖర్గే, రాహుల్‌జీ నాయకత్వంలో మరింతగా ముందుకుపోతామ న్నారు. ఐదుద శాబ్దాల ఆయన అనుభవం పార్టీకేడర్‌కు ఎంతో ప్రేరణ ఇస్తుందని ఖర్గే నేతృత్వంలో పార్టీలోపని చేయడం తనకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు వేణుగోపాల్ తెలిపారు. రానున్నరోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింతగా శక్తివంతం అవుతుందని ఆయన అన్నారు.



# మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు హస్తం కసరత్తులు

## 23 మందితో రెండో జాబితా విడుదల



**ముంబయి, అక్టోబరు 26:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్‌పార్టీ 23 మందితో రెండో జాబితానుప్రకటించింది. ఈ జాబితాతో కాంగ్రెస్ పార్టీ మొత్తం 71మంది అభ్యర్థులను ప్రకటించినట్లయింది. పోలింగ్ నవంబరు 20వ తేదీ జర గనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఎంవిఎ కూటమిలో భాగస్వామిగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. రెండోజాబితాలో కొందరు కొత్త అభ్యర్థులు కూడా ఉన్నారు. ముగ్గురు మహిలలు ఒకే ఒక్క సిట్టింగ్ ఎమ్మెల్యే కైలాష్ గోరంట్యాల్ జల్నానుంచి మళ్లీ పోటీచేస్తున్నారు. సుమారు 13 మంది విదర్భ నుంచే ఉన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఈప్రాంతంలో పట్టుసాధించి మెజార్టీ సీట్లను రాబట్టాలని చూస్తోంది. వివాదాస్పదంగా ఉన్న నాగ్‌పూర్ సౌత్ స్థానంకాంగ్రెస్, ఎంవిఎ మిత్రపక్షం శివసేనమధ్య నలుగుతోంది. చివరకు కాంగ్రెస్ పార్టీకే కేటాయించడంతో పార్టీ అభ్యర్థిగా గిరీష్‌పాండవ్ ఎంపికయ్యారు. కాంగ్రెస్ నేత సునీల్ కేదార్ భార్య అనూజా సవ్నేర్ స్థానం నుంచి పోటీలో ఉన్నారు. సునీల్‌కు జైలు శిక్షపడటంతో ఆయన ఎమ్మెల్యేగా రాజీనామా చేసారు. సుప్రీం కోర్టులో ఆయన అప్పీలు ఇంకా పెండింగ్‌లోనే ఉంది. దీనితో పార్టీ ఆయన భార్యను రంగంలోకి దించింది. మాజీ మంత్రి వసంత్ పుర్కే సాంప్ర దాయంగా పోటీచేస్తున్న రాలేగావ్ స్థానం నుంచే పోటీచేస్తారు. ముంబయిలో కూడా కాంగ్రెస్ మూడు సీట్లకు అభ్యర్థులను ప్రకటిం చింది. కాలుభదేలియా ఖండ్‌వాలి ఈస్ట్‌నుంచి బిజెపి అభ్యర్థి అతుల్ భత్కల్కర్‌పై పోటీ చేస్తారు. యశ్వంత్‌సింగ్ చార్కోప్ నుంచి బిజెపికి చెందిన యోగేశ్ సాగర్‌పై పోటీ చేస్తారు. ఇక సియాన్ కోలివాడలో గణేశ్ యాదవ్ బిజెపి అభ్యర్థి తమిళ్ సెల్వాన్‌పై పోటీకి సిద్ధం అయ్యారు. అదనంగా సీనియర్‌పార్టీనేత శివాజీ రావ్ మోఘే కుమారుడు జితేంద్ర ఆర్నీ ఎస్టీ సీటుకోసం పోటీపడుతున్నారు. బిజెపి రాష్ట్ర చీఫ్ చంద్రశేఖర్ భవాంకులేపై కంతి స్థానంలో సురేష్ భోయార్ పోటీ పడుతున్నారు. శేఖర్ షిండే వార్ధా నుంచి పోటీ చేస్తారని పార్టీ తెలిపింది. తొలిజాబితాలో 48మందిని ప్రకటించిన పార్టీ రెండో జాబితాలో 23 మందిని ప్రకటించింది.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## వేంకటేశ్వర స్వామి సన్నిధిలో త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంధ్రసేనా రెడ్డి



భీమవరం అక్టోబర్ 27 ప్రభాతవార్త :భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామి వారిని త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంధ్రసేనా రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ అధ్యక్షులు కంతేటి వెంకటరాజు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలను నిర్వహించి ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఉ ంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఆర్డీవో ప్రవీణ్, తహశీల్దార్ రవి రాంబాబు, భారతీయ విద్యాభవన్ చైర్మన్ ఉద్దరాజు విశ్వనాథరాజు, దేవస్థానం కార్యదర్శి కుక్కల బాల, సరిపిడకల రామారావు, జనపాటి మధు సుధన్ రావు, ఏఎస్ రాజు, నడింపల్లి బంగార్రాజు, శ్రీనివాస చార్యులు, కడలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# త్రిపుర గవర్నర్ నల్లు ఇంధ్రసేనారెడ్డికి ఘన స్వాగతం ...

## మత్స్యశాఖ ఏర్పాటు చేసిన ఆక్వా ఉత్పత్తుల స్టాల్ ను సందర్శన...



ఏలూరు/ఉంగుటూరు ప్రభాతవార్త : త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంధ్రసేనారెడ్డి శనివారం ఉంగుటూరు మండలం గోపినాథ్ పట్టణంలో శ్రీ లక్ష్మీనారాయణ ఛారిటబుల్ ట్రస్ట్ విశ్రాంతి భవనం వద్ద ఫిషరీస్ అధికారులు ఏర్పాటు చేసిన ఆక్వా ఉత్పత్తుల స్టాల్స్ ను ఉంగుటూరు నియోజకవర్గం శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజుతో కలిసి సందర్శించారు. ఈ ప్రాంతంలో సాగుచేయుచున్న బొచ్చే, కొరమేను, శీలావతి, రూప్ చంద్, పంగాషియస్, రొయ్య, పీత తదితర మత్స్య ఉత్పత్తులకు సంబంధించిన వివిధ విభాగాలను పరిశీలించి వాటియొక్క సాగుచేసే విధానం అదే విధంగా ఆక్వా ల్యాబ్ ల ద్వారా పరిశీలిస్తున్న మట్టి, నీరు, మేత సంబంధించిన విషయాలను ల్యాబ్ టెక్నీషియన్ ను అడిగి తెలుసుకున్నారు. గవర్నరు స్వయంగా చేతితో చేపను తీసి పరిశీలించారు. రొయ్యకు సంబంధించిన బుర్రను వంటల్లో వాడేతీరుపై ఆరా తీశారు. అదే విధంగా పీతలసాగు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆక్వా రైతుల మత్స్యసాగులో వారుపొందే నెలవారీ ఆదాయం, ఖర్చుల మీద కూడా గవర్నరు ఆరా తీశారు. అనంతరం శ్రీ లక్ష్మీనారాయణ ఛారిటబుల్ ట్రస్ట్ విశ్రాంతి భవనాన్ని స్థానిక శాసన సభ్యులతో కలిసి గవర్నరు సందర్శించారు. కార్యక్రమానికి



ముందు ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, ఏలూరు జిల్లా ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ కె.ఎస్.వి. నాగలింగాచార్యులు, గారపాటి రామాంజనేయచౌదరి, శరణాల మాలతీరాణి, తదితరులు గవర్నరు కు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. తదుపరి గవర్నర్ పోలీసు వందనాన్ని స్వీకరించారు.

## సన్ షైన్ స్కూల్ నందు ఫుడ్ ఫెస్టివల్



ప్రభాతవార్త నరసాపురం :స్థానిక నరసాపురం ఇంగ్లీష్ మీడియం నందు స్కూల్ విద్యాలతో ఫుడ్ ఫెస్టివల్ స్కూల్ యాజమన్యం నిర్వచించారు. విద్యార్థులకు టీమ్ వర్క్,వ్యాపార దుర్బ దం నిజజీవితం అలవాటు చేయడం,ఆర్థిక ప్రణాళిక సూచి శుభ్రత మున్నగు అంశాలు తెలియ చూడానికి ఈ కార్యక్రమం నిర్విస్తున్నట్లు స్కూల్ సెక్రటరీ కరాస్పాండంట్ ఎం జయప్రసాద్ తెలియ చారు. ఈ కార్యమంలో ఐసీఐసీ ఐ బ్యాంక్ మేనేజర్ ప్రదీప్ కుమార్, ప్రిన్సిపాల్ శ్రీమతి ఆషా జయప్రద స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు. ఆంధ్ర వంటలు, చైనీన్ వంటకాలు,యురోపియన్ వంటి సుమారు 100 రకాల వంటకాలను తయారు చేసే వాటిని వచ్చిన తల్లిదండ్రులు ఉ పాధ్యాయులు,అతిథులకు రుచి చూపించారు..ఈ వినూత్న



కార్యక్రమం లో పిల్లలు తల్లిదద్రుల చాలా ఉల్లాసంగా ఉ త్సాహంగా పాల్గొన్నారు

## నిత్య అన్నదాన ట్రస్ట్ కు 13లక్షలు విరాళాలు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త :చిన్న వెంకన్న ఆలయ ఒకుళ మాత నిత్య అన్నదాన ట్రస్ట్ కు వేరువేరు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు రూ12లక్షల1వేయి 252లు విరాళాలను అందించారు. కృష్ణాజిల్లా మొవ్వ మండలం పెదపూడి గ్రామానికి చెందిన వేములపల్లి వేంకట రామదాసు సరోజినీ దంపతులు శాశ్వత అన్నదాన పథకానికి 9 లక్షలు విరాళాన్ని అందించారు. అలాగే హైదరాబాద్ నగరానికి చెందిన కంచర్ల మంగారావు జానకి దంపతులు జానకి రామయ్య పేరున రూ1లక్ష 116లు విరాళాన్ని అందించారు. అలాగే గోల నాగేశ్వరరావు ఒక లక్ష విరాళాన్ని అందించారు. శ్రీపాద లక్ష్మీ నరసింహ మూర్తి రూ1లక్ష





1వేయి116లు విరాళాన్ని అందించారు. వారికి దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి, ఏ ఈ ఓ నటరాజ్, సూపర్డెంట్ గోవాడ సుబ్రహ్మణ్యం, రమణ రాజు, దాతలకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి బాండ్ పత్రాలను, స్వామివారి ప్రసాదాలను, అందించి అభినందనలు తెలిపారు.

## బ్యాంక్ మేనేజర్ ప్రభావతి - చేతిలో మోసపోయిన వారికి న్యాయం చేయాలి

### - సీతారామపురం లో దళిత సంఘాల ధర్నా

నూజివీడు, అక్టోబరు26 ప్రభాతవార్త: నూజివీడు మండలం సీతారాంపురం గ్రామ శివారులో దళిత సంఘాలు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ ఆందోళన లో వారు మాట్లాడుతూ మాజీ యూనియన్ బ్యాంక్ మేనేజర్ దావులూరి ప్రభావతి చేతిలో మోసపోయిన ఇద్దరు మహిళలకు న్యాయం చేయాలంటూ దళితలు డిమాండ్ చేశారు. 200 మంది మహిళల మద్దతుతో ఇద్దరు బాధిత మహిళలు ఆందోళనకు దిగారు. ఈ నిరసనకు దిగిన బాధిత మహిళలు మాట్లాడుతూ దావులూరి ప్రభావతికి జనసేన



నాయకురాలు రావి సౌజన్య అండగా ఉండి బాధితులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. డిప్యూటీ సీ.ఎం .పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకొని ప్రభావతి పై చర్యలు తీసుకోవాలన్నారు.దళిత సంఘాల వారు మాట్లాడుతూ బాధిత మహిళలు ఇద్దరికి న్యాయం జరగని పక్షంలో మరింత ఉ ధృతం చేస్తామనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మమతా బుజ్జి 200 మందికి పైగా పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనం



పోడూరు( పెనుగొండ ), అక్టోబర్ 26,ప్రభాత వార్త : మండల కేంద్రం పెనుగొండలో ఓ లారీలో అక్రమంగా ఉంచిన 40 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్సై కే గంగాధర్ శనివారం తెలిపారు. వివరాలు ప్రకారం పెనుగొండ నుండి మార్టేరు రహదారిలో చైతన్య సన్ ఫ్లస్ తూరలు కంపెనీ వద్ద కర్ణాటక రాష్ట్రానికి చెందిన లారీలో మూడు సంచులలో నిల్వ ఉ ంచిన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సంఘటనలో బెంగళూరుకు చెందిన లారీ డ్రైవర్ ప్రసన్న, క్లీనర్ శ్రీకాంతులను అరెస్టు చేసినట్లు ఎస్సై గంగాధర తెలిపారు. లారీను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## నీటి వినియోగదారుల సంఘ ఓటర్ల జాబితా తయారీ పై సమావేశం.

అత్తిలి – అక్టోబర్ 26 ( ప్రభాత వార్త ): సాగు నీటి వినియోగదారుల సంఘం ఎన్నికల నిమిత్తం ఓటర్ల జాబితా తయారీపై తహసీల్దార్ దశిక వంశీ తహసీల్దార్ కార్యాలయం లో సమావేశం నిర్వహించారు. సాగు చేసే రైతుల వివరాలను నమోదుచేసి ఓటర్ల జాబితా తయారుచేయాలని వీఆర్ ఓ లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం సాగు నీటి సంఘాలకు ఎన్నికలు జరపాలని నిర్ణయించినందున జాబితా తయారుచేయాలని కోరారు. ప్రాథమికంగా సాగు నీటిసంఘాలకు ఎన్నికలు నిర్వహించిన అనంతరం నీటి పంపిణి సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తారు . అనంతరం ప్రాజెక్ట్ కమిటీ లకు ఎన్నికలు నిర్వహిస్తారు.



## చింతలపూడిలో దేశం సభ్యత్వాలు



ప్రభాతవార్త చింతలపూడి: చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో టీడీపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టిడిపి నాయకులతో కలిసి చింతలపూడి శాసనసభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు నియోజకవర్గ మాజీ కన్వీనర్ జగ్గవరపు.ముత్తారెడ్డి,, పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో,మండల పార్టీ అధ్యక్షులు మాటూరి. వెంకటరామయ్య, సీనియర్ నాయకులు.. సూరనేని. గోపీనాథ్, గ్రామ కమిటీ అధ్యక్షులు. తాళ్లూరి. చంద్రశేఖర్ రెడ్డి, ఎక్స్ ఎంపిటిసి, కనమతరెడ్డి.రాజారెడ్డి తదితరు నాయకులు పాల్గొని సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు..

## చదువు అంటే అక్షరాలు నేర్చుకోవడమే కాదు

### అన్ని అంశాలను నేర్చుకోవాలని త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంధ్రసేనారెడ్డి

భీమవరం ప్రభాతవార్త :పశ్చిమగోదావరి జిల్లాలో రెండు రోజులు పర్యటన నిమిత్తం విచ్చేసిన త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంధ్రసేనారెడ్డి శనివారం భారతీయ విద్యాభవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత విద్యార్థులు బ్యాండ్ తో స్వాగతం పలకగా, ఎన్.సి.సి క్యాడెట్లు మార్చిఫాస్టుతో గవర్నర్ ను వేదిక వద్దకు తోడ్కొని వచ్చారు. అనంతరం గవర్నర్ బాల సరస్వతి విగ్రహానికి పూలమాలవేసి, జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంధ్రసేనారెడ్డి మాట్లాడుతూ భారతీయ విద్యా భవన్ కుల మతాలకు అతీతంగా విద్యార్థులకు మంచి విద్యను అందించి భారతదేశ భావిపౌరులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో 40 సంవత్సరాలుగా విశేష కృషి చేస్తుందన్నారు. విద్యాసంస్థలను వివిధ పట్టణాల్లో విస్తరిస్తూ, ఫలితాలలో ఒకటి, రెండు స్థానాల్లో నిలుపుతూ రాష్ట్రంలో, అంతర్జాతీయ స్థాయిలో ప్రఖ్యాతి గడించిందన్నారు. భీమవరంలో విద్యాసంస్థను నడిపిస్తున్న విశ్వనాథరాజు, వారి అధ్యాపక బృందాన్ని ఈ సందర్భంగా గవర్నర్ అభినందించారు. వచ్చే నెలలో త్రిపుర రాష్ట్రం అగర్తాలో భారతీయ స్కూల్ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తుందని, దానికి నన్ను ఆహ్వానించినట్లు ఈ సందర్భంగా తెలిపారు. విద్యను వ్యాపారంగా కాకుండా ఒక ట్రస్ట్ రూపంలో నడుపుతూ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. భారతీయ విద్యా భవన్ మంచి వాతావరణం లో ఉండడం వలన విద్యార్థులు అనేక విషయాలను నేర్చుకోవడానికి అవకాశం ఉందన్నారు. ప్రపంచంలోని పెద్ద పెద్ద కంపెనీలను భారతీయ సంతతి నాయకత్వం వహిస్తున్నారని, వారిలో తెలుగు వారు ప్రముఖంగా ఉండడం గర్వించదగిన విషయం అన్నారు. చదువు అంటే అక్షరాలు నేర్చుకోవడమే కాదని వివిధ యాక్టివిటీస్ లో, సాంఘిక కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలన్నారు.





## జంగారెడ్డిగూడెం ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టిన ఎంవి రమణ...

### – జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్విని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్డివో ఎంవి రమణ



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త జంగారెడ్డిగూడెం డివిజన్ ఆర్డిఓగా నియమితులైన ఎంవి రమణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వారిని ఆర్డివో ఎంవి రమణ మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జంగారెడ్డిగూడెం డివిజన్ ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన ఎంవి రమణ కు అభినందనలు తెలియజేశారు. మంగళగిరిలోని సిసిఎల్ఎ లో అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేసిన ఎంవి రమణ జంగారెడ్డిగూడెం ఆర్డివోగా నియమితులైనారు.

## బాణసంచా దుకాణాల ఏర్పాటు స్థల పరిశీలన.

### -బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలిస్తున్న ఫైర్, పోలీసు అధికారులు

తణుకు (ప్రభాత వార్త):బాణసంచా దుకాణాల ఏర్పాటులో నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని తణుకు పట్టణ సీఐ కొండయ్య పేర్కొన్నారు. శనివారం తణుకులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 29, 30 ,31 తేదీల్లో తాత్కాలిక దీపావళి బాణసంచా షాపులు ఏర్పాటు చేసుకునేందుకు నిర్దేశించిన స్థలాన్ని ఫైర్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవరణలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా ఏదైన ప్రమాదం జరిగితే బయటకు వెళ్లేందుకు వీలుగా మార్గాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తణుకు అగ్ని మాపక శాఖ అధికారి అజయ్‌కుమార్ మాట్లాడుతూ జడ్పీ హైస్కూలు ఆవరణలో 32 షాపులు, దువ్వ జాతీయ రహదారి ఆనుకుని మరో




18 తాత్కాలిక షాపులకు అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సైలు చంద్రశేఖర్, శ్రీనివాస్, పోలీసు, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమం చూసే ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ

### నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు.

నరసాపురం ప్రభాతవార్త దేశవ్యాప్తంగా మొదలైన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా నరసాపురం నియోజకవర్గం లో నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు తెలుగుదేశం పార్టీహౌసభ్యత్వాన్ని పునర్ధించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మాట్లాడుతూహౌకార్యకర్తలు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం చూసే ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024 ప్రారంభమైందని అన్నారు. వంద రూపాయలు సభ్యత్వం తీసుకుంటే ఐదు లక్షల ప్రమాద బీమా, విద్య, వైద్య, ఉపాధి సహాయం అందిస్తుంది. కార్యకర్తలకు అండగా ఉండేందుకు ఈ సభ్యత్వం దోహద పడుతుందనిహౌఅన్నారు. సభ్యత్వంహౌతీసుకున్న ప్రతి కార్యకర్త కు రూ.హౌ5 లక్షల వ్యక్తిగత



ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పిస్తున్నారని అన్నారు. దీనితో పాటుహౌచనిపోయిన కార్యకర్తలు రూ. 10 వేలు మట్టి ఖర్చులు అందజేస్తున్నారనిహౌఅన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి భార్య భర్తలు మృతి

నూజివీడు, అక్టోబరు26 ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు చెరువులో పడి భార్యాభర్తలు మృతి చెందిన విషాద సంఘటన నూజివీడు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం జరిగింది. పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొండా రాంబాబు, ఆయన భార్య ప్రశాంతి గ్రామంలో పశువులు పెంపకం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఎప్పటి లాగానే శనివారం వారికి ఉన్న పాడి గేదెలను మేపుకు వచ్చేందుకు పొలం తోలుకెల్లారు. సాయంత్రం సమయంలో ఇంటికి తిరిగి వచ్చేటప్పుడు గేదెలు చెరువులోనికి వెళ్లి చాలాసేపు వరకు తిరిగి రావటం లేదు. ప్రశాంతి పశువులను చెరువులో నుంచి లేవగొట్టేందుకు చెరువులోనికి దిగగా , ఆ ప్రాంతంలో లోతు ఎక్కువగా ఉండటంతో ఆమె మునిగిపోతు కేకలు వేసింది. అది చూసిన భర్త రాంబాబు అక్కడికి వెళ్లి ఆమెను రక్షించే ప్రయత్నం చేసి కాలుజారి చెరువులో ప్రమాదవశాత్తు





పడిపోయాడు. దీంతో ఇద్దరూ చెరువులో లోతుగా పడిపోవడంతో మృతి చెందారు. సంఘటన తెలుసుకున్న స్థానికులు వచ్చి ఇరువురు మృతదేహాలను బయటకు వెలికి తీశారు. నూజివీడు రూరల్ ఎస్సై లక్ష్మణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సభ్యత్వంలో పాలకొల్లు నెంబర్ వన్ కావాలి

పాలకొల్లు ప్రభాతవార్త: టిడిపి సభ్యత్వంలో పాలకొల్లు నెంబర్ వన్ స్థానంలో ఉండేలా కృషి చేద్దామని టిడిపి నాయకులు అన్నారు. పాలకొల్లు మండలంలో శనివారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా పలువురు నాయకులు పాల్గొని మాట్లాడారు. టిడిపి సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు ప్రమాద బీమా గా రూ 5 లక్షల రూపాయలు సౌకర్యం ఉ ందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కోడి విజయభాస్కర్, పాములు రజని కుమార్ ఇంటి శ్రీరాముడు, కాంసెట్టి అయ్యప్ప నాయుడు, దిడ్ల రామాంజనేయులు దొమ్మేటేసుదాసు, కోటి రాంబాబు, పెనుమత్స సాయిరాజు, పెనుమత్స శ్రీనివాసరాజు, రాయి ప్రసాదు నడపన జగపతిరావు , బొల్ల రామకృష్ణ, బొల్ల తేజ బాబు, బల్ల అశోక్ బాబు జోక్ బాలయ్య నీలం నారాయణమూర్తి, నడపన మధుసూదన్ రావు, అందెకోటి వీరభద్రం, బోడపాటి కాశీ




విశ్వనాథం, ఇంటి వెంగళరావు, బొబ్బనపల్లి నాగరాజు, మామిడి శెట్టి లీలేంద్ర, పాల వెంకటనారాయణ, బల్ల శ్రీనివాస్ నడపన నరసింహస్వామి, ముత్యాల వేణు, గురుజు రాజబాబు , నడపన రంగారావు, బొబ్బనపల్లి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# చాట్రాయిలో ట్రాఫిక్ ఇబ్బందులు

- నిర్లక్ష్యంలో పోలీసులు
- ఒక్క కానిస్టేబుల్ నియమించాలని వినతి
- ట్రాఫిక్ సమస్యపై మంత్రికి ఫిర్యాదు



చాట్రాయి, అక్టోబర్ 26, ప్రభాతవార్త: మండల కేంద్రమైన చాట్రాయిలో ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులతో నానా తంటాలు పడుతున్నారు. చాట్రాయి సెంటరు ఇరుకు కావడంతో నిత్యం వందలాది వాహనాలు తిరుగుతూ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు చెప్పలేవి కాకుండా ఉన్నాయి. ఉదయం సాయంత్రం వేళల్లో స్కూలు బస్సులు, ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు ఒకే సమయంలో రావడంతో ప్రజల కష్టాలు ఇన్నిన్ని కాకుండా ఉన్నాయి. ట్రాఫిక్ సమస్యపై రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు కొలుసు పార్థసారథికి గ్రామస్థులు ఫిర్యాదు చేసినట్లు తెలియజేస్తున్నారు. ఇటీవల కాలం నుండి భారీ వాహనాలు వివిధ ప్రాంతాల నుంచి వస్తుండటంతో సెంటర్లో ట్రాఫిక్ పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారయింది. భారీ వాహనాలకు హారన్ శబ్దాలు కూడా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఉ లిక్కిపడుతున్నారు. భారీ వాహనాలకు ఈ రోడ్లో అనుమతి లేకపోయినప్పటికీ యదేచ్ఛగా తిరుగుతున్న అధికారులు మాత్రం అంటీముంటనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. చాట్రాయి పోలీస్ స్టేషన్లో తగినంత సిబ్బంది ఉన్నప్పటికీ ఒక కానిస్టేబుల్ కూడా ఉదయం సాయంత్రం వేళల్లో సెంటర్లో పహరా కాయకపోవటంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉదయం సాయంత్రం కేవలం రెండు గంటలు మాత్రం పోలీసులు సెంటర్లో ఉంటే విద్యార్థులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు లేకుండా ఉంటాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చింతలపూడి నుండి విస్సన్నపేట వెళ్లే రోడ్డు కావడంతో నిత్యం వందలాది వాహనాలు తిరుగుతూనే ఉంటాయి. దీనికి తోడురాజధాని అమరావతికి వెళ్లే రోడ్డు కూడా ఇదే కావడంతో వాహనదారుల హడావుడి ఎక్కువగా ఉంది. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తల్లిదండ్రులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందని బిక్కు బిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. రోడ్డు వెడల్పు చేస్తారని సుమారు 15 సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నా ఏ ప్రభుత్వం అధికారులకు [illegible] ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వరి కోతలు మొదలైనందున వ్యవసాయ ట్రాక్టర్లు కూడా ఎక్కువగా తిరగటంతో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా తయారైంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ట్రాఫిక్ లో నియంత్రించేందుకు ఉదయం సాయంత్రం వేళలో ఒక కానిస్టేబుల్ నియమించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఉచిత హోమియో వైద్య శిబిరం



అత్తిలి – అక్టోబర్ 26 ( ప్రభాత వార్త ):సీతాపురం విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నేతృత్వంలో ఉమర్ అలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దత్తత తీసుకున్నబల్లిపాడు గ్రామం లో డాక్టర్ దండు పద్మావతి సౌజన్యంతో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. . ఈ ఉచిత వైద్య శిబిరంలో ఉచిత బీపీ పరీక్షలు, హోమియోపతి మందులు అందించారు. . ఐదుగురు వైద్య బృందం సేవలు అందించారు. పీఠం ట్రస్ట్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రావిపాడులో రీ సర్వే పై గ్రామసభ



పోడూరు, అక్టోబర్ 26,ప్రభాత వార్త : పోడూరు మండలం రావిపాడు గ్రామంలో రైతులందరితో గ్రామసభ ఏర్పాటు చేసినట్లు స్థానిక తహసీల్దార్ మౌలానా అబ్దుల్ ఫాజిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే జరిగినప్పుడు సర్వే నెంబర్లు, పరిమితము, తప్పుగా పేర్లు నమోదులో మొదలగు సర్వే సమస్యలను పరిశీలించి సరి చేయుటకు గాను దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ఈ గ్రామ సభలో 66 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పి.రాంభద్ర రాజు, ఆర్ఐ కె.రాంబాబు, కూటమి నాయకులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో రైతులకు సహకరించండి



తణుకు: ప్రభాతవార్త : ధాన్యం కొనుగోలుకు రైతు సేవా కేంద్రాలు పూర్తి మౌలిక వసతులు, సిబ్బందితో సిద్ధంగా ఉండాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం తణుకు మండలం తేతలి గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని జిల్లా జాయింటు కలెక్టరు ఆకస్మికంగా తనిఖీ చేశారు.వరి తేమ శాతం చూసే టెక్నికల్ మిషన్ ద్వారా ధాన్యాన్ని చేసి తేమ శాతాన్ని పరిశీలించారు. రిజిస్టర్లను, టెక్నికల్ పరికరాలను పరిశీలించి అక్కడ ఉన్న సిబ్బందితో ఆయన మాట్లాడారు. దగ్గరలో ఉన్న వరి పొలాలను పరిశీలించి, వరి కోతకు ఎన్ని రోజులలో రావచ్చునని అధికారులను జిల్లా జాయింటు కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ అధికారులు,సిబ్బంది కలిసికట్టుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్వయించుకుని కొనుగోలు ప్రక్రియను ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం రైతు కల్లాలోని ధాన్యం తేమశాతం,నూక శాతం కనుగొని సాంకేతిక పరిజ్ఞానాన్ని, టెక్నికల్ సిబ్బంది అన్వయించుకుని,పారదర్శక జవాబుదారీతనం, అంకిత భావంతో ఆరుగాలం శ్రమించి పండించిన రైతుకు కనీస మద్దతు ధరలను కల్పించడంలో పాటుపడాలని ఆదేశించారు.ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో గతంలో మాదిరిగా కాకుండా ఒకే కంపెనీ వారు మిల్లుల వద్ద, మరియు కొనుగోలు కేంద్రాల వద్ద తేమ శాతాన్ని పరిక్షించే పరికరాలను క్యాలిబ్రేషన్ ప్రక్రియ చేపట్టడం జరిగిందని ఇకపై ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద, మిల్లర్ల వద్ద తేమ శాత పరికరాలలో వ్యత్యాసాలు ఉత్పన్నం కావని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ప్రభుత్వం రాండమైజేషన్ ప్రక్రియను రద్దు చేసిందని ఇకపై రైతు తమకు నచ్చిన మిల్లులకు తమ యొక్క ధాన్యాన్ని తరలించుకుని విక్రయించుకునే వెసులు బాటు ఉందన్నారు. రైతు సేవా కేంద్రాలలో సరిపడినన్ని గోనె సంచులను సిద్ధం చేసుకోవాలని, రైతులకు వారి పంట దిగుబడి తగ్గకుండా వారు కోరిన గోనెసంచులను అందజేయాలన్నారు. ప్రతి రైతు తను పండించిన పంటను నిర్భయంగా రైతు సేవాకేంద్రాలు ద్వారా ధాన్యాన్ని అమ్ముకుని గిట్టుబాటు ధర పొందేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి అంశంపైన క్షుణ్ణంగా అవగాహనను పెంపొందించుకుని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వై.భవాని శంకరి, తహశీల్దారు డి.వి.యస్.యస్.అశోక్ వర్మ, వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్, మండల వ్యవసాయ శాఖ అధికారి కుసుమ, మండల విలేజీ వ్యవసాయ సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల హక్కులగురించి ప్రతి ఒక్కరూ చెప్పాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తం కుమార్

భీమవరం అక్టోబర్ 26 ప్రభాతవార్త : చిన్నారుల హక్కుల గురించి తెలియ చెప్పడంలో ప్రతి ఒక్కరు కీలకపాత్ర పోషించాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తం కుమార్ చింతలపూడి తెలిపారు. శనివారం భీమవరం డిఎన్ఆర్ కాలేజీ సమావేశం హాలు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు భీమవరం మండల సర్వీసెస్ ఆధ్వర్యంలో ది రైట్ ఆఫ్ ది చిల్డ్రన్ ఫర్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ నల్సా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తం కుమార్ చింతలపూడి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ కం సివిల్ జడ్జి కె.రత్న ప్రసాద్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై. యోహాన్ న్యూటన్, పోస్కో ఏడీజే సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తం కుమార్ చింతలపూడి మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాలలు భవిష్యత్తు నిర్దేశికులుగా ఉంటారన్నారు. వీరి కొరకు రూపొందించిన చట్టాలపై పూర్తి అవగాహన ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలుగుతామన్నారు. 1992లో చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ చట్టం ద్వారా బాల్య వివాహాలు, బాల కార్మికులను నిరోధించడానికి అమలు చేయడం జరిగింది అన్నారు. 1993 లో విద్యా హక్కు చట్టం, అలాగే 1996లో బాల కార్మిక వ్యవస్థ నిషేధిత చట్టాన్ని అమలులోనికి తేవడం జరిగిందన్నారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ బాలలకు మంచి వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బాలల వికాసం ఎంతో అవసరమని, ఆరోగ్యకరమైన వాతావరణంలో వారి సంరక్షణ ఉండాలన్నారు. ఏదైనా ప్రత్యేక పరిస్థితులు ఏర్పడినప్పుడు సమిష్టి కృషితో చక్కదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ హోటల్స్, ఇటుక బట్టీలు, గృహాలలో బాల కార్మికులుగా ఎవరు ఉండకూడదన్నారు. బాలల చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో డిఎల్ఎస్ఎ సెక్రటరీ కం సివిల్ జడ్జి కె.రత్న ప్రసాద్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై. యోహాన్ న్యూటన్, పోస్కో ఏడీజే సోమశేఖర్, ఫోర్త్ ఏ డి జె శ్రీమతి డి.సత్యవతి సత్యవతి, టెన్త్ ఏ డి జె శ్రీమతి విజయదుర్గ, జ్యుడీషియల్ అధికారులు, బార్ అసోసియేషన్ సభ్యులు, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, జిల్లా కార్మిక శాఖ అధికారి ఏ.లక్ష్మి, డిఎన్ఆర్ కళాశాల వైస్ ప్రెసిడెంట్ జి.పాండురంగరాజు, డిప్స్పిలు, తదితరులు పాల్గొన్నారు.

# స్మశానానికి స్థలం కేటాయింపు చేయండి మహాప్రభో – పర్వతాపురం దళితులఆవేదన



చాట్రాయి, అక్టోబర్ 26, ప్రభాతవార్త : చనిపోయిన వారికి దహన కార్యక్రమాలు చేసేందుకు స్మశానానికి స్థలం కేటాయించండి మహాప్రభో అంటూ చాట్రాయి మండలం పర్వతాపురం గ్రామంలోని దళితులు కోరుతున్నారు. గ్రామంలో వ్యక్తులు చనిపోతే పంట పొలాల నుండి అతి కష్టం మీద తీసుకువెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద దళిత కుటుంబాలకు కనీసం స్మశానానికి స్థలం కూడా కేటాయించలేని దుస్థితి ఏర్పడిందనటంలో సందేహం లేదు.మండలం లోని పర్వతాపురం గ్రామంలో స్మశాన స్థలం లేక 80 కుటుంబాలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కల్లేపల్లి.భాగ్యమ్మ, కల్లేపల్లి వెంకటేశ్వరరావులు అనారోగ్యంతో మరణిస్తే వారి దహన కార్యక్రమాలకు నరకయాతన అనుభవించామని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. మరణించిన వారిని స్మశానం లేకపోవడంతో అంత్యక్రియలు చేయుటకు స్వంత భూములకు తీసుకు వెళ్లాల్సి వచ్చిందని తెలియజేస్తున్నారు. స్వంత స్థలాలు లేని వాళ్ళు చెరువుల ముందు దహన కార్యక్రమాలు చేస్తూ కాలం గడుపుతున్నారు. అది ఏ కాలమైనా వర్షాకాలం అయితే మరీ దారుణంగా ఇబ్బంది పడుతున్నారు. వరి పొలాల్లో నుంచి దమ్ము చేసిన, నాటు వేసిన పంటకు వచ్చిన ఏ రీతిలో ఉన్న, 'స్మశానం లేక' ఎవరు పొలంలో వాళ్ళు ఆ యొక్క శవాన్ని చేతికి వచ్చిన పంట పొలం నుంచి తీసుకువెళ్లి అంత్యక్రియలు చేసుకోవడానికి పంట పొలాలు తొక్కుకుంటూ మరి తీసుకువెళ్లాల్సి వస్తోంది. ప్రభుత్వాలు మారిన దళితుల పరిస్థితులు ఏమాత్రం మారలేదు ప్రతి దళిత వాడలో కమ్యూనిటీ హాలు, స్మశాన వాటిక ప్రభుత్వం కల్పించాలని ప్రతిపాదన చేయడం తప్ప ఆచరణకు నోచుకోని దళిత వాడలు చాట్రాయి మండలంలో చాలా ఉన్నాయని చెప్పక తప్పదు.రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో కమ్యూనిటీ హాలు నిర్మిస్తాం ,దళితులకుస్మశాన వాటిక స్థలం కేటాయించి సౌకర్యాలు కల్పిస్తామని మాట ఇవ్వటం తప్ప ఎన్నికల అనంతరం పట్టించుకున్న పాపాన పోలేదని దళితులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై మండల జిల్లా అధికారులకు ఎన్ని మాటలు విన్నవించుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవని వారు అంటున్నారు. ఇదిగో చూస్తాం అదిగో చూస్తావని ఆయన కాలం గడిచేలా చేశారనే ఆరోపణలు ఉన్నాయి.ఈ సమస్య ప్రభుత్వం ఈ దుస్థితి నుండి ఇకనైనా విముక్తి ప్రసాదించాలని పర్వతాపురం దళిత వాసులు ఉన్నత అధికారులను రాజకీయ నాయకులను గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం



పోడూరు,అక్టోబర్ 26,ప్రభాత వార్త :పోడూరు మండలం కొమ్ముచిక్కల గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం ప్రారంభమైనట్లు మండల టిడిపి అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలు స్వచ్ఛందంగా వారి వారి సభ్యత్వాలను ఆన్లైన్ చేయించుకున్నారని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం మరింత ముమ్మరం చేస్తామని ఆయన అన్నారు. సభ్యత్వ నమోదు కోసం అన్ని వర్గాల నుండి మంచి స్పందన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ మేడిశెట్టి బుజ్జి, కన్వీనర్లు గుంటూరు రాజా, కొసన అబ్బులు, కట్టా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పథకం పనులపై ప్రజావేదిక

అత్తిలి – అక్టోబర్ 23 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై గత ఆర్థిక సంవత్సరం లో నిర్వహించిన పనులపై ప్రజా వేదికను నిర్వహించారు. అత్తిలి ఎంపిడిఓ పి . శ్యామ్యూల్ ,డ్వామా పిడి అద్వర్యం లో నిర్వహించిన వేదిక కు ఉపాధి పథకం సిబ్బంది , రైతులు , అధికారులు పాల్గొ న్నారు .ఈ సమావేశం లో ఉపాధి పథకం క్రింద 18 వేల 744 రూపాయలు,రికవరీ చేయాలని నిర్ణయించారు. 6 వేల 5 వందలు జరిమానా విధించారు.79 వేల 931 రుపాయలు సర్దుబాటు చేశారు. 2 వేల 350 రుపాయలు వేతనాల క్రింద చెల్లించారు. 2 లక్షల 67 వేల 590 రుపాయలు పై విచారణ చేయాలని నిర్ణయించారు. పంచాయతీ రాజ్ శాఖ కు సంబందించి 23 వేల 857 రుపాయలు రికవరీ చేయాలని నిర్ణయించారు.

# రేయింబవళ్లు ప్రజారక్షణలోనే పోలీసులు .. సిఐ నాగరాజు



భీమవరం అక్టోబర్ 27 ప్రభాతవార్త : పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు సైతం లెక్క చేయారని, రేయింబవళు ప్రజా రక్షణలోనే ఉంటారని ఒకటో పట్టణ సిఐ నాగరాజు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, భీమవరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిఎస్ఎన్ కళాశాలలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను నిర్వహించారు. సీఐ నాగరాజు మాట్లాడుతూ అరాచకాలు అరికట్టడంలో కొన్ని సమస్యలు కూడా పోలీసులు ఎదుర్కొంటారని, ఎవరిపైనా పోలీసులకు కక్ష ఉండదని అన్నారు. యుద్ధంలో అశువులు బాసిన వారిని స్మరించుకుంటూ పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పోలీసు శాఖ అధికారుల ప్రకారం వారి అంశంపై రెండు కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించామని, గెలుపొందిన వారికి ముగింపు రోజున బహుమతులు, ప్రశంసా పత్రాలను అందిస్తామని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి వడుపు గోపి, అల్లు రామకృష్ణ, అల్లు వనజాక్షి, జి గణపతి, గెడ్డం భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆప్తవాజపేయమ్ మహాయాగం బ్రోచర్ ఆవిష్కరణ



భీమవరం అక్టోబర్ 27 ప్రభాతవార్త : నవంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు పాలంగి రోడ్లోని శ్రీభమిడి సూరన్న లే అవుట్లో శ్రీఉమా రామలింగేశ్వర ట్రస్ట్ (నెలమూరు) ఆధ్వర్యంలో ఆప్తవాజపేయమ్ (శరద్వాజ పేయమ్) మహాయాగాన్ని నిర్వహిస్తున్నట్లు యజ్ఞ కమిటీ భీమవరం సభ్యులు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి, నడింపల్లి బంగార్రాజు తెలిపారు. భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మహాయాగం బ్రోచర్ ను ఆవిష్కరించారు. శ్రీచండీ, మహారుద్ర పూర్వక కోటి దీపోత్సవ, కోటి కుంకుమార్చన సహిత మహాయాగాన్ని నిర్వహిస్తున్నామని, ఇది 80వ యాగమాని, మే 15న భీమవరంలో 79వ అతిరాత్ర మహాయగాన్ని చేపట్టామని అన్నారు. కార్యక్రమంలో దేవస్థాన సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ టి యు సభ్యత్వ నమోదు ప్రారంభం



పెనుమంట్ర –ప్రభాతవార్త :పెనుగొండ మండలంలో ఇలపర్రు, సిద్ధాంతం లో ఎస్ టి యు సభ్యత్వ నమోదు ప్రారంభమైంది. ఈ సందర్భంగా స్థానిక హైస్కూల్ లో నిర్వహించి ఉపాధ్యాయుల తో వివిధ సమస్యల పై ఎస్ టి యు నాయకులు చర్చించారు. అనంతరం పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి పెన్మెత్స సాయివర్మ మట్లాడుతూ ఉపాధ్యాయులు బదిలీలు చట్టం కర్నాటక, కేరళలో ఉన్న మాదిరిగా చట్టాలను మన రాష్ట్రం లో చేసేటప్పుడు మన రాష్ట్ర ఉపాధ్యాయుల యొక్క సూచనలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఉపాధ్యాయుల యొక్క పదోన్నతులపై కుడా ప్రత్యేక చట్టం చేసి ఉపాధ్యాయలకు ఇవ్వాల్సిన ప్రమోషన్లు ఎప్పటికప్పుడు ఇవ్వాలని అన్నారు. అంతేకాని పని సర్దుబాట్లు, హేతుబద్ధీకరణ పేర్లు చెప్పి ఎస్ఏ ల స్థానంలో ఎస్జి టి లను హైస్కూల్ లో పనిచేస్తున్నారని అన్నారు. ఆ విధంగా కాకుండా గతంలో మాదిరిగా ప్రతినెలా పదవీ విరమణలతో కాళీ అవుతున్నా పోస్టులకు ఎస్ జి టి లను లకు ఎప్పటికప్పుడు ప్రమోషన్లు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు సీనియర్ నాయకులు జవహరాజు, ఎస్ టి యు పశ్చిమగోదావరి మాజీ జిల్లా అధ్యక్షులు తూటే రాజారావు, గుత్తుల శ్రీనివాస్ ,పెన్మెత్స సాయివర్మ , పెనుగొండ మండల ఎస్ టి యు అధ్యక్ష కార్యదర్శులు జి. శ్రీనివాస్, జి. శ్రీరాములు, మండల భాద్యులు సతీష్ కుమార్, రవి కుమార్, విజయకృష్ణ, భాస్కర్, గణేష్, సునీల్, ప్రసాద్, ముత్యాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న విజయవాడ వరద బాధితుల సహాయం..



భీమవరం అక్టోబర్ 26 ప్రభాతవార్త :జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు కలెక్టర్ చదలవాడ నాగరాణిని కలిసి డీఈవో చేతుల మీదుగా రూ. 1,12,200/- చెక్కును విజయవాడ వరద బాధితుల సహాయ నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు అందజేయడం జరిగింది. చెక్కును అందజేసిన సందర్భంలో డిఇఓ నారాయణ, ఎంఈఓ లో వి.వినాయకుడు, బి.జ్యోతి, ఎన్ ఆర్ పి అగ్రహారం హై స్కూల్ హెచ్ఎం ఎం.వి సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

# వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు

## - యువజనోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరిమిల్లి



తణుకు (ప్రభాతవార్త) :ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చే ప్రక్రియలో భాగంగా వచ్చే ఐదు ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలను ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఈ ఉద్యోగాలను పొందుకోవటంలో యువతకు అదనంగా స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు ఏర్పాటు చేసి వారిని నాణ్యమైన ఉద్యోగులుగా తయారు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. శనివారం తణుకు పట్టణంలోని ఎస్ కె ఎస్ డి మహిళా కళాశాల డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి యువత చదువుతో పాటు ,క్రీడలు, కల్చర్ స్పోర్ట్స్ మొదలగు విషయంలో కూడా ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. విద్యార్థులకు వచ్చిన అవకాశాలను అందుపుచ్చుకోవాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాబోవు ఐదు సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాలు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని యువత ప్రతి అంశాన్ని ఉపయోగించుకొని జీవితంలో పైకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ టి రాహుల్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం భారత ప్రభుత్వం యువతకు అందించే అవకాశాలను అందిపుచ్చుకోవాలని జీవితంలో కెరీర్ పరంగా ఉన్నత స్థాయిలో నిలుస్తారని తెలిపారు. ఈ పోటీలలో తాడేపల్లిగూడెం, గణపవరం పాలకొల్లు ,భీమవరం వివిధ కళాశాల విద్యార్థులు, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దంపతుల ప్రమాదవశాత్తు మృతి పై స్పందించిన మంత్రి పార్ధ సారధి



నూజివీడు/అక్టోబర్ 26. ప్రభాతవార్త :నూజివీడు మండలము పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొండా రామారావు, ప్రశాంతి దంపతులు తమ పశువులను నీటి కోసం శనివారం చెరువులోకి దించిన భార్య భర్తలు. వాటి కోసం చెరువులోకి దిగి ప్రమాద వశాత్తు మృతి చెందారు.విషయం తెలుసుకున్న రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సంఘటన పట్ల తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. విషయం తెలిసిన వెంటనే తమ వ్యక్తిగత సిబ్బందిని,ప్రభుత్వ యంత్రాంగాన్ని, పోలీస్ సిబ్బందిని పార్టీ నాయకులను సంఘటన స్థలానికి వెళ్ళి తక్షణమే సహాయక చర్యలు చేపట్టమని మంత్రి ఆదేశించారు.తన కార్యాలయం ప్రత్యేక అధికారి ప్రకాశరావు తో పాటు తెలుగు దేశం పార్టీ నాయుకులు,ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ శ్రీ రొంగడి.కృష్ణ తదితరులను వెంటనే సంఘటన స్థలానికి పంపించి మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదవశత్తు మృతి చెందిన వారికి ప్రభుత్వం నుంచి అందే సహాయం త్వరగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలకు శ్రీకారం

## - సభ్యునికి ఐదు లక్షల బీమా సౌకర్యం

## -లక్ష రూపాయలు చెల్లించి జీవితకాల సభ్యత్వం తీసుకున్న ఎమ్మెల్యే ఆరిమిల్లి

తణుకు (ప్రభాతవార్త) :కేవలం 100 రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం తీసుకోండి, ఐదు లక్షల ప్రమాద భీమా సౌకర్యం పొందండి అంటూ తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయము వద్ద శనివారం తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ గతంలో ఉన్న దాని కన్నా భిన్నంగా ఈరోజు 100 రూపాయలు సభ్యత్వం తీసుకున్నవారికి ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని దానితోపాటు తెలుగుదేశం పార్టీలో గౌరవం కల్పించే విధంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడే విధంగా శాశ్వత సభ్యత్వాన్ని కూడా ఒక లక్ష రూపాయలు చెల్లించి జీవితకాల సభ్యత్వాన్ని పొందే అవకాశం తెలుగుదేశం పార్టీ కల్పించిందని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒక తెలుగుదేశం పార్టీలోనే జీవితకాల సభ్యత్వం ప్రవేశపెట్టిన గౌరవ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఒక వినూతమైన ఆలోచన చేసి జీవితకాలం సభ్యత్వాన్ని నమోదు ద్వారా టిడిపి కార్యకర్తలు గాని కార్యకర్తల కుటుంబ సభ్యులుకు అండగా నిలబడాలని అన్ని విధాలుగా పార్టీ ద్వారా సేవలు అందించాలని ఆలోచనతో ఈ కార్యక్రమం తీసుకోవడం జరిగిందన్నారు.ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఎవరికైతే ఏ ఇబ్బందులు ఉన్నాయో వారికి ఇబ్బందులను అధిగమించి విధంగా ముఖ్యంగా వారి పిల్లలకు చదువుకునేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అవకాశాలు కల్పిస్తూ ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా స్కిల్ ట్రైనింగ్ ఇచ్చి దేశ విదేశాలలో ప్లేస్మెంట్ వచ్చే విధంగా జరుగుతుందని అన్నారు. ఈ విధంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నమోదైతే అనేక ప్రయోజనాలు ఉంటాయని గత 42 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో కార్యకర్తలు అధికమైన వంటి ప్రయోజనాలు ఇస్తూ కార్యకర్తలు పార్టీగా తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిందనిఅన్నారు. ఈ తెలుగుదేశం ప్రభుత్వంలో కార్యకర్తలకు అండగా నిలబడి కార్యకర్తల సంక్షేమానికి ఈ సభ్యత్వ నమోదును వేదికగా చేసుకొని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని అన్నారు. తణుకు శాసనసభ్యులుగా అయిన నేను శాశ్వత సభ్యత్వం నిమిత్తం లక్ష రూపాయలు చెల్లించానని అలాగే నియోజకవర్గంలో ఉన్న కార్యకర్తలు మీ యొక్క సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా 100 రూపాయలు సభ్యత్వాన్ని పొందుతే 5 లక్షల వరకు భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడే శాశ్వత సభ్యత్వానికి లక్ష రూపాయలు చెల్లించాలని జీవితకాల సభ్యత్వం పొందే అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ సభ్యత్వం ద్వారా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వారు కుటుంబ సభ్యులకు అనేక ప్రయోజనాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'ఓ అందాల రాక్షసి' రిలీజ్‌కు రెడీ

దర్శకుడిగా, హీరోగా, సంగీత దర్శకుడిగా, కథకుడిగా షెరాజ్ మెహదీ ఇటు తెలుగు, అటు తమిళ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటూ వస్తున్నారు. షెరాజ్ మెహదీ ప్రస్తుతం తెలుగు ఆడియెన్స్ ముందుకు 'ఓ అందాల రాక్షసి' అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా మరోసారి రాబోతున్నారు. ఈ చిత్రంలో షెరాజ్ మెహదీ హీరోగా విహాని హెగ్డే, కృతివర్మలు హీరోయిన్లుగా నటించారు. స్కై ఈజ్ ది లిమిట్ బ్యానర్ మీద సురీందర్ కౌర్ నిర్మాతగా తేజిందర్ కౌర్ సహనిర్మాతగా షేర్ సమ



ర్పణలో 'ఓ అందాల రాక్షసి' చిత్రం రాబోతోంది. ఇంతవరకు షెరాజ్ మెహదీ హీరోగా, విలన్‌గా, దర్శకుడిగా, సంగీత దర్శకుడిగా తన సత్తాను చాటుకున్నారు. ప్రస్తుతం ఓ అందమైన ప్రేమకథా చిత్రంతో షెరాజ్ అందరినీ ఆకట్టుకునే ప్రయత్నం చేస్నున్నారు. ఇక ఈ మూవీ షూటింగ్ అంతా పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఈచిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. ఈసందర్భంగా ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 'డైరెక్టర్, హీరో, మ్యూజిక్ డైరెక్టర్ షెరాజ్ మెహదీ మాట్లాడుతూ' అందరికీ నమస్కారం. 'ఓ అందాల రాక్షసి' సినిమాకు భాష్యశ్రీ గారు కథ, మాటలు, పాటలు రాశారు. అలాగే స్క్రీన్‌ప్లేలో కూడా సపోర్ట్ చేశారు. ఆయన సహకారం వల్లే ఈసినిమా ఇంత బాగా చేయగలిగాం. భాష్యశ్రీకి థ్యాంక్స్ చెబుతున్నా. 'ఓ అందాల రాక్షసి' సినిమా గ్లామర్ బేస్డ్ మూవీ కాదు. మంచి కంటెంట్ ఉన్న సినిమా. ఒకరకంగా ఇది వుమెన్ ఓరియెంటెడ్ మూవీ అనుకోవచ్చు. మహిళల గురించిన అంశాలు ఉంటాయి. అమాయక మహిళలు కొందరి చేతిలో ఎలా మోసపోతున్నారు అనేది సినిమాలో చూపిస్తున్నాం. అలాగే మోసం చేసేవారికి శిక్ష కూడా ఉంటుందని చెబుతున్నాం. సుమన్, తమ్మారెడ్డి భరద్వాజ ఇంపార్టెంట్ రోల్స్‌లో నటించారు. 'రైటర్ భాష్యశ్రీ మాట్లాడుతూ' అందరికీ నమస్కారం. 'ఓ అందాల రాక్షసి' సినిమాకు నేను కథ, మాటలు, పాటలు రాశాను. మా డైరెక్టర్, హీరో షెరాజ్ మెహదీకి థ్యాంక్స్ చెబుతున్నా. ఆయన ఒక వెర్సటైల్ పర్సన్. డైరెక్షన్, మ్యూజిక్ డైరెక్షన్ చేస్తూ హీరోగానూ నటించారు. ఆయన వల్లే ఈ సినిమా ఇంత బాగా వచ్చింది. కంటెంట్ ఓరియెంటెడ్ మూవీ ఇది. గ్లామర్‌కు ప్రాధాన్యత ఇవ్వకుండా స్ట్రాంగ్ స్క్రిప్ట్ మీద వెళ్లాం. త్వరలోనే మీ ముందుకు మా 'ఓ అందాల రాక్షసి' సినిమాను తీసుకొస్తున్నాం. మీ అందరికీ తప్పకుండా మూవీ నచ్చుతుంది అన్నారు. 'హీరోయిన్ విహాన్వి హెగ్డే మాట్లాడుతూ' హాయ్.. నాకు తెలుగు బాగా రాదు. డైరెక్టర్ షెరాజ్ గారు 'ఓ అందాల రాక్షసి' కథ చెప్పినప్పుడు ఎంతో ఇంప్రెస్ అయ్యాను. ముఖ్యంగా నా క్యారెక్టర్‌లో ఎన్నో షేడ్స్ ఉంటాయి. ఇలాంటి క్యారెక్టర్‌లో అవకాశం ఇచ్చినందుకు షెరాజ్‌కి థ్యాంక్స్ చెబుతున్నా. కథలో కమర్షియల్ అంశాలతో పాటు మెసేజ్ కూడా ఉంది. తెలుగు ప్రేక్షకులు 'ఓ అందాల రాక్షసి' సినిమాను ఆదరిస్తారని కోరుకుంటున్నా. మీ అందరికీ నచ్చేలా సినిమా ఉంటుంది అన్నారు. 'హీరోయిన్ నేహా దేశ్ పాండే మాట్లాడుతూ' 'ఓ అందాల రాక్షసి' సినిమాలో నటించే అవకాశం రావటం హ్యాపీగా ఉంది అన్నారు.

తెర

# సక్సెస్ మీట్‌లో 'పొట్టేల్' టీం

యువచంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్‌రోల్స్‌లో సాహిత్ మోత్ఖూరి డైరెక్ట్ చేసిన రెవల్యూషనరీ బ్లాక్ బస్టర్ 'పొట్టేల్'. ఈ చిత్రంలో అజయ్ పవర్‌ఫుల్ రోల్‌లో అదరగొట్టారు. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంత్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే ఈ చిత్రాన్ని నిర్మించారు. అక్టోబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదలైన ఈ మూవీ అన్నివర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకొని, విమర్శకులు ప్రశంసలు అందుకొని ఘన విజయాన్ని సాధించి సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా టీం సక్సెస్ మీట్‌ని నిర్వహించింది. డైరెక్టర్ సాహిత్ మోత్ఖూరి మాట్లాడుతూ, సినిమాకి 80 శాతం రివ్యూలు పాజిటివ్‌గా వచ్చాయి. ఈ మధ్యకాలంలో ఇంత పాజిటివ్ ఏ సినిమా రాలేదు. అందరూ హానెస్ట్ సినిమా అని చెబుతున్నారు. యువ, అనన్య, అజయ్, నోయల్ అందరి పెర్ఫార్మెన్స్‌లకు చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. ప్రతి థియేటర్‌లో సినిమాకి స్టాండింగ్ ఒవేషన్ వస్తోంది.ఇంత గొప్పగా రెస్పాన్స్ ఇచ్చినందుకు ఆడియన్స్‌కి థాంక్‌యూ. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ థాంక్. ఈ సినిమా చేసినందుకు చాలా ఫీలౌతున్నాను. అందరూ థియేటర్స్‌లో చూడాలని కోరుకుంటున్నాను. హీరో యువచంద్ర కృష్ణ మాట్లాడుతూ, ఈ సినిమా చూసిన అందరూ కొత్త యాక్టర్‌లా కాకుండా అనుభవం వున్న నటుడిగా నటించానని చెప్పారు. ఇది చాలా పెద్ద కాంప్లిమెంట్. ఇంత మెమరబుల్ క్యారెక్టర్ ఇచ్చిన సాహిత్‌కి థాంక్‌యూ. నిర్మాతలు చాలా ఫ్యాషన్‌తో ఈ సినిమా చేశారు. సినిమాలో పనిచేసిన అందరికీ థాంక్. చాలా ఫ్యాషన్ ఉన్న సినిమా ఇది. అజయ్ అన్న విక్టరీని ఆడియన్‌గా సెలబ్రేట్ చేసుకుంటున్నాను. ఆనన్యని అందరూ బుజ్జమ్మ అని పిలుస్తున్నారు. నోయల్ చాలా డెప్త్ ఉన్న క్యారెక్టర్ చేశాడు. ఆడియెన్స్ సపోర్ట్ ఇంకా కావాలి. తప్పకుండా అందరూ థియేటర్స్‌లో చూడండ్డి అన్నారు. హీరోయిన్ అనన్య మాట్లాడుతూ, ఈ సినిమాకి ప్రేక్షకులనుంచి వస్తున్న రెస్పాన్స్ అద్భుతం. మేము ఊహించిన దానికంటే చాలా గొప్ప రెస్పాన్స్ వస్తుంది. ప్రీమియర్స్, ఫస్ట్ డేకి ఆడియన్స్ వచ్చి ఇంత సపోర్ట్ ఇవ్వడం చాలా ఆనందంగా వుంది థాంక్యూ సోమచ్ ఆడియన్స్. థియేటర్స్ 100% ఫీల్ అయ్యాయి. నా రోల్ గురించి చాలా మంది ప్రత్యేకంగా మాట్లాడుకుంటున్నారు ఆడియన్స్ నన్నుబుజ్జమ్మ అని పిలుస్తుంటే చాలా ఆనందంగా వుంది. అందరికీ థాంక్‌యూ సోమచ్. మాతృదేవోభవ సినిమాకి ఎలా కనెక్ట్‌అయ్యారో అలాగే కనెక్ట్ అవుతారు. ఈ సినిమాని థియటర్‌లో ఎక్స్‌పీరియన్స్ చేయాలని అన్నారు. యాక్టర్ నోయల్ మాట్లాడూత, నా ఫ్రెండ్స్ అందరితో కలిసి ఈ సినిమా చూశాను. అందరూ చాలా మంచి సినిమా చేసావ్ ఈ సినిమాలో నువ్వు పార్ట్ అవడం చాలా ప్రౌడ్‌గా ఉంది అనిచెప్పారు. నాకు చాలా ఆనందంగా వుంది. ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన సాహిత్‌కి థాంక్యూ. చాలా ఫ్యాషన్‌తో సినిమా చేశారు. అనన్య ఈ సినిమాతో స్టార్‌లెవల్‌కి వెళ్లిపోవాలి. తన క్యారెక్టర్‌కి చాలా మంచి కాంప్లిమెంట్స్ వస్తున్నాయి. ఇంత మంచి సినిమాలో పార్ట్ కావడం ఆనందంగా వుందన్నారు. ప్రొడ్యూసర్స్ సురేష్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఒక మంచి సినిమా తీశామన్నారు.



# చీరలో పూజా హెగ్డే దివాళి గ్లామర్

టాలీవుడ్ హీరోయిన్ పూజా హెగ్డే ప్రతిసారి తన స్టైల్, గ్లామర్‌తో అభిమానులను ఆకట్టుకుంటూ ఉంటుంది. రీసెంట్‌గా తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో పూజా హెగ్డే పలు ఫోటోలను షేర్ చేయగా, అవి ప్రస్తుత సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'దివాలి సెషన్ ముందుగానే స్టార్ట్ అయింది ఈ యేడాది' అంటూ ఫోటోలకు క్యాప్షన్ జోడిస్తూ పూజా తన ఫ్యాన్స్‌కు ఫెస్టివ్ మూడ్‌ను ముందుగానే తెచ్చింది. అందులో ఉన్న ట్రెడిషనల్ లుక్, ఆమె ధరించిన చీర, ఆభరణాలు అన్నీ కూడా మెరిసిపోతున్నాయి. ఆ ఫోటోలలో పూజా హెగ్డే ఎలిగెంట్ క్రీమ్ కలర్ చీరలో, ఎంబ్రాయిడరీ బ్లౌజ్, మెరిసే జ్యుయెల్లరీ ధరించి, చాలా గ్లామరస్‌గా కనిపిస్తుంది. సింపుల్ అయినా, ట్రెడిషనల్ లుక్‌లో మెరిసిపోతూ పూజా తన గ్లామర్‌తో మళ్లీ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ ఫోటోలు విడుదైన తర్వాత నెట్టింట తెగ వైరల్ అవుతుండడంతో పూజా హెగ్గే దివాళీ సెలబ్రేషన్స్ నిజంగానే ముందుగా మొదలయ్యాయని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. సినిమాల విషయానికి వస్తే, పూజా హెగ్డే తన కెరీర్‌లో మరో సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నారు. ఇటీవల కొన్నాళ్లు సక్సెస్‌కు దూరంగా ఉన్న ఆమె, ఇప్పుడు మళ్లీ పాన్ ఇండియా ప్రాజెక్టులతో బిజీ అయిపోయింది.



# 'బఘీర' సెకండ్ సింగిల్ రిలీజ్

ఉగ్రమ్ ఫేమ్ రోరింగ్ స్టార్ శ్రీమురళి ఎక్సయిటింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బఘీర'తో అలరించబోతున్నారు. ప్రశాంత్ నీల్ ఈ చిత్రానికి కథ అందించారు. డాక్టర్ సూరి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిలింస్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ నిర్మించిన ఈ మూవీ అక్టోబరు 31న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఫస్ట్ సింగిల్, ట్రైలర్ ఇప్పటికే సంచలనాన్ని సృష్టించాయి. ఇప్పుడు సెకండ్ సింగిల్ పరిచయమేలే రిలీజ్ చేశారు మేకర్స్. ఈ పాట శ్రీమురళి, రుక్మిణి వసంత్ ప్రేమకథని ప్రజెంట్ చేసింది. బి అజనీష్ లోక్‌నాథ్ స్వరపరిచిన ఈ హార్ట్ టచ్చింగ్ నంబర్, రెండు పాత్రల మధ్య కెమిస్ట్రీని అందంగా చూపించింది. శ్రీమురళి టఫ్ పోలీసు ఆఫీసర్, స్త్రీలకు హాని కలిగించే వారిని కఠినంగా శిక్షిస్తుంటాడు. రుక్మిణి సున్నితమైన ప్రవర్తన కలిగిన డాక్టర్. రెండు డిఫరెంట్ వ్యక్తిత్వాలు పాటలో బ్యూటీఫుల్ అండ్ డైనమిక్‌గా ప్రజెంట్ చేశారు. రాంబాబు గోసాల లవ్లీ లిరిక్స్ ఆకట్టుకున్నాయి. రితేష్ జి రావు తన వోకల్స్‌తో మెస్మరైజ్ చేశారు. ఈ పాట లీడ్ పెయిర్ మధ్య డాజ్లింగ్ కెమిస్ట్రీని హైలైట్ చేస్తుంది. ఈ చిత్రానికి ఎజె శెట్టి సినిమాటోగ్రఫీ, ఎడిటర్‌గా ప్రణవ్ శ్రీ ప్రసాద్, ఆర్ట్ డైరెక్టర్‌గా రవి సంతేహాక్లు పని చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్‌ఎల్‌పి తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తోంది. తారాగణం: శ్రీమురళి, రుక్మిణి వసంత్, ప్రకాష్ రాజ్, రంగాయణ రఘు, అచ్యుత్ కుమార్, గరుడ రామ్, తదితరులు. సాంకేతిక సిబ్బంది: నిర్మాత: విజయ్ కిరగందూర్, బ్యానర్: హోంబలే ఫిల్మ్స్, కథ: ప్రశాంత్ నీల్, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్, దర్శకత్వం: డాక్టర్ సూరి, తెలుగు రిలీజ్: ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పి, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: ఎకె శెట్టి, సంగీతం: బి.అజనీష్ లోక్‌నాథ్, ఎడిటర్: ప్రణవ్ శ్రీ ప్రసాద్, యాక్షన్: చేతన్ డి సౌజా, ఆర్ట్ డైరెక్టర్: రవి సంతేహాక్లు, పిఆర్‌వొ: వంశీ-శేఖర్.



# నవంబరు 8న 'జాతర'

ప్రస్తుతం కొత్త తరం ఇండస్ట్రీలోకి వచ్చి బాక్సాఫీస్ వద్ద మ్యాజిక్‌ను క్రియేట్ చేస్తున్నారు. మల్టీ టాలెంట్‌తో వస్తున్న యూత్ ఇండస్ట్రీలోకి కొత్త మేకింగ్, టేకింగ్‌ను తీసుకొస్తున్నారు. దర్శకత్వం, రచయిత, హీరోగా తమ తమ టాలెంట్‌లను చాటుకుంటున్న ఈ చిత్రంలో జాతర అనే చిత్రంతో మరో కొత్త టీం ఇండస్ట్రీలోకి రాబోతోంది. గల్లా మంజునాథ్ సమర్పణలో మూవీటెక్ ఎల్ఎల్‌సితో కలిసి రాధాకృష్ణ ప్రొడక్షన్ కంపెనీ పతాకంపై రాధాకృష్ణారెడ్డి, శివశంకర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. సతీష్ బాబు రాటకొండ నటిస్తూ, దర్శకత్వం వహించిన జాతర చిత్రానికి సంబంధించి ఇది వరకు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకుంది. ఇంతవరకు ఎవ్వరూ టచ్ చేయని పాయింట్‌తో రగ్డ్‌గా, ఇంటెన్స్ డ్రామాతో జాతర చిత్రం రాబోతోంది. చిత్తూరు జిల్లా బ్యాక్ డ్రాప్‌లో జరిగే జాతర నేపథ్యంలో ఈ సినిమా నవంబర్ 8న థియేటర్లలోకి రాబోతోంది. ఈచిత్రంలో దీయా రాజ్ కథానాయికగా నటించగా, ఆర్.కె.పిన్న పాల, గోపాల్ రెడ్డి, మహబూబ్ బాషా, సాయి విక్రాంత్ సహాయక పాత్రల్లో నటించారు. కె.వి.ప్రసాద్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, శ్రీజిత్ ఎడవణ సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీ నవంబర్ 8న భారీ ఎత్తున రిలీజ్ కాబోతోంది. తారాగణం: సతీష్ బాబు రాటకొండ, దీయా రాజ్, ఆర్.కె.పిన్న పాల, గోపాల్ రెడ్డి, మహబూబ్ బాషా, సాయి విక్రాంత్. సాంకేతిక బృందం: సమర్పణ: గల్లా మంజూనాథ్, నిర్మాతలు: రాధాకృష్ణారెడ్డి, శివశంకర్ రెడ్డి, బ్యానర్లు: రాధాకృష్ణ ప్రొడక్షన్ కంపెనీ, మూవీటెక్ ఎల్ఎల్‌సి, రచన, దర్శకత్వం: సతీష్ బాబు రాటకొండ, కెమెరామెన్: కె.వి.ప్రసాద్, సంగీతం: శ్రీజిత్ ఎడవణ, పిఆర్‌వొ:సాయి సతీష్.







# బ్లాక్ అండ్ వైట్ మెరుపులో శ్రియ

బ్లాక్ అండ్ వైట్ మెరుపు శారీ ధరించింది శ్రియ. ఆ శారీపై మ్యాచింగ్ నలుపు రంగు రవికలో తనదైన మార్క్ క్లీవేజ్ బ్యూటీని హైలైట్ చేసింది. అమ్మడి మేకప్ అలంకరణ ప్రతీది శ్రియని మరింత అందంగా తీర్చిదిద్దాయి. గులాబీ రంగు లిప్‌స్టిక్.. మ్యాచింగ్ ఐలైనర్.. చెవిపోగులు.. చేతికి ధరించిన గాజులు ప్రతీ యాక్సరీస్ శ్రియ బ్యూటీని మరింత ఫోకస్ చేస్తున్నాయి. పాల నురుగుల శరీర సౌందర్యంతో బ్యూటీ ధగధగలాడిపోతుంది. వివిధ భంగిమల్లో కెమెరాకి ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈఫొటో నెట్టింట వైరల్‌గా మారింది. మహేష్ మేనల్లుడి మూవీ రంగంలోకి ఆసంస్థ ఈ మధ్య కాలంలో శ్రియ ఇలా కనిపించింది లేదు. ఎక్కవగా స్విమ్ షూట్‌లోనే దర్శనమిస్తుంది. డిజైనర్ దుస్తులకు దూరంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో చీరందంలో నెటిజనుల్ని మరింత ఆకర్షిస్తుంది. దీంతో అభిమానులు తమదైన శైలి కామెంట్లతో హీటెక్కిస్తున్నారు. శ్రియా బ్యూటీని ఇలా మెయింటెన్ చేసినంత కాలం అమ్మడు సినిమాలు చేయపోయినా ఫర్వాలేదు. సోషల్ మీడియాలో భారీగా ఫాలోయింగ్ ఉన్న నటి. నాటి జనరేషన్ నుంచి నేటి జనరేషన్ అభిమానుల్ని సంపాదించుకోవడం శ్రియకే చెల్లింది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కెరీర్‌పరంగా ఇప్పుడంత యాక్టివ్‌గాసినిమాలు చేయలేదు.



# 'పుష్ప -2' ది రూల్ సరికొత్త రికార్డు

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ సెన్సేషనల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఇండియన్ ఫిలిం 'పుష్ప-2'. ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేమికులు ఎదురు చూస్తున్న ఈ చిత్రాన్ని భారతదేశ ప్రముఖ నిర్మాణ సంస్థలో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్‌పై అభిరుచి గల నిర్మాతలు నవీన్‌ఎర్నేని, ప్రేమికులు ఎదురు చేస్తున్న ఈ చిత్రాన్ని భారతదేశ ప్రముఖ నిర్మాణ సంస్థలో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్‌పై అభిరుచి గల నిర్మాతలు నవీన్‌ఎర్నేని, రవిశంకర్.వై లు సుకుమార్ రైటింగ్స్ అసోసియేషన్‌తో నిర్మిస్తున్నారు. రోజు రోజుకు పుష్ప-2 చిత్రంపై అంచనాలు పెరుగుతూ వస్తున్నాయి. ఇప్పటి వరకు ఈ చిత్రం నుంచి వచ్చిన అప్‌డేట్‌తో పాటు ప్రమోషనల్ కంటెంట్ కూడా ఇందుకు కారణంగా చెప్పుకోవచ్చు. విడుదలైన టీజర్, రెండు పాటలు ఎంతటి సెన్సేషన్స్ సాధించాయో చెప్పాల్సిన అవసరం లేదు. డిసెంబరు 5న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు ఇటీవల జరిగిన నేషనల్ ప్రెస్‌మీట్‌లో తెలియజేశారు నిర్మాతలు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో సెన్సేషనల్ న్యూస్‌ను వెల్ల డించారు మేకర్స్. పుష్ప -2 చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఆరు భాషల్లో కలిపి 11,500 స్క్రీన్స్ ల్లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు మేకర్స్. ఇండియాలో 6500 స్క్రీన్స్ ల్లో, ఓవర్సీస్‌లో 5000 స్క్రీన్స్ ల్లో గ్రాండ్ విడుదకు ప్లాన్ చేస్తున్నామని తెలిపారు నిర్మాతలు. అయితే ఇది బెగ్గెస్ట్ రిలీజ్ ఇండి యన్ సినిమాగా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటి వరకు ఏ ఇండియన్ సినిమాకు కూడా ఇలాంటిఘనత సాధించలేదని అంటున్నాయి. ఇండియన్ ఫిల్మ్ సర్కిల్స్. ఇక పుష్ప-2 బాక్సాఫీస్ రూల్‌లో కలెక్షన్ల పరంగా బాక్సాఫీస్ వద్ద ఎన్నో సంచనాలు కూడా సృష్టిస్తుందని అంటున్నాయి ట్రేడ్ విశ్లేషకులు.



# నవంబరు 14న 'దేవకి నందన వాసుదేవ'

సూపర్‌స్టార్ మనవడు, సూపర్‌స్టార్ మహేష్ మేనల్లుడు అశోక్ గల్లా తన సెకండ్ మూవీ 'దేవకి నందన వాసుదేవ'ల్లో మాస్ యాక్షన్-ప్యాక్డ్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే మొదటి రెండు పాటలు సూపర్‌హిట్ అయ్యాయి. గుణ 369తో ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబిక ప్రొడక్షన్స్ బ్యాన్‌పై సోమినేని బాలకృష్ణ నిర్మించారు. శంకర్ పిక్చర్స్ ఈ మూవీ వరల్డ్‌వైడ్ థియేట్రికల్ రైట్స్‌ను భారీ ధరకు దక్కించుకుని, బిగ్గర్ రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నారు. డివైన్ ఎలిమెంట్స్‌తో కూడిన ఈ యాక్షన్ ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో అశోక్‌గల్లా సరసన వారణాసి మానస కథానాయికగా నటించింది. ఈ చిత్రానికి హనుమాన్ ఫేమ్ క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కథ అందించారు. సాయి మాధవ్ బుర్రీ డైలాగ్స్ రాశారు. ఈ చిత్రానికి సంగీతం భీమ్స్ సిసిరోలియా అందించగా, సినిమాటోగ్రఫీని ప్రసాద్ మూరెళ్ల, రసూల్‌ఎల్లోర్ నిర్వహిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్ దేవకి నందన వాసుదేవరా మూవీ నవంబర్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. నటీనటులు: అశోక్‌గల్లా, వారణాసి మానస. సాంకేతిక సిబ్బంది: కథ: ప్రశాంత్ వర్మ, దర్శకత్వం: అర్జున్ జంధ్యాల, నిర్మాత: సోమినేని బాలకృష్ణ, బ్యానర్: లలితాంబిక ప్రొడక్షన్స్, సమర్పణ: నల్లపనేని యామిని, సంగీతం: భీమ్స్ సిసిరోలియా, డీవోపీ: ప్రసాద్ మూరెళ్ల, రసూల్, ఎల్లోర్, ఎడిటర్: తమ్మిరాజు, డైలాగ్స్: బుర్రా సాయి మాధవ్, పబ్లిసిటీ డిజైనర్: ధని ఏలే, పీఆర్వో: వంశీ-శేఖర్.



# బ్యాంకర్‌గా ఎంతోమందికి స్ఫూర్తి..

నెలలు నిండుతున్నాయి.. అయిన వాళ్లకు దూరంగా వేరే ప్రాంతంలో ఒంటరిగా ఉండాలి. కటి ప్రాంతంలో వంద రాడ్లతో కొట్టినట్టుగా నొప్పి. దీనికితోడు పూర్తిచేయాల్సిన కొత్త సబ్జెక్టులు. ఎందుకు శ్రమ.. విశ్రాంతి తీసుకోక చాలామంది ఈ సలహానే ఇచ్చారు. కానీ తడికమళ్ల అనూష మాత్రం పట్టుదలగా చదువు కొనసాగించింది. బ్యాంకర్‌గా ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచింది. ఆ ప్రయాణాన్ని గూర్చి తెలుసుకుందాం..




పెద్ద చదువులెందుకు? ఇంటిని చూసుకోక ఉద్యోగాలెందుకు.. ఇలాంటి మాటలు చాలామంది అమ్మాయిల్లాగే నేనూ విన్నా. మాది పశ్చిమగోదావరి జిల్లాలోని లక్కవరం. ఊళ్లో ప్రాథమిక విద్య వరకే ఉంది. దీంతో ఆపై చదువులన్నీ పక్క ఊళ్లలోనే చదివా. నాననన గంగరాజు రైతు, అమ్మ భ్రమరాంబ. ఇంజినీరింగ్‌లో మా కాలేజీ తొలి లేడీచైర్‌పర్సన్ నేను.క్యాంపస్ ప్లేసమెంట్‌లో ఉద్యోగాన్నీ తెచ్చుకున్నా. కానీ ఇంజినీరింగ్‌లో మా కాలేజీ తొలి లేడీఛైర్‌పర్సన్ నేను. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ఉద్యోగాన్నీ తెచ్చుకున్నా. కానీ ఇంజినీరింగ్ పూర్తవ్వగానే ఉద్యోగం మాన్పించి ఇంటికి తీసుకొచ్చేశారు. అయినవాళ్ల నుంచి పెళ్లి చేయమన్న ఒత్తిడి. కానీ నేను ఊరుకోలేదు. నాన్నని ఆరునెలలు బతిమాలితే ఉద్యోగానికి సరేనన్నారు. అలా మూడేళ్లు గడిచాయో లేదో మళ్లీ పెళ్లి ప్రస్తావన. నాకేమో పై చదువులు చదివి, ఉద్యోగం చేయాలని! పెళ్లి చూపుల్లో అదే చెబితే వద్దని కొందరంటే.. ఏడాది చేసి మానేయమన్నవారు ఇంకొందరు. అప్పుడు మావారు సాయి యశ్వంత్ సంబంధం వచినచంది. ఆయన అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. తనతోపాటు అత్తమామలూ ప్రోత్సమించడంతో చదువుపై దృష్టిపెట్టా.

**స్కాలర్‌షిప్ వచ్చింది...** జీమ్యాట్‌లో 98% మార్కులు రావడంతో పూర్తి స్కాలర్‌షిప్‌తో అమెరికాలోని సౌత్ కరోలినా యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ ఎంబిఎలో సీటొచ్చింది.కోర్సు కష్టమైనా.. ఛాలెంజ్‌గా తీసుకున్నా టాపర్‌గా నిలవడమే కాదు.. ఏడాదిలోపే కాలేజీలోనిగ్రాడ్యుయేట్ విమెన్ ఇన్ బిజినెస్ (జిడబ్ల్యూఐబి)కి ప్రెసిడెంట్‌నీ అయ్యా. మేనేజ్‌మెంట్ మహిళా విద్యార్థులకు అవకాశాలు కల్పించడం. నెట్‌వర్కింగ్, మెంటార్‌షిప్ వగైరా అంశాల్లో అనుభవజ్ఞుల ద్వారా సాయమందించడం ఈ సంస్థ ఉద్దేశం. ఆ కార్యక్రమాలను ప్రతివారం నిర్వహించడం నా బాధ్యత. అంతా సవ్యంగా సాగుతోందదనగా ప్రెగెన్సీ వచ్చింది. నెలలు గడుస్తున్నకొద్దీ కటి ప్రాంతంలో తీవ్రమైన నొప్పి. వంద రాడ్లతో కొట్టినట్లుండేది. ఇది చాలదన్నట్లు ఇంటర్న్ ఇప్ వేరే ప్రాంతంలో చేయాల్సి వచ్చింది. మూణ్ణెళ్లు ఒంటరిగా ఉండాలి. అద్దెకు తీసుకున్న గదేమో మూడో అంతస్థు. మెట్లు ఎక్కి దిగాలి.అయినా పట్టుదలగా పూర్తిచేసి బ్యాంక్ ఆఫ్ అమెరికాలో ఉద్యోగం సంపాదించుకున్నా.

నెలలు నిండుతోంటే మరో సవాలు.కోర్సులో చివరి సెమిస్టర్ పారిస్‌లో పూర్తిచేయాలి. నా పరిస్థితి చెప్పి ఇక్కడే పూర్తిచేసే అవకాశమివ్వమంటే.. 8 సబ్జెక్టులు చదవాలన్నారు. మామూలుగా చదవాల్సింది మూడే! పైగా కొత్త సబ్జెక్టులు.. భయమేసింది. అసలేఎక్కడ్నుంచో వచ్చిన అమ్మాయి ప్రెసిడెంట్ అయ్యిందన్న భావన తోటివిద్యార్థుల్లో ఉండేది. వాళే, తెలిసివారు అంతా చదువు పక్కనపెట్టేయమ న్నావారే. అప్పుడు మావారు బిడ్డ ముఖ్యమే. దాంతోపాటే నీ కెరియర్ కూడా. కష్టమనుకుంటే ఏదీ చేయలేం. రెండూ సమన్వయం చేసుకోగలనని నీకు అనిపిస్తే ప్రయత్నించమన్నారు. దీనికితోడు బిడ్డకోసం భగవద్గీత చదివేదాన్ని. దానిలో ఫలితాన్ని ఆశించకు.. నీవంతు ప్రయత్నం చెయ్యి అన్నమాటా నన్ను ఆకర్షించింది. నాయకురాలి స్థానంలో ఉన్న నేను స్ఫూర్తిగా నిలవాలి కానీ భయపడకూడదు అనుకుంటూ బాబు పుట్టాక వాడిని చూసుకుంటూ నిద్రలేని రాత్రులు గడిపా అయినా చదువుకుని పరీక్షలు రాశా. 98% మార్కులు సాధించా నా కృషికి రాల్ఫ్ ఇ జాన్సన్ ఎక్సంప్లరీ లీడర్‌షిప్ అవార్డూ దక్కింది. ప్రస్తుతం అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్‌గా చేస్తున్నా. బాబు కిప్పుడు 8 నెలలు. తొలి రోజుల్లో అమ్మానాన్నలు చూసుకున్నారు. ఇప్పుడు అత్తమామలు బాబును చూసుకుంటూ నీకు నచ్చింది నువ్వు చేయ్యంటూ ప్రోత్సహిస్తున్నారు. కాస్త ప్రోత్సహమిస్తే ఏ ఆడపిల్లైనా ఏదైనా సాధించగలదు. అందుకు ఉదాహరణ నేనే. అమ్మాయిలూ మీరూ నాలా ప్రయత్నం ఆపవద్దు. అప్పుడే విజయం సాధిస్తారు.. మీకు నా సలహా ఇది. □

# ఆమె వారికి ఆరాధ్య దేవత !

పోలీసులకు.. శాంతిభద్రతలనుకాపాడే క్రమంలో కాస్త కటువుగానే వ్యవహారిస్తారనే పేరు. కానీ, నాగాలాండ్‌లోని ఫెక్ జిల్లా ఎస్పీ ప్రీత్‌పాల్‌రూటు మాత్రం సెపరేటు. మయన్మార్‌తో అంతర్జాతీయ సరిహద్దు పంచుకుంటోన్న ఈ ప్రాంతంలో ఓ పక్క చట్టాన్ని పకడబందీగా అమలు చేస్తునే మరోవైపు సామాజికాభ్యుద్ధి కార్యక్రమాలెన్నో చేపట్టారు. ఇప్పుడవే ఆమెకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపుని తెచ్చాయి. తాజాగా ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ చీఫ్స్ ఆఫ్ పోలీస్ (ఐఎసిపి) ఉత్తమ పోలీస్ అధికారిణిగా ఎంపికయ్యారు. ప్రీత్‌పాల్ కైర్‌ది హరియాణ. బిడిఎస్ చేశారు. వాళ్లమ్మ నీ చదువు, ఉద్యోగం నీకు మాత్రమే ఉపయోగపడితే అర్థం లేదు.సమాజానికీ సాయపడాలి అనేవారట. ఆ మాటలు తన మనసులో బలంగా నాటుకున్నాయి. వైద్యురాలిగా పోలీసులు నిర్వహించిన అనేక సమజిక కార్యక్రమాల్లో భాగమయ్యారు. ఈ పని తనకి సంతృప్తితో పాటు స్ఫూర్తినీ ఇచ్చిందంటారు ప్రీత్‌పాల్. అందుకే మనసు తరవాత సివిల్ సర్వీసెస్‌పైకి మళ్లింది. దీనిద్వారా మరింత మందికి ప్రయోజనం కల్పించొచ్చని ఆమె నమ్మకం అనుకున్నట్లుగానే యూపీస్సీ పరీక్షలు రాసి 2016లో ఐపిఎస్‌గా ఎంపికయ్యాడు.

**సమర్థమైన అధికారిణిగా...** శిక్షణ పూర్తి చేసుకున్నాక నాగాలాండ్‌లో తుయెన్ సాంగ్‌లో మొదటి పోస్టింగ్ ఇచ్చారు. తరవాత నోక్లక్ జిల్లాలో ఎస్పీగా పనిచేశారు. ఆపై నాగాలాండ్‌లో కొత్తగా ఏర్పాటైన ఫెక్ జిల్లాకు తొలి ఎస్పీగా నియమితుల య్యారు. అది మయన్మార్‌తో సరిహద్దుని పంచుకుంటుంది. సున్నితమైన ఆ ప్రాంతంలో ఘర్షణలు నిత్యకృత్యం. ముఖ్యంగా సాయుధ వేర్పాటువాదుల ప్రాబల్యం, మాదక ద్రవ్యా వ్యాపారం అక్కడి ప్రజల జీవితాల్ని దుర్భరంగా మార్చేశాయి. దీనికి తోడు సరిహద్దు రక్షణ మరో అతిపెద్ద సవాల్. ఓ మహిళ.. అందులోనూ పిన్న వయస్కురాలు. ఇంతటి క్లిష్టతరమైన పరిస్థితుల్ని ప్రీత్‌పాల్ చక్కబెట్టగలరా? అని అంతా సందేహపడ్డారు. కానీ, ఆమె ఏ మాత్రం తడబడలేదు. నేరస్థులతో కఠినంగా వ్యవహారిస్తూనే మరో పక్క విద్యార్థి సంఘాలు, పౌర సమాజం.. ఇలా వివిధ వర్గాల వారితో కలిసి పనిచేయడం ప్రారంభించారు.




**నిరసన అందుకే......** పోలీసులంటే చట్టాన్ని, ప్రజల భద్రతను కాపాడటం మాత్రమే కాదు..వారిలో నైతిక విలువలను పెంపొందించాలి అనుకున్నారు. ఘర్షణలు తగ్గుముఖం పట్టాలంటే ముందు సామాజిక పరివర్తన రావాలి. వారికి సరైన ఉపాధి మార్గాలు కనిపించాలి అని భావించారు. పిల్లలు బడిబాట పట్టేలా చేశారు. విద్యార్థులకు ఉచిత కోచింగ్ తరగతులు, కెరియర్ గైడెన్స్, ఏర్పాటు చేశారు. తీవ్రవాదాన్ని అణచి వేయడానికి 'నాట్ గన్స్.. బట్ మెషీన్స్' పేరుతో స్థానికులను సిద్ధం చేశారు. ప్రతిభగల యువతకు స్కిల్ ట్రెయినింగ్ అందించారు. సోలార్ డ్రయ్యర్‌లు, ఎలక్ట్రిక్ సైకిళ్లు, స్వయం ఉపాధి యంత్రాలను స్కిల్ ట్రెయినింగ్ అందించారు. సోలార్ డ్రయ్యర్‌లు, ఎలక్ట్రిక్ సైకిళ్లు, తక్కువ ధరకే ఇప్పించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను నేర్పించారు. మహిళలకు నెలసరి పరిశుభ్రత, ఆర్థిక నిర్వహణ, నాయకత్వ లక్షణాలు నేర్చుకోవలసిన అవసరాన్ని తెలియజేశారు. మాదకద్రవ్యాలకు బానిసలైనవారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. చర్చలతో ఘర్షణ వాతావరణాన్నీ, ఉద్రిక్త పరిస్థితుల్నీ తగ్గించారు. మరో పక్క సరిహద్దు గ్రామాల్లో డ్రగ్స్ రవాణాపై కన్నెర్ర జేశారు. అంతర్జాతీయ ముఠాల ఆటకట్టించేందుకు కొన్నిసార్లు మారు వేషాల్లోనూ వెళ్లేవారు. ఇవన్నీ క్రమంగా అక్కడ ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చాయి. అందుకే, ఆమె ఎక్కడి నుంచి బదిలీ అయినా స్థానికులు రోడ్లెక్కి నిరసనలు చేశారు. నాగా గిరిజనుల్లోని ఖియామ్నీ యుంగన్' అనే గిరిజన తెగ.. ప్రీత్‌పాల్‌కి 'థేంషావో లామ్' అని తమ ఆరాధ్య దేవత పేరు పెట్టుకుంది. ఇదే జీవితంలో తనకు దక్కిన అరుదైన గౌరవంగా చెబుతారు ప్రీత్. అలానే, తాజా అవార్డుతో పాటు గతంలో.. ఇంటర్నేషనల్ ఇన్‌స్పిరేషన్ విమెన్- 2023, స్కోచ్ గోల్డ్-2023తో పాటు వరల్డ్ విమెన్ లీడర్‌షిప్ కాంగ్రెస్ 'గ్లోబల్ విమెన్ లీడర్-2024'లూ ఈ ఐపిఎస్‌ని వరించాయి. □

# పండ్లను వండేద్దాం..

పండ్లు ఆరోగ్యానికి మంచివో మనందరికీ తెలిసిందే. ఆయా సీజన్లలో దొరికే తాజా పండ్లను అలాగే తింటాం. లేదా సలాడ్, కస్టర్‌నడ రూపంలనఓ ఆరగిస్తాం. ఆ సంగతలా ఉంచితే..కాయగూరలతో చేసినట్లు పండ్లతోనూ కూరలు చేయొచ్చు. ఎప్పుడూ సొర, బీర, దోస..ల ఆంటివేనా అనిపిస్తే.. ఈ వైరైటీ వంటలు చేసి చూడండి.

## గ్రీన్ యాపిల్ కర్రీ..

**కావలసినవి :** గ్రీన్ యాపిల్-4, ఉల్లి తరుగు-అర కప్పు, నూనె-టేబుల్ స్పూన్, ఆవాలు, జీలకర్ర-అరచెంచా చొప్పున, కరివేపాకు-2 రెబ్బలు, వెల్లుల్లి తరుగు-రెండు చెంచాలు, పచ్చిమిర్చి-3, జీడిపప్పు పలుకులు-పావు కప్పు, ఉప్పు-తగినంత, కారం-చెంచా, కొబ్బరి పాలు-కప్పు, బ్రౌన్ షుగర్-చెంచా, కొత్తిమీర తరుగు-చారెడు.



**తయారీ :** కడియిలో నూనె కాగనిచ్చి ఆవాలు, జీలకర్ర కరివేపాకు, వెల్లుల్లి తరుగు, పచ్చిమర్చి ముక్కలు వేయాలి. అవి కాస్త వేగాక..జీడిపప్పు పలుకులు,ఉల్లి తరుగు వేసి వేయించాలి. రెండు నిమిషాల తర్వాత కారం, ఉప్పు, గ్రీన్ యాపిల్ ముక్కలు వేయాలి. బాగా కలియ తిప్పి కొన్ని నీళ్లు పోసి ముక్కలను మెత్తబడనివ్వాలి. అందులో కొబ్బరి పాలు, బ్రౌన్ షుగర్ వేసి ఇంకో రెండు నిమిషాలు ఉడికించి,కొత్తిమీర తరుగు వేసి దించేయాలి. ఇది అన్నం, చపాతీలు.. ఎందులోకైనా సూపర్‌గా ఉంటుంది.

## మిక్స్‌డ్ ఫ్రూట్ కుర్మా ..

**కావలసినవి :** ఈ కాలంలో దొరికే యాపిల్ తదితర పండ్ల ముక్కలు-రెండు కప్పులు, టొమాటో గుజ్జు-కప్పు, జీడిపప్పు-పావు కప్పు, గుమ్మడి గింజలు-2 చెంచాలు, కొబ్బరి తురుము-2 టేబుల్ స్పూన్లు, దానిమ్మ గింజలు-చెంచా, జీలకర్ర-చెంచా, దాల్చిన చెక్క-అంగుళం ముక్క-యకాలకులు-4, బిర్యానీ ఆకులు-2, అల్లం ముద్ద-చెంచా, పసుపు-పావు చెంచా,కారం-2 చెంచాలు, నూనె, ఉప్పు-తగినంత, మెంతి ఆకుల పొడి, మిరియాల పొడి, గరం మసాలా-చెంచా చొప్పున, ధనియాల పొడి-2 చెంచాలు, పుదీనా పొడి-2 చెంచాలు, పెరుగు-అర కప్పు, నెయ్యి-2 టేబుల్ స్పూన్లు, కుంకుమ పువ్వు - చెటికెడు.



**తయారీ :** జీడిపప్పు, గుమ్మడి గింజలను అర గంట వేడినీళ్లలో నానబెట్టి గ్రైండ్ చేయాలి. కడియిలో నూనె కాగిన తర్వాత జీలకర్ర, దాల్చిన చెక్క, యాలకులు, బిర్యానీ ఆకులు, అల్లం ముద్ద, టొమాటో గుజ్జు, జీడిపప్పు పేస్టు,కారం, ఉప్పు, పసుపు, మిరియాల పొడి, ధనియాల పొడి, పుదీనా పొడి వేసి కలియతిపానపలి.సన్న సెగ మీద ఐదు నిమిషదాలుంచి పెరుగు, మెంతి ఆకులు పొడి, గరం మసాలా వేయాలి. అడుగు భాగం మందంగా ఉననన పాత్రలో నెయ్యి వేసి డ్రైఫ్రూట్స్ పలుకులు, మఖానా, కిస్‌మిస్, ఫైనాపిల్,యాపిల్ ముక్కలు వేసి వేయించాలి.న గ్రేవీ ఉన్న కడియిలో ఈ వేయించిన పండ్ల మిశ్రమం వేసి కలియ తిప్పి మూత పెట్టాలి. నాలుగు నిమిషాల్లో కుర్మా ఉడికిపోతుంది. అందులో కొబ్బరి తురుము, దానిమ్మ గింజలు,కుంకుమ పువ్వు, కొత్తిమీర తరుగు వేసి నిమిషం తర్వాత దించేయాలి. ఈ మిక్స్‌డ్ ఫ్రూట్ కుర్మా హోటలలో స్టైల్లో చాలా బాగుంటుంది

## స్పైసీ కివీ కర్రీ...



**కావలసినవి :** కివీ పండ్లు-4, క్యాప్సికెం, టొమాటో ముక్కలు,ఉల్లి తరుగు-పావు కప్పు చొప్పున, పచ్చిమర్చి-5, కొబ్బరి పాలు-కప్పు, నూనె-2 టేబుల్ స్పూనునఓల, గరం మసాలా-చెంచా, మిరియాల పొడి-చెంచా, జీలకర్ర-అర చెంచా, యాలకులు-3, దాల్చిన చెక్క-అంగుళం ముక్క లవంగాలు-4, జీడిపప్పుల పొడి-2 చెంచాలు, బియ్యప్పిండి-చెంచా, కరివేపాకు-రెండు రెబ్బలు,కారం, పసుపు,ఉప్పు-తగినంత, అల్లం-వెల్లుల్లి పేస్టు-చెంచా, కొత్తిమీర తరుగు-చారెడు.

**తయారీ :** కివీ పండ్లను కడిగి ముక్కలు కోసుకోవాలి. కడాయిలో నూనె కాగిన తర్వాత జీలకర్ర, యాలకులు, దాల్చిన చెక్క లవంగాలు వేయాలి. అవి కాస్త వేగాక.. ఉల్లి తరుగు, అద ఇవేగాక, టొమాటో, క్యాప్సికం, మర్చి ముక్కలు, అల్లం-వెల్లుల్లి పేస్టు జతచేయాలి. నాలుగు నిమిరషాల తర్వాత కొన్ని నీళ్లు, పసుపు, ఉప్పు, గరం మసాలా, కారం, మిరియాల పొడి, జీడిపప్పుల పొడి, బియ్యపినపండి వేసికలియతిప్పాలి. అందులో కొబ్బరి పాలు, కివీ ముక్కలు వేసి..దగనగరపడిన తర్వాత దించి,కొత్తిమీర తరుగు వేయాలి. అంతే.. రంగూ రుచీ అద్భుతంగా ఉండే స్పైసీ కివీ కర్రీ రెడీ. ఇది అన్నం రోటీ..ఎందులోకైనా బాగుంటుంది.

## జామకాయ కూర...

**కావలసినవి :** దోర జామకాయలు-4, నూనె-2 టేబుల్ స్పూన్లు,ఉల్లి తరుగు-కప్పు, పచ్చిమర్చి-4, టొమాటో గుజ్జు-కప్పున్నర, నువ్వులు పొడి-ముప్పావుకప్పు,గరం మసాలా-చెంచా,అల్లం వెల్లుల్లి పేస్టు-చెంచా,కొత్తిమీర తరుగు-చారెడు, పసుపు-పావు చెంచా, కారం-చెంచా,ఉప్పు-తీగినంత, కరివేపాకు-రెండు రెబ్బలు, తాలింపు దినుసులు.



**తయారీ :** జామకాయలు కోసి మధ్యలో విత్తనాలున్న భాగాన్ని తీసేసి ముక్కలుగా కోసుకోవాలి. కడాయిలో నూనె కాగనిచ్చి తాలింపు దినుసులు వేయాలి. ఆవాలు చిటపటలాడాక..కరివేపాకు ఉల్లి తరుగు, పచ్చిమర్చి ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టు వేయాలి. అవి దోరగా వేగాక.. టొమాటో గుజ్జు, కారం, పసుపు, ఉప్పు వేయాలి. అదికూడా వేగిన తర్వాత..నువ్వుల పొడి, గరం మసాలా వేసికలియ తిప్పి.. కొన్ని నీళ్లు పోసి మగ్గనివ్వాలి. దగ్గరగా అయ్యాక..కొత్తిమీర తరుగు వేసి దించేయాలి. అంతే నోరూరించే జామకాయ కూర సిద్ధం. తిని ఆనందించడమే తరువాయి.


## సీమచింత పప్పు కూర..

**కావలసినవి :** సీమచింత (గుబ్బ)కాయలు-పావు కిలో,ఉల్లి తరుగు-కప్పు,పచ్చిమర్చి-మూడు టొమాటో గుజ్జు-కప్పు, నూనె-నాలుగు చంచాలు, ధనియాలు, గసగసాలు నువ్వులు-రెండు చెంచాలు చొప్పున, జీలకర్ర-చెంచా, జీడిపప్పు-అర కప్పు, లవంగాలు-ఆరు, దాల్చిన చెక్కపొడి, యాలకుల పొడి-పావు చెంచా చొప్పున, కొబ్బరి కోరు-అరకప్పు, బిర్యానీ ఆకులు-రెండు షాజీరా-చెంచా, పసుపు-పావు చెంచా, ఉప్పు-తగినంత, అల్లం, వెల్లుల్లి ముద్ద-రెండు చెంచాలు, కారం-చెంచా, కొత్తిమీర తరుగు.



**తయారీ :** ముందుగా సీమచింత కాయలనుకడిగి, గింజలు తీసేసి, పప్పులను పక్కనుంచుకోవాలి.కడాయిలో ధనియాలను కాస్త వేగనిచ్చి.. జీలకర్ర, గసగసాలు, నువ్వులు వేసి వేయించాలి. వీటికి జీడిపప్పు జతచేసి గ్రైండ్ చేయాలి. కడాయిలో నూనె కాగనిచ్చి.. దాల్చిన చెక్క బిర్యానీ ఆకులు లవంగాలు, షాజీరా, ఉల్లి తరుగు, పచ్చిమర్చి ముక్కలు వేయాలి. అవి దోరగా వేగిన తర్వాత టొమాటో గుజ్జు, పసుపు, ఉప్పు రెండు చెంచాల అల్లం, వెల్లుల్లి ముద్ద వేసి మగ్గనివ్వాలి. అందులో సీమచింత పప్పులు, ధనియాలు, జీడిపప్పుల పొడి, కారం, ఉప్పు, యాలకులపొడి వేసి కలియ తిప్పి, సన్న సెగ మీద ఐదు నిమిషాలు ఉడకనిచ్చి.కొబ్బరి కోరు, కొత్తిమీర చల్లి దించేయాలి.,అంతే ఘుమఘుమలాడే సీమచింత పప్పు కూర రెడీ. □

# కురులకు లవంగ స్నానం..




**పట్టుకుచ్చులాంటి కురులంటే మనసు పారేసుకోనివారుండరు. ఒత్తైన జుట్టుతో ముఖం మరింత అందంగానూ మారుతుంది.** అయితే వాతావరణ మార్పులు, కాలుష్య ప్రభావంతో శిరోజాలు పొడిబారి జీవాన్ని కోల్పోతుంటాయి. ఇలాకాకుండా ఉండాలంటే లవంగ స్నానాన్ని మించిన ఔషధం లేదంటున్నారు నిపుణులు రెండు కప్పుల నీళ్లలో రెండు టేబుల్‌స్పూన్ల లవంగాలు వేసి అయిదారు నిమిషాలపాటు మరగనిచ్చి చల్లార్చాలి. దీన్ని ఒక రాత్రంతా ఉంచి, ఆ తర్వాత వడకట్టి పొడిసీసాలో నింపి మూత బిగించి చల్లని ప్రదేశంలో భద్రపరచాలి. తలస్నానం చేసిన వెంటనే ఈ నీటిని తలకు రాయాలి. కుదుళ్లకంతా పట్టించి మాడుపై మృదువుగా పది నిమిషాలపాటు మర్దనా చేసి మరో అయిదునిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత మంచినీళ్లతో జుట్టును కడిగేస్తే సరి.

**ప్రయోజనాలెన్నో...** వంట రుచిని పెంచే లవంగాల్లో కురులకు రక్తాన్ని సరఫరాచేసే గ్రంథులను ఉత్తేజపరిచే లక్షణాలూ ఉన్నాయి. ఇన్ఫెక్షన్లను నిరోధించి ఇవి కుదుళ్లను మాడును ఆరోగ్యగా ఉంచుతాయి. చైనాలో పురాతన ఔషధంగానూ, మన దేశంలో ఆయుర్వేదవైద్యంలోనూ వినియోగించే ఈ లవంగాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. యాంటీమైక్రోబియల్, యాంటీ ఫంగల్ లక్షణాల తో మాడుపై ఇన్‌ఫ్లమేషన్‌నూ ఇవి తగ్గించ గలవు.దీంతో శిరోజాలు రాలడం, చుండ్రు, దురదవంటి సమస్యలు దూరమవుతాయి. యుక్తవయసు లోనే జుట్టు నెరవడాన్ని ఈ లవంగ స్నానం నియంత్రిస్తుంది. వారానికి రెండు సార్లు చేసే ఈ స్నానంతో మృదువైన శిరోజాలను సొంతం చేసుకోవచ్చు. □

# దేవుడి కృప గొప్పది

అంతర్వాణి

'ఆయన కోపము నిమిషమాత్రముండును ఆయన దయ ఆయుష్కాలమంతయు నిలుచును, సాయంకాలమున ఏడ్పు వచ్చి, రాత్రి యుండినను ఉదయమున సంతోషము కలుగును' (కీర్తన 30:5). నిజమే మనం జీవిస్తున్నాం అంటే అది మన నీతికాదు, భక్తి కాదు, దేవుడి కృపను బట్టే కదా!. మనం ఇతరుల పట్ల ఏదైనా తప్పు చేస్తే, ఆ తప్పును తెలుసుకుని, క్షమాపణలు అడుగుతాం. వారు ఆ క్షణంలో మనల్ని క్షమించినట్లుగా చెబుతారు. కానీ మనసులో మాత్రం మనల్ని మనస్ఫూర్తిగా క్షమించలేరు. మనం చేసిన తప్పును మర్చిపోరు. సంవత్సరాలు గడుస్తున్నా కూడా అలాగే మనసులో పెట్టుకుంటారు. మన తప్పిదాల గురించి, పొరపాట్ల గురించి తెలిసినవారందరికీ చెబుతారు. కానీ వారు తప్పు చేస్తే మాత్రం దేవుడు క్షణాల్లో వారిని క్షమించాలని కోరుకుంటారు. అదే వారి ప్రార్థన కూడా. 'మీరు ఇతరుల పాపాలను క్షమిస్తే, పరలోకమందున్న మీ తండ్రి కూడా మీ అపరాధాలను క్షమిస్తాడు' అని దేవుడి వాక్యం సెలవిస్తున్నది. దేవుడి కోపం నిమిషమాత్రమే ఉంటుంది. కానీ మనల్ని అంతం చేసేందుకు దేవుడికి ఒక నిమిషం అవసరం లేదు, ఒక సెకండు లేదా క్షణకాలం చాలు. అయినా దేవుడు కోపించేందుకు నిదానించే దేవుడుగాను, కరుణించేందుకు సంతోషించే తండ్రిగా ఉన్నాడు. అందుకే ఆయన దయ, కృప మన జీవితమంతా ఉంటుంది. అలాగని మనం పాపంలో, దేవుడికి ఇష్టం లేని జీవితాన్ని కొనసాగిస్తుంటే మాత్రం మనపై దయ కాదుకదా, మనల్ని శిక్షిస్తాడు. ఆ శిక్షకు కూడా మనం లొంగకపోతే, చివరికి మనల్ని వదిలేస్తాడు. అప్పుడు మన జీవితం మరింత దుర్భరంగా మారిపోతుంది. కాబట్టి దేవుడి దయలో మనం జీవిస్తూ ఉండాలంటే ఆయనకు ఇష్టమైనవిధంగా జీవిద్దాం.



దేవుడు అట్టి కృపను మనకు అనుగ్రహించునుగాక..

**-పి.వాణిపుష్ప**

## చెలి చిట్కా

★ ఫ్రిజ్‌లో ఆహార పదార్థాలను కూరగాయలను ఏ మాత్రం ఖాళీలేకుండా ఇరికించి పెట్టరాదు. ఫ్రిజ్‌లోపలగాలి ప్రవేశం చేలా కొంతఖాళీవుండేలా చూడాలి.

★. సువాసన వస్తువులను పూలనుఫ్రిజ్‌లో పెట్టేటప్పుడు వాటివాసన బయటకు రాకుండా జాగ్రత్తగా వేసి కవర్‌లోపెట్టాలి.

★. కూరగాయలను కడిగినతర్వాత పూర్తిగా తడి ఆరిపోయిన తర్వాతనే వాటిని ఫ్రిజ్‌లో పెట్టాలి. □

# ఐదుగురు ప్లేయర్లకు షాక్



## షమీ నుండి దూబే వరకూ ఔట్

### ఆస్ట్రేలియా టూర్‌కు టీమిండియా ఖరారు

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా టూర్లు టీమిండియా ప్లేయర్ల పీకకు చుట్టుకుంది. ఈ టూర్‌లో పాల్గొనే టీమిండియాలో పలువురు స్టార్లకు సైతం స్థానం దక్కలేదు. ఈ విధంగా ఆస్ట్రేలియా సిరీస్, దక్షిణాఫ్రికాతో జరిగే టీ20 సిరీస్‌కు టూర్‌లో పాల్గొనే భారత జట్టులో 5 గురు ప్లేయర్లను తొలగించింది, వారి స్థానంలో యువ ఆటగాళ్లకు అవకాశం కల్పిస్తూ భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండు జట్లలోనూ కొందరు కీలక ఆటగాళ్లకు అవకాశం ఇవ్వలేదు. ప్రస్తుతం మహ్మద్ షమీ నుండి శివమ్ దూబే వరకూ ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాతో తలపడే జట్లలో స్థానం కల్పించకుండా పక్కనపెట్టింది. స్టార్ బౌలర్ మహ్మద్ షమీ ఆస్ట్రేలియా టూర్‌కు వస్తాడని అనుకున్నారు. అయితే టీమిండియా జట్టులో షమీ దూరమయ్యాడు. మోకాలి గాయంపై సెలక్టర్లు ఎలాంటి రిస్క్ తీసుకోలేదు. ఏడాది పాటు టీమిండియాకు దూరంగా ఉన్నాడు. ఆయన స్థానంలో ప్రసిద్ కృష్ణకు అవకాశం దక్కింది. అలాగే కుల్దీప్ యాదవ్ ఆస్ట్రేలియా పర్యటన కోసం టీమిండియా జట్టులో భాగం కాలేకపోయాడు. న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ ముగిసిన తర్వాత ఎడమకాలు గాయంతో పైభాగంలో సమస్య తలెత్తింది. ఇది దీర్ఘకాలికంగా కొనసాగుతునే ఉంది. ఈ నేపథ్యంలో అతడిని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు సూచించడంతో ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక చేయడానికి కుల్దీప్ అందుబాటులో లేడు. ఇక దక్షిణాఫ్రికాతో జరిగే టీ20 సిరీస్‌కు తుఫాన్ ఆల్ రౌండర్ శివమ్ దూబే ఔటయ్యాడు. గాయం కారణంగా బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 సిరీస్‌కు కూడా దూరమయ్యాడు. దూబే ఇంకా పూర్తి ఫిట్‌గా లేడు. అలాగే యువ బ్యాట్స్‌మెన్ రియాన్ పరాగ్ కూడా దక్షిణాఫ్రికాతో జరగనున్న టీ20 సిరీస్‌లో స్థానం దక్కలేదు. భుజం గాయం కారణంగా భారత్ క్రికెట్ బోర్డు అతడిని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు సిఫార్సు చేసింది. ఇక టీమిండియా ఫాస్ట్ బౌలర్ మయాంక్‌యాదవ్ కూడా గాయం కారణంగా సిరీస్ నుండి వైదొలగాడు. బంగ్లాదేశ్‌లో జరిగిన టీ20 సిరీస్‌లో మయాంక్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. కానీ గాయం కారణంగా ఈ అకాశాన్ని కోల్పోయాడు.

**ఆస్ట్రేలియా సిరీస్‌లో పాల్గొనే టీమిండియా**
రోహిత్‌శర్మ (కెప్టెన్), జస్ప్రిత్ బుమ్రా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, అభిమన్యు ఈశ్వరన్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), ఆర్ అశ్విన్, ఆర్ జడేజా, మహ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా, నితీస్ కుమార్‌రెడ్డి, వాషింగ్టన్ సుందర్.

**దక్షిణాఫ్రికా టీ20కు భారత్ జట్టు**
సూర్య కుమార్‌యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), రింకూ సింగ్, తిలక్ వర్మ, జితేష్ శర్మ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రమణదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అర్షదీప్ సింగ్, విజయకుమార్ వైషాక్, అవేష్, యష్ దయాల్.



# టీమిండియా ఘోర పరాజయం

## 113 పరుగుల తేడాతో ఓటమి

### టెస్ట్ సిరీస్ న్యూజిలాండ్ సొంతం

**న్యూఢిల్లీ:** స్వంతగడ్డ మీద టీమిండియాకు న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయం ఎదురైంది. పుణే వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టెస్టులో 113 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి పాలైంది. దీంతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0 తేడాతో భారత్ కోల్పోయి, న్యూజిలాండ్ సొంతం చేసుకుంది. 359 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా 245 పరుగులకే ఆలౌట్ అయింది. మరోసారి న్యూజిలాండ్ స్పిన్నర్లు టీమిండియా బ్యాటర్లకు చుక్కలు చూపించారు. ముఖ్యంగా మిచెల్ శాంట్నర్ రెండో ఇన్నింగ్స్‌లో కూడా 6 వికెట్లు పడగొట్టి టీమిండియా పతనాన్ని శాసించాడు అతడితో పాటు, అజాజ్ పటేల్ 2 వికెట్లు, ఫిలిప్స్ 1 వికెట్‌ను దక్కించుకున్నారు. భారత బ్యాటర్లలో యశస్వీ జైశ్వాల్ 77 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిగిలిన బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. అంతకు ముందుకు న్యూజిలాండ్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 255 పరుగులకు ఆలౌట్ అయింది. న్యూజిలాండ్ సెకండ్ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ టామ్ లాథమ్ 86 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో తొలి ఇన్నింగ్స్‌లో లభించిన 103 పరుగుల ఆధిక్యాన్ని జోడించి భారత్ ముందు 359 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ ఉంచింది ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో రోహిత్ శర్మ సేన చతికిలపడింది. కాగా ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో భారత్ బ్యాటర్లు దారుణ ప్రదర్శన కనబరిచారు. మొదటి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ స్పిన్నర్ల ధాటికి టీమిండియా కేవలం 156 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో శాంట్నర్ 7 వికెట్లతో సత్తా చాటారు. ఓవరాల్‌గా పుణే టెస్టులో 13 వికెట్లు పడగొట్టిన శాంట్నర్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కాగా ఈ రెండో టెస్టు మ్యాచ్‌కు సంబంధించి న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 259 పరుగులు చేయగా, టీమిండియా 156 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 255 పరుగులు చేయగా, టీమిండియా 245 పరుగులు చేసింది. ఫలితంగా 113 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి పాలైంది. ఇక ఇరు జట్ల మధ్య మూడో టెస్టు నవంబరు 1వ తేదీ నుండి వాంఖడే సేడియం వేదికగా జరగనుంది.

# టెన్నిస్ టోర్నీలో భారత్ ఓటమి

**న్యూఢిల్లీ:** స్విస్ ఇండోర్స్ ఓపెన్ అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి)-500 టెన్నిస్ టోర్నీలో భారత్‌కు నిరాశేఎదురైంది. ఈ టెన్నిస్ టోర్నీలో భారత్‌కు చెందిన యూకీ బాంబ్రీ-ఫ్రాన్స్‌కు చెందిన అల్బానో ఒలివెట్టి జోడీ కథముగిసింది. పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో కూకీ బాంబ్రీ-ఒలివెట్టి ద్వయం 6-4, 5-7, 6-10తో బ్రిన్‌కు చెందిన జేమీ ముర్రే-ఆస్ట్రేలియాకు చెందిన జాన్ పీర్స్ జంట చేతిలో పోరాడి ఓటమిపాలైంది. యూకీ-ఒలివెట్టి జోడీకి 19,765 యూరోల (భారత్ కరెన్సీలో 18 లక్షల రూపాయలు) ప్రైజ్‌మనీతో పాటు, 90 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. తొలి రౌండ్‌లో మొత్తం 7 గ్రాండ్ స్లామ్ డబుల్స్ టైటిల్స్ నెగ్గిన నెదర్లాండ్స్‌కు చెందిన జీన్ జూలియన్ రోజర్-బ్రిటన్‌కు చెందిన జో సాలిస్‌బరీ జంటను బోల్తా కొట్టించిన యూకీ-ఒలివెట్టి ద్వయం క్వార్టర్ ఫైనల్లో మరో సంచలనం సృషించే అవకాశాన్ని చేజార్చుకుంది. 93 నిముషాల పాటు జరిగిన క్వార్టర్ ఫైనల్లో యూకీ-ఒలివెలివెట్టి 14 ఎస్‌లు సంధించి, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేశారు. రెండు జోడీలు తమ సర్వీస్‌లను ఒక్కోసారి కోల్పోయాయి. నిర్ణయాక సూపర్ ట్రైబ్రేక్‌లో మాత్రం అపార అనుభవజ్ఞులైన జేమీ ముర్ర-జాన్ ముర్రే పీర్స్ పైచేయి సాధించి విజయాన్ని ఖరారు చేసుకున్నారు. డబుల్స్‌లో ప్రపంచ మాజీ నంబర్ వన్ అయిన 38 ఏళ్ల జెమీ ముర్రే మొత్తం 32 టైటిల్స్ సాధించాడు.

# ఎమర్జింగ్ ఆసియా కప్‌లో.. ముగిసిన భారత్ ప్రయాణం

### అఫ్ఘాన్ చేతిలో 20 పరుగుల తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** ఎమర్జింగ్ ఆసియా కప్-2024లో భారత్ జట్టు ప్రయాణం ముగిసింది. అల్‌ఎమరత్ వేదికగా ఆఫ్ఘనిస్థాన్-ఎతో జరిగిన రెండో సెమీ ఫైనల్లో 20 పరుగుల తేడాతో భార్-ఎ జట్టు ఓటమిని చవిచూసింది. 207 పరుగలు భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 186 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత్ బ్యాటర్లలో రమణ్‌దీప్ సింగ్ 64 పరుగులతో ఆఖరి వరకూ పోరాడినప్పటికీ జట్టును మాత్రం గెలిపించలేకపోయాడు. రమణ్‌దీప్, బదోని 31 పరుగులు చేయడం మినహా మిగిలినవారెవరూ చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేకపోయారు. ఆఫ్ఘనిస్థాన్ బౌలర్లలో ముజన్‌ఫర్ 2 వికెట్లు, రహమన్ 2 వికెట్లు దక్కించుకున్నారు. ఇక తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 206 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఆఫ్ఘనిస్థాన్ బ్యాటర్లలో సెదిఖుల్లా 52 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 83 పరుగులు, జుబైద్ 41 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 64 పరుగలు చేసి అద్భుతమైన హాఫ్ సెంచరీలతో చెలరేగారు. భారత్ బౌలర్లలో రసిఖ్‌దార్ సలామ్ 3 వికెట్టు పడగొట్టగా, అకిబ్ ఖాన్ ఒక వికెట్ సాధించాడు.

# పాకిస్థాన్‌కే టెస్ట్ సిరీస్


### 9 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ ఓటమి



**న్యూఢిల్లీ:** స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను పాకిస్థాన్ 2-1 తేడాతో కైవసం చేసుకుంది. రావల్పిండి వేదికగా జరిగిన నిర్ణయాత్మక మూడో టెస్టులో పాకిస్థాన్ 9 వికెట్ల తేడాతో పర్యాటక జట్టుపై ఘన విజయం సాధించింది. పాక్ గెలుపులో ఆ జట్టు స్పిన్నర్లు ప్రధాన పాత్ర పోషించారు. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ కోల్పోయిన 20 వికెట్లను పాక్ స్పిన్నర్లే పడగొట్టారు. పాక్ స్పిన్నర్లలో సాజిద్ ఖాన్ 10 వికెట్లు పడగొట్టగా, నౌమన్ అలీ 9 వికెట్లు, జహీద్ మెహీద్ మెహమూద్ 1 వికెట్ దక్కించుకున్నాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 267 పరుగులకు ఆలౌట్ అయింది. బెన్ డకెట్ 52 పరుగులు, జేమీ స్మిత్ 89 పరుగులతో అర్థ సెంచరీలు చేసి రాణించారు. అనంతరం బరిలోకి దిగిన పాకిస్తాన్ తొలి ఇన్నింగ్స్‌లో 344 పరుగులకు ఆలౌట్ అయింది. సౌద్ షకీల్‌సూపర్ సెంచరీతో 134 పరుగులు చేసి పాకిస్థాన్‌కు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. ఆఖర్లో నౌమన్ అలీ 45 పరుగులు, సాజిత్ ఖాన్ 48 పరుగులతో నాటౌట్‌గా ఓ మోస్తరు ఇన్నింగ్స్‌లతో ఆకట్టుకున్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో రెహాన్ అహ్మద్ 4 వికెట్లు, షోయబ్ బషీర్ 3 వికెట్లు, అడ్కిన్సన్ 2 వికెట్లు, జాక్ లీచ్ 1 వికెట్ పడగొట్టారు. 77 పరుగులు వెనకబడి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ నౌమన్ అలీ 6/42, సాజిద్ ఖాన్ 4/69 దెబ్బకు 112 పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో జో రూట్ 33 పరుగులు చేసి టాప్ స్కోర్‌గా నిలిచాడు. అనంతరం 36 పరుగుల నామమాత్రపు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్థాన్ 3.1 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది.

# క్రిప్టోలతో ఆర్థిక స్థిరత్వానికి గండం: శక్తికాంత దాస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** క్రిప్టో కరెన్సీపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ ఆందోళన వ్యక్తం చేశారు. క్రిప్టోలతో ఆర్థిక స్థిరత్వానికి పెను ముప్పు ఉందన్నారు. 'పీటర్సన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్' థింక్ ట్యాంక్‌కు హాజరైన ఆయన క్రిప్టోల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. క్రిప్టోలతో ద్రవ్య లభ్యత, ఆర్థిక స్థిరత్వానికి భారీ ప్రమాదం పొంచిఉందని దాస్ అన్నారు. దీని కారణంగా ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య సరఫరాపై కేంద్ర బ్యాంకు నియంత్రణ కోల్పోయే అవకాశం ఉందన్నారు. క్రిప్టోలు ఆర్థిక వ్యవస్థపై ఆధిపత్యాన్ని చెలాయించకూడదని తాను అభిప్రాయ పడుతున్నట్లు చెప్పారు. అందుకే క్రిప్టోను ప్రమాదకరంగా భావిస్తున్నట్లు ఆయన వివరించారు. క్రిప్టోతో కలిగే భారీ నష్టాలను దృష్టిలో ఉంచుకొని ఈ సమస్యపై అంతర్జాతీయ అవగాహన ఉండాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులకు ఇది ప్రధాన ఆందోళన అని దాస్ తెలిపారు. క్రిప్టో కరెన్సీల గురించి ప్రశ్నల్ని లేవనెత్తిన మొదటి దేశం భారత్ అని దాస్ పేర్కొన్నారు. భారత్ అధ్యక్షతన జరిగిన జి20 శిఖరాగ్ర సదస్సులో క్రిప్టోపై ఎలా వ్యవహరించాలనే అంశంపై అంతర్జాతీయ అవగాహనను పెంపొందించేందుకు ఒప్పందం జరిగిందని గుర్తుకు తెచ్చారు. క్రిప్టోపై ఆందోళన వ్యక్తం చేసిన మొదటి సెంట్రల్ బ్యాంకుల్లో తమ బ్యాంకు కూడా ఒకటన్నారు.



ఆర్థిక వ్యవస్థలో క్రిప్టో ఆధిపత్యం చెలాయిస్తే సెంట్రల్ బ్యాంకు ద్రవ్య వ్యవస్థపై నియంత్రణ కోల్పోతుంది. ఇది ద్రవ్య వ్యవస్థలో అస్థిరతకు దారితీస్తుంది. అంతేకాకుండా ఆర్థిక రంగంపై ప్రభావం చూపుతుంది అని ఆయన అన్నారు. అందుకే ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

# మూరత్ ట్రేడింగ్ టాప్ స్టాక్స్ ఇవే

**ముంబై, అక్టోబరు 26:** దీపావళి పండుగ రాబోతోంది. ఈ రోజున భారతీయులు ఏదైనా కొంటే ముఖ్యంగా బంగారం కొనుగోలు చేస్తే మంచి జరుగుతుందని భావిస్తుంటారు. సాధారణంగా దీపావళి పండుగ నాడు ఏదైనా పని ప్రారంభిస్తే, విజయం వరిస్తుందని భారతీయులు నమ్ముతుంటారు. ఈ క్రమంలోనే స్టాక్ మార్కెట్లో ఆ రోజు ట్రేడింగ్ చేస్తే వచ్చే దీపావళి వరకు లాభాల పంట పడుతుందని విశ్వసిస్తుంటారు. అందుకే దీపావళి పండుగను పురస్కరించుకొని స్టాక్ ఎక్ఛేంజీలు, మూరత్ ట్రేడింగ్ నిర్వహిస్తుంటాయి. ఇది ప్రత్యేక సెషన్ అని చెప్పొచ్చు. ఈ దీపావళి పండుగకు నవంబరు ఒకటో తేదీన మూరత్ ట్రేడింగ్ నిర్వహిస్తామని నేషనల్ స్టాక్ ఎక్ఛేంజీ వెల్లడించింది. ఈ మూరత్ ట్రేడింగ్ సాయంత్రం గంట పాటు జరుగుతుంది. సాధారణంగా మూరత్ ట్రేడింగ్ గంటసేపే ఉన్నప్పటికీ, ఇక్కడ ఫ్లక్చ్యువేషన్స్ తీవ్రంగా ఉంటాయి. లాభనష్టాల మధ్య సూచీలు ఊగిసలాడుతుంటాయి. ఎక్కువగా మూరత్ ట్రేడింగ్‌లో చాలా వరకు కొనుగోళ్లు జరుగుతాయి. కాబట్టి ఎక్కువగా లాభాలే వస్తుంటాయి. ప్రస్తుతం పశ్చిమాసియా దేశాల్లో రాజకీయ, భౌగోళిక ఉద్రిక్తతల నేపథ్యంలో మార్కెట్ ఎలా కదలాడుతోందో చూడాలి. ఇక్కడ గంట సేపు ట్రేడింగ్ ఉన్నా, ఇంట్రాడే 15 నిమిషాల ముందే ముగుస్తుంది. సాయంత్రం 6 గంటలకు సెషన్ ప్రారంభమై 7 గంటల వరకు జరుగుతుంది. ఓపెనింగ్ సెషన్ 5.45-6 మధ్య నిర్వహిస్తారు. కల్యాణ్ జ్యుయెలర్స్ లిమిటెడ్: బై ప్రైస్ రూ.676, టార్గెట్ ప్రైస్ రూ.846 అంటే ఇక్కడి ధరతో పోలిస్తే యేడాదిలో దాదాపు 25 శాతం లాభాలిస్తుందని అంచనా వేసింది. సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ బై ప్రైస్ రూ.1461, టార్గెట్ ధర రూ.1845 అంటే ప్రస్తుత ధర కంటే దాదాపు 26శాతం పెరుగుతుందని పేర్కొంది. జెఎస్‌డబ్ల్యూ ఎనర్జీ లిమిటెడ్ బై ప్రైస్ రూ.670, టార్గెట్ ధర రూ.825 ప్రస్తుత ధర కంటే 23శాతం అధికం. ఫెడరల్ బ్యాంకు లిమిటెడ్ బై ప్రైస్ రూ.189, టార్గెట్ ధర రూ.325, ప్రస్తుత ధరతో పోలిస్తే 24శాతం ఎక్కువ. మ్యాన్‌కైండ్ ఫార్మాలిమిటెడ్ బై ప్రైస్ రూ.2,566, టార్గెట్‌ధరరూ.3,158, ప్రస్తుత ధర కంటే 23శాతం అధికం.



# ఆనంద్ గ్రూప్ ఫౌండర్ కన్నుమూత

**ముంబై, అక్టోబరు 26:** ఆనంద్‌గ్రూప్ వ్యవస్థాపకుడు దీప్ సి ఆనంద్ కన్నుమూశారు. 91 యేళ్ల వయసులో శుక్రవారం ఆయన తుది శ్వాస విడిచారు. అక్టోబరు 27న హౌజ్ ఖాన్‌లోనికంపెనీ ప్రధాన కార్యాలయంలో అంతిమ ప్రార్థనలు నిర్వహించనున్నారు. ఆనంద్ సిమ్లాలోని బిషప్ కాటన్ స్కూల్‌లో చదువుకున్నారు. యూకేలోని చెల్టెన్‌హామ్ కాలేజ్ ఆఫ్‌టెక్నాలజీ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ పట్టా అందుకున్నారు. ముంబైలోని మహీంద్రా అండ్ మహీంద్రాలో ప్లాంట్ మేనేజర్‌గా 1954లో తన కెరీర్‌ను ప్రారంభించారు. ఆనంద్ 27యేళ్ల వయసులో తన మొదటి వ్యాపార వెంచర్, గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ గాబ్రియేట్ ఇండియాను ప్రారంభించారు. షాక్ అబ్జార్బర్‌లను తయారు చేసే ఈ కంపెనీని అమెరికాకు చెందిన మేర్‌మాంట్‌కార్పొరేషన్‌తో కలిసిఆయన స్థాపించారు. తర్వాతి దశాబ్దాలలో వివిధ దేశాలకు చెందిన అగ్ర ఆటోమోటివ్ సంస్థలు ఎన్నింటితోనో వ్యాపార సంబంధాలు ఏర్పరచుకున్నారు. ఆనంద్ గ్రూప్ భారతదేశంలోని అనేకసంస్థలకు విస్తృతశ్రేణి ఆటోమోటివ్ భాగాలనుసరఫరా చేస్తుంది. అలాగే తమ ఉత్పత్తులలో ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి చేస్తుంది. 2017లో టర్నోవర్ రూ.9వేల కోట్లు.



# ఐపిఒల్లో పెట్టుబడుల వెల్లువ

**ముంబై, అక్టోబరు 26:** దీపావళి 2023 నుంచి 2024 వరకు భారతీయ ప్రైమరీ మార్కెట్‌లో విశేషమైన పెట్టుబడులు వచ్చాయి. సంవత్ 2080 సమయంలో 82 కంపెనీలు ఆకట్టుకునేలా రూ.1.08 లక్షల కోట్లను సమీకరించాయి. ముఖ్యంగా బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు సంబంధించిన ఐపిఒ అధిక స్పందనను పొందింది. బజాజ్ ఫైనాన్స్ రూ.3.2 లక్షల కోట్ల బిడ్‌లను ఆకర్షించింది. సంవత్ 2080 భారతీయ ప్రైమరీ మార్కెట్‌కు బ్లాక్‌బస్టర్ ఇయర్‌గా ఉద్భవించింది. సంవత్సరం ముగిసేలోపు అనేక ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌లు సబ్‌స్క్రిప్షన్ కోసం అందుబాటులో ఉన్నందున ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. దక్షిణ కొరియాకు చెందిన వాహన తయారీ సంస్థ హ్యుండాయ్ మోటార్స్ రూ.27వేల కోట్ల పెట్టుబడితో అందరి దృష్టిని ఆకర్షించింది. అదే సమయంలో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ రూ.6,560 కోట్ల ఆఫర్‌కు బిడ్‌లలో రూ.3.2లక్షల కోట్లను ఆకర్షించింది. ఈ ఐపిఒకు దాదాపు 9 మిలియన్ల దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుల విషయంలో టాటా టెక్నాలజీస్ పేరిట ఉన్న మునుపటి రికార్డును బద్దలు కొట్టింది. భారతీ హెక్సాకామ్, ఇండియన్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఐఆర్ఇడిఎ), గో డిజిట్ జనరల్ ఇన్సూరెన్స్, బ్రెయిన్‌బీస్ సొల్యూషన్స్ (ఫస్ట్‌క్రై), ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ, ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్, ప్రీమియర్ ఎనర్జీస్ ఈ యేడాది పబ్లిక్‌కు పెట్టుబడికి అందుబాటులోకి వచ్చాయి. అలాగే అదనంగా వొడాఫోన్ ఐడియా రూ.18వేల కోట్ల విలువైన ఫాలో-ఆన్ పబ్లిక్ ఆఫర్‌ను నిర్వహించింది. నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ, విశాల్ మెగా మార్ట్, ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ, ఓఎన్‌జిసి గ్రీన్ ఎనర్జీ, సత్లుజ్ జల్ విద్యుత్ నిగమ్, స్విగ్గీ నుంచి ఆశించిన రాబోయే పబ్లిక్ ఆఫర్‌లున్నాయి. అంతేకాకుండా పబ్లిక్ ఆఫర్ల ద్వారా సుమారు రూ.49,889 కోట్లను సమీకరించేందుకు 28 కంపెనీలు ఇప్పటికే సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా నుంచి అనుమతి పొందాయి. ఇదిలా ఉండగా, ప్రైమ్ డేటాబేస్ నుంచి వచ్చిన డేటా ప్రకారం దాదాపు 63 కంపెనీలు ఐపిఒల ద్వారా దాదాపు రూ.90,608 కోట్లను సమీకరించడానికి రెగ్యులేటరీ అనుమతి కోసం వేచి ఉన్నాయి.




# వాణిజ్యం

# రిలయన్స్ బోనస్ షేర్ల రికార్డు తేదీ ప్రకటన

**ముంబై, అక్టోబరు 26:** దేశంలోని ప్రముఖ కంపెనీల్లో ఒకటిగా పేరున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ఏడేళ్ల తర్వాత తన ఇన్వెస్టర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. ఈ దీపావళి పండుగ నేపథ్యంలో ధన్‌తేరాస్‌కు ముందు అక్టోబరు 28న బోనస్ షేర్ల రికార్డు తేదీని ప్రకటించింది. గత ఏడేళ్ల నుంచి కంపెనీ ఎలాంటి బోనస్ షేర్లను ప్రకటించకపోవడంతో ఇన్వెస్టర్లు కొంత నిరాశతో ఉన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ ధర ఇటీవల భారీగా పడిపోయింది. కేవలం ఈ కంపెనీ అనే కాదు, మార్కెట్ సూచీలు భారీగా నష్టాల బాటపట్టాయి. అక్టోబరు 25తో ముగిసిన ట్రేడింగ్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు ధర రూ.2,655.45గా ఉంది. తాజాగా కంపెనీ 1:1 బోనస్ ప్రకటించింది. అంటే డీమ్యాట్‌లో ఒక షేర్ ఉంటే అదంగా మరో షేర్ జమ అవుతుంది. అందుకు అనుగుణంగా షేర్ ధర కూడా సమానంగా డివైడ్ అవుతుంది. ఫలితంగా ధర తగ్గినట్లు కనిపిస్తుంది. ఈ బోనస్‌కు అక్టోబర్ 28న రికార్డు తేదీగా నిర్ణయించారు. ఆ తేదీ లోపు డీమ్యాట్ ఖాతాలో కంపెనీ షేర్లు ఉంటే ఈ బోనస్‌కు అర్హులుగా పరిగణిస్తారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఫార్చ్యూన్ 500కంపెనీ. ఇది ఎనర్జీ, పెట్రోకెమికల్స్, టెక్స్‌టైల్స్, రిటైల్, టెలికమ్యూనికేషన్స్, పునరుత్పా దక ఇంధనం, ఎంటర్‌టైన్‌మెంట్ అండ్ మీడియావంటి విభిన్న రంగాల్లో సేవలందిస్తోంది. 2023-24లో రూ.80వేల కోట్ల ఆదాయం సంపాదించింది. 2024 నాటికి కంపెనీ మార్కెట్ విలువ రూ.17,55,986 కోట్లుగా ఉంది.



# రాధికా గుప్తాకు షాకిచ్చిన సెబి

**ముంబై, అక్టోబరు 26:** ఎడెల్వీస్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ సిఇఒ రాధికా గుప్తాకు మార్కెట్స్ రెగ్యులేటర్ సెబి షాకిచ్చింది. మ్యూచువల్ ఫండ్ నిబంధనలను ఉల్లంఘించినందుకు కంపెనీతో పాటు దాని సిఇఒ రాధికా గుప్తా, ఫండ్ మేనేజర్ త్రిదీప్ భట్టాచార్యపై మొత్తం రూ.16 లక్షల జరిమానా విధించింది. సెబి విడుదల చేసిన ఆదేశాల ప్రకారం, మొత్తం రూ.16 లక్షల జరిమానాలో విడిగా ఎడెల్వీస్ అసెట్ మేనేజ్‌మెంట్‌పై రూ.8 లక్షలు, సిఇఒ రాధికా గుప్తా, ఫండ్ మేనేజర్ భట్టాచార్యలకు చెరో రూ.4లక్షలు చొప్పున జరిమానా విధించింది. ఈ పెనాల్టీలను 45 రోజుల్లోగా చెల్లించాలని సెబి ఆదేశించింది. ఫోకస్డ్ ఫండ్స్ స్పష్టంగా ఉంటున్నాయా, లేదా అనే దానిపై సెబి పరిశ్రమ వ్యాప్త సమీక్ష చేపట్టింది. ఇందులో ఎడెల్వీస్ ఫోకస్డ్ ఈక్విటీ ఫండ్ 88 రోజులలో గరిష్టంగా 30 స్టాక్‌లలో పెట్టుబడి పెట్టే ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ పథకం నిబంధనను ఉల్లంఘించినట్లు సెబి గుర్తించింది.



# ఐసిఐసిఐ లాభం రూ.11,746 కోట్లు

**ముంబై, అక్టోబరు 26:** ప్రైవేట్ రంగానికి చెందిన ఐసిఐసిఐ బ్యాంకు త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో స్టాండలోన్ పద్ధతిలో బ్యాంకు లాభం రూ.11,746 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.10,261 కోట్లతో పోలిస్తే 14.5శాతం వృద్ధి చెందింది. మొత్తం ఆదాయం రూ.40,697 కోట్ల నుంచి రూ.47,714 కోట్లకు చేరినట్లు బ్యాంకు తెలిపింది. సమీక్షా త్రైమాసికంలో వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం రూ.34,920 కోట్ల నుంచి రూ.40,537 కోట్లకు చేరింది. ఇక నికర వడ్డీ ఆదాయం 9.5శాతం పెరిగి రూ.18,308 కోట్ల నుంచి రూ.20,048 కోట్లకు చేరినట్లు ఐసిఐసిఐ బ్యాంకు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. స్థూల నిరర్థక ఆస్తులు 1.97 శాతానికి తగ్గాయని పేర్కొంది. గతేడాది ఇదే త్రైమాసికంలో ఈ ఆస్తులు 2.48శాతంగా ఉండేవి. నికర నిరర్థక ఆస్తులు 0.43శాతం నుంచి 0.42శాతానికి చేరాయని వెల్లడించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.